టీఆర్ఎస్ బలం, బలగం కార్యకర్తలే

గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్



నవతెలంగాణ-కొత్తగూడ

భారత రాష్ట్ర సమితి బలం బలగం పార్టీ కార్యకర్తలేనని రాష్ట్ర గిరిజన సంక్షేమ మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోగుళ్లపల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ మాట తప్పకుండా మడమ తిప్పకుండా కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిస్తామని ఉత్సాహంగా మీరంతా ముందుకు రావడం సంతోషకరమన్నారు. గుంజేడు ముసలమ్మ దేవాలయాన్ని కనీవిని ఎరుగనిరీతిలో అభివృద్ధి చేస్తామన్నారు. దేశాన్ని ఇన్నేళ్లు ఈ ప్రాంతాన్ని ఇప్పుడు పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇక్కడ ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలన్నారు. అకాల వర్షంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులను ఆదుకున్న గొప్పనాయకుడు కేసీఆర్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండే సబ్బండ వర్గాల సంక్షేమా నికై ఎన్నోసంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా పేద ప్రజలు, రైతుల సంక్షేమం కోసం సరికొత్త పథకాలను అమలు చేస్తుండడంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందన్నారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కాకుండా ప్రతి పేదోడు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా సీఎం కేసీఆర్ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు.


బీజేపీ పాలిత ప్రాంతాల్లో రైతుబంధు, ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు అమలు జరగడంలేదని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగలు, మహిళల పట్ల సంస్కారహీనంగా మాట్లాడేటోళ్లు ప్రధాన పార్టీల రాష్ట్ర అధ్యక్షులుగా ఉండడం సిగ్గుచేటన్నారు. త్వరలో పోడు భూములకు పట్టాలు అందిస్తామని, అన్ని రంగాలలో కొత్తగూడ మండల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్, మహబూబాద్ జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు,ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, ఒడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మెనబోయిన వేణు, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి జవహర్ లాల్ నెహ్రు, సర్పంచ్ అజ్మీర మంగమ్మ రవి, ఎంపీటీసీ భైరబోయిన సదయ్య,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

అనుదినం జనస్వరం

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

శవారం 25 మార్చి 2023

పూర్వవిద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని రాజుపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల కుమారస్వామి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. కుమారస్వామి సోదరుడు రఘుపతితో పాటు చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రూ.6వేల నగదు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మలసాని లక్ష్మణరావు, రాజు, చింతనిప్పుల రమేష్, రాజేందర్, సిద్ధూర్ విజన్ రావు, కొండ మధుకర్, ఎంపిటిసి అజ్మీర ఉమా రఘు సింగ్ పాల్గొన్నారు.

క్షయవ్యాధి నివారణలో భాగస్వాములు కావాలి

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

క్షయవ్యాధి నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రపంచ క్షయ దినోత్సవ సదస్సు నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ టిబి వ్యాధిని సంక్రమింపజేసే బ్యాక్టీరియాను కనిపెట్టిన ప్రొఫెసర్ కాక్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలపై సమీక్షా నిర్వహించినప్పుడు జిల్లాలో క్షయ నియంత్రణ కార్యక్రమం ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అందుకొని జిల్లాను ఒక ఉన్నతమైన స్థానంలో ఉండడం గమనించానన్నారు. అదేవిధంగా 2023 వ సంవత్సరంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించి క్షయ వ్యాధి నివారణలో అందరూ భాగస్వాములను చేయడంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స తీసు కుంటున్న వారి వివరాలుకూడా నమోదు చేసుకుని వారికి కూడా ప్రభుత్వ పరంగా అందించే ఆర్థిక , న్యూట్రిషన్ కిట్లను అందించాలని, ప్రైవేట్ ఆస్పత్రుల వారిని కూడా ఈ కార్యక్ర మంలో భాగస్వామ్యం చేయాలని, ప్రజా ప్రతి నిధులను కూడా భాగస్వాము లను చేసి వారిసేవలను ఉపయోగించుకోవాలని క్షయవ్యాధి నిర్మూళన సామాజిక బాధ్యతగా గుర్తుతెరగాలని తెలుపుతూ క్షయవ్యాధి నియంత్రణలో పాలుపంచుకుంటున్న సిబ్బందికి మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ 2022వ సంవత్సరంలో మొత్తము 7492 మందికి తేమడ పరీక్ష చేయగా 1465 క్షయ వ్యాధి కేసులను నిర్ధారించినట్లు అందులో ఎం డి ఆర్ టీబి కేసులు 44 కేసులను గుర్తించినట్లు వీటిలో చికిత్సపరంగా 82 శాతం సక్సెస్ రేట్ గా సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. ముందుగా జిల్లా క్షయ నియంత్రణ అధికారిని డాక్టర్ హిమబిందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో క్షయ నియంత్రణలో తీసుకుంటున్న చర్యలు, క్షయ వ్యాధి ప్రివలెన్స్, అవగాహన కార్యక్రమాల గురించి ఆమె వివరించారు.

ఈకార్యక్రమంలో హనుమకొండ టీబి హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్, కాకతీయ మెడికల్ కాలేజ్ సామాజిక వైద్యశాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ నిర్మల, అడిషనల్ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ యాకూబ్ పాషా, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ, టీబీ హాస్పిటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవి, డాక్టర్ సునీత, ఐఎంఏ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఈవి శ్రీనివాసరావు, సర్వ ప్రేమ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బాలస్వామి జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్న కుమార్, డిప్యూటీ డెమో ప్రసాద్, సి హెచ్ ఓ మాధవరెడ్డి, క్షయ నియంత్రణ సంస్థలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్, టీ బి సూపర్వైజర్లు విజయ్ , కిరణ్ కుమార్, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్ ల్యాబ్ టెక్నీషియన్లు, సెంట్ జాన్స్ నర్సింగ్ విద్యార్థినిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

టీబీ అవగాహన ర్యాలీ

ప్రపంచ క్షయ దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మహిళా డిగ్రీ కాలేజీ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో క్షయ నియంత్రణ సంస్థ సిబ్బంది, సెంట్ జాన్స్ నర్సింగ్ విద్యార్థినిలు, టీబీ అలర్ట్ ఇండియా, సర్వ ప్రేమ స్వచ్ఛంద సంస్థ వారు ఫ్లకార్డ్స్, బ్యానర్స్ చేపట్టి, క్షయ వ్యాధి అంటువ్యాధని, టీబీ అంతం మనందరి పంతం అనే నినాదాలతో ముందుకు సాగింది.

పంట నష్టపోయిన ప్రతీ ఎకరానికి రూ.20 వేలు ప్రకటించాలి

రైతు సంఘాల డిమాండ్



నవతెలంగాణ-వరంగల్

అకాల వర్షాలవల్ల పంట నష్టపోయిన రైతులకు తక్షణమే రూ. 20వేలు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతు సంఘాల నాయకులు డి మాండ్ చేశారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట రైతు సంఘం జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు. అధ్యక్షతన వివిధసంఘాల నాయకులు రైతుసమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అరగంటసేపు సంఘం జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరగోని శంకరయ్య తెలంగాణ రైతుసంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్‌లు మాట్లాడారు. రైతులు ఒక ఎకరంలో పంట పెట్టుబడి రూ.20 వేల నుండి రూ.25 వేలకు పైగా ఖర్చుపెడితే, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.10 వేలు దేనికి సరిపోతాయని ప్రశ్నించారు. ఈ యాసంగి సీజన్లో పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతిటీభత్సం వల్ల వేలాది ఎకరాల్లో పంట నే లపాలైందని రైతులకు కోట్ల రూపాయలనష్టం జరిగితే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పరిహారం ఇదేనా అని వారు ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలు నీరుగా రిపోయిన ట్లుగా రుణమాఫీ కూడా అదే పద్ధతిలో ఉందని వారుఎద్దేవా చేశారు. ఏకకాలంలోనే పంట రుణాలను రద్దు చేయా లని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత కిసాన్ మహా సభ జిల్లా అధ్యక్షులు సుదమల్ల భాస్కర్, సంయుక్తకిసాన్ మహాసభజిల్లా అధ్యక్షులు వల్లందాస్‌కుమార్, ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి.ఇస్మాయిల్, ఓదెల రాజయ్య, నాయకులు ప్రభాకర్ వెంకటేశ్వరరావు, రాజేందర్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న అప్పారావు, మానవ హక్కుల వేదిక జిల్లా నాయ కులు బండి కోటేశ్వరరావు తదితులున్నారు.

ఏప్రిల్ మహనీయుల మాసంగా కేవీపీఎస్ పోరాటం



నవతెలంగాణ-కాజీపేట

మహాత్మ జ్యోతిరావుపూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహనీయుల జయంతి సందర్భంగా ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా ఎంచుకొని వారి స్ఫూర్తితో కెవిపిఎస్ పోరాటాలు నిర్వహిస్తుందని జిల్లా ప్రజలందరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. కెవిపిఎస్ జిల్లా ఆఫీస్‌బేరర్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన రాంనగర్ లో శుక్రవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంపత్‌మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, దళిత వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ దళిత కుటుంబానికి మూడెకరాల భూమి, దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని వాగ్దానాలు చేసి నేటికీ నెరవేర్చలేదని ప్రభుత్వం దళితుల అభివృద్ధికి ఏమాత్రం చిత్తశుద్ధి చూపడం లేదన్నా రు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి అనేక రాష్ట్రాల్లో దళితులపైదాడులు, అంటరాని తనం, వివక్షత వికృతరూపం దాల్చాయని గతంలో కంటే100శాతం అధికంగా దాడులు జరుగుతున్నాయన్నారు.ప్రభుత్వాలు దళితులకు రక్షణలేకుండా చేస్తున్నాయని. దళితుల సమస్యలపై సమగ్ర సర్వే చేసి పోరాట కార్యక్రమాన్ని రూపొందించుకొనుటకు ఏప్రిల్ మాసం మహనీయుల మాసంగా భావించి కెవిపిఎస్ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 9 నుండి 14 వరకు జిల్లాలోని 14 మండలాల గ్రామాల్లో కేవీపీఎస్ బైక్ యాత్ర చేపడుతుందని. జిల్లాలోని అన్నివర్గాలప్రజలు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో ఆఫీస్ బేరర్స్ దూడపాక రాజేందర్, కనకం కావ్య శ్రీ, దానబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో నంబర్‌వన్‌గా కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ : ఎమ్మెల్యే



నవతెలంగాణ-సంగెం

పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ, సంగెం మండలాల పరిధిలో ఏర్పాటైన కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమం దేశంలో నంబర్ వన్‌గా నిలుస్తుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిఅన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే వస్త్ర పరిశ్రమలో పర్యటించారు. ఈ సందర్భంగా గణేశాఈకోటెక్, ఈకో పెట్ కంపెనీల్లో ప్లాస్టిక్‌వ్యర్థ బాటిళ్లతో దారం తయారీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో ఈ కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకు రైతుల సహకారంతో 1350 ఎకరాల భూసేకరణ చేయడం జరిగిందన్నారు. భూసేకరణకు సహకరించిన ప్రతీరైతుకు కృతజ్ఞతలు తెలియచేసారు.భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి 100 గజాల భూమిని కేటాయించడం జరిగిందన్నారు. ఇక్కడనెలకొల్పే కంపెనీలలో పరోక్షంగా,ప్రత్యక్షంగా లక్ష నుండి 1.50 లక్షల మంది వరకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఇప్పటికే కాకతీయ వస్త్ర పరిశ్రమలో అవసరమైన సదుపాయాల కల్పనకోసం 366 కోట్ల 75 లక్షల రూపాయల నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని,పనులు కూడా పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని తెలియచేసారు.ఈ నిధులతో వస్త్ర పరిశ్రమ చుట్టూ 29 కిలోమీటర్ల పొడవు ప్రహరీగోడ అంతర్గత రోడ్లు,సెంట్రల్ లైటింగ్ సిస్టం,రెండు విద్యుత్ ఉపకేంద్రాలు, ప్రధాన నీటిసరఫరా ,అంతర్గత వాటర్ సరఫరాకు కేటాయించడం జరిగిందన్నారు.గతంలో మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభించుకున్న గణేశా ఈకో పెట్, గణేశా ఈకో టెక్ కంపెనీలు బ్రహ్మాండమైన ఉత్పత్తి జరుగుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కంపెనీల నుండి ఉత్పత్తి అయినా మెటీరియల్‌ని విదేశాలకు కూడా నమూనాలు పంపించినట్లు తెలిపారు.ఈ కంపెనీలలో ఇప్పటికే 750 మందికి పైగా వర్కర్స్ పనిచేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే మరోకంపెనీ కైటెక్స్ ప్రారంభించుకోనున్నట్లు తెలిపారు. ఈ కంపెనీ ప్రారంభంతోమరో 11వేల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. అతి త్వరలోనే మరో కంపెనీ ఎవర్ టాప్ టెక్స్టైల్, ఆపెరల్ కాంప్లెక్స్ కంపెనీకి శంఖుస్థాపన చేసుకోనున్నట్లు తెలిపారు.ఈ కంపెనీకి ఇప్పటికే 261 ఎకరాలకు పైగా భూమి కేటాయించడం జరిగిందని,ఈ కంపెనీద్వారా మరో 11700 మందికి ఉపాధి కల్పించవచ్చని అన్నారు.అలాగే సూరత్ కు వలసపోయి తిరిగి వచ్చిన 500 కుటుంబాలకు గాను 135 ఎకరాల స్థలం కేటాయించినట్లు తెలిపారు.

కాకతీయ వస్త్ర పరిశ్రమకు ప్రత్యేక నిధులు,గుర్తింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సార్లు కేంద్ర ప్రభుత్వానికి తెలిపినా, ఏనాడు పట్టించుకోలేదన్నారు.కొద్దిరోజులక్రితం పిఎంమిత్రలో స్థానం కల్పించినట్లు కేంద్రం ప్రకటించించింది.అందులో ప్రత్యేకమైన స్థానం మన కాకతీయ వస్త్ర పరిశ్రమకు కల్పించారని అన్నారు.

ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్‌చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీలు గూడ సుదర్శన్ రెడ్డి,పోలీసు ధర్మారావు, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కందగట్ల నరహరి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతంసదానందం, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వీరగోని రాజ్ కుమార్, పసునూరి సారంగపాణి,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నందనం ఎఫ్ఎస్‌సీఎస్ సూపర్ మార్కెట్ ప్రారంభం



నవతెలంగాణ-ఐనవోలు

నందనం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఐనవోలు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభించారు. అదే విధంగా ఐనవోలు మండల కేంద్రంలో 1వేయి మెట్రిక్ టన్నుల గోదాంను మంత్రి తో కలిసి ప్రారంభించారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ మార్నెని రవీందర్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు,ఖమ్మం జిల్లా డిసిబి చైర్మన్ నాగ భూషణం,జిల్లా రైతు బంధు అధ్యక్షురాలు లలితా యాదవ్, జడ్పీవైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చంద్రావు, మండల పార్టీ అధ్యక్షులు శంకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, బ్యాంక్ అధికారులు, నందనం సొసైటీ డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలి : కొండేటి



నవతెలంగాణ-కాశిబుగ్గ

అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి బివి.రాహుల్‌ను కలిసి వివరాలు అడిగితెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి, తూర్పు నియోజకవర్గ ఇంచార్జీ కుసుమసతీష్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతోముందు చూపుతో ప్రవేశపెట్టిన సఫల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో కెసిఆర్ అమలు చేయకపోవడం వల్లనే రైతులకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఆసియా లోని అతిపెద్ద రెండో మార్కెట్ అయిన ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు వ్యాపారులే పాలకవర్గంగా ఉండడం వల్లనే సమస్యలు వస్తున్నాయన్నారు. రైతులకు కనీసం పరదాలు ఇచ్చే స్థితిలో కూడా పాలకవర్గం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, రఘునా రెడ్డి పుల్యాల రవీందర్‌రెడ్డి జన్నుఆరోగ్యం, ప్రవీణ్, కొత్తకొండ రాజు, దండు చక్రపాణి, దామెర సదానందం, చిరంజీవి, కిషన్, బిక్షపతి, రాజు, అపర్ణ, సరస్వతిలు పాల్గొన్నారు.

'ఛలో ఢిల్లీ' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా / ఎన్జీవోస్ కాలనీ

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న, మతతత్వ విధానాలకు, కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5న దేశ రాజధాని ఢిల్లీ నగరంలో లక్షలాదిమంది మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈరోజు 'ఛలోఢిల్లీ వాల్‌పోస్టర్‌ను హనుమకొండలోని 53 55 56 మున్సిపల్ డివిజన్లో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య, సిఐటియూ మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, జిల్లా కోశాధికారి యాస బాబు, యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లఅశోక్ మాట్లాడారు. ఈ సందర్భంగా టి. ఉప్పలయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్‌ను యాజమాన్యాల కనుగుణంగా తీసుకొచ్చిందని విమర్శించారు, అలాగే ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకి పెంచుతూ, ఇంతకుముందు కార్మికులు అనుభవించిన అనేక హక్కులను బిజెపి ప్రభుత్వం రద్దు చేస్తుందని అన్నారు. కార్మిక వర్గం కనీసవేతనాలు రూ.26వేలు కావాలని పోరాటాలు చేస్తుంటే, బిజెపి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఒకరోజుకి రూ.178లు వేతనాలు ఇవ్వాలని బిల్లు తీసుకురావడం సిగ్గుచేటన్నారు.

రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి రైతు ఆగ్రహానికి గురై దిక్కు లేక దిగొచ్చిందని విమర్శించారు. అయినా రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తూ, రైతు పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా, రైతుపంటను కొనకుండా, రైతులకు రుణమాఫీ చేయకుండా రైతాంగానికి ద్రోహం చేసిందని విమర్శించారు. అదేవిధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బీజేపీ ప్రభుత్వం తూట్లు పొడుస్తూ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని, గత బడ్జెట్లో 90 వేల కోట్లు కేటాయించి, 2023 బడ్జెట్లో కేవలం 60 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని ఇదే నిదర్శనం అని అన్నారు. కావున దేశవ్యాప్తంగా ఏప్రిల్ 5న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమంలో కార్మిక, కర్షక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రేవంత్, బండి జెండాలు వేరైనా ఏజెండా ఒక్కటే

ఎన్డీఆర్ఎఫ్ బీజేపీ సొత్తు కాదు..తెలంగాణ రైతులకు హక్కు ఉంది

దమ్మంటే బండి సంజయ్ కేంద్రం నుంచి తీసుకురావాలి : పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

'రేవంత్ రెడ్డి, బండి సంజయ్‌ల జెండాలు వేరైనా..వారిద్దరి ఏజెండాలు ఒక్కటేననీ..జాతీయ విపత్తుల సహాయనిధి వారి అయ్యా సొత్తు కాదు.. ఈ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఉంది..ఇక్కడి ప్రజలకు అందులో హక్కు ఉంది. విపత్కర పరిస్థితిలో ఉన్న రైతులను ఆదుకోనేందుకు కేంద్ర ప్రభుత్వానికి మనసొప్పుకోక పోవ డంపై ఇక్కడి బీజేపీ నాయకులు సిగ్గుపడా లి.. దమ్ముంటే బండి సంజయ్ కేం ద్రం నుంచి ఎన్డీఆర్ఎఫ్ తీసుకొచ్చి రైతులకు పరిహారం ఇప్పించాలి' అంటూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై టీపీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఎక్కడ జైల్‌కు పంపిస్తారోననీ రేవంత్ రెడ్డి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై నోరు విప్పడం లేదన్నారు. రేవంత్, బండిసంజయ్ ఇద్దరి ఏజెండాలు ఒక్కటేననీ వారికి కేసీఆర్ టార్గెట్ అన్నారు.తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలనే కుటిల నీతి ప్రదర్శిస్తారే తప్పా ఇక్కడి ప్రజల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని మరో సారి రుజువైందని విమర్శించారు. వడగండ్ల వర్షాలు కురిసి రైతులు నష్టపోతే కనీసం పంటలను సందర్శించి ధైర్యం చెప్పకపోవడం సిగ్గుపడలన్నారు. కేంద్రంలోని బీజేపీ కనీసం రాష్ట్రంలో రైతులకు ఒక్క రూపాయి ఇవ్వకపోవడం బాధకరమన్నారు.కిందటి జనవరిలో వడగండ్ల వానలతో పంటలు కోల్పోయారని, గోదావరి ఉప్పొంగి తీవ్ర నష్టం వాటిల్లగా రాష్ట్రం రూ.వెయ్యి కోట్లు అడిగితే రూపాయి ఇచ్చింది లేదన్నారు. అదే సమయంలో ఎన్నికలొచ్చిన ఐదు రాష్ట్రాలలో మాత్రం రూ.1816 కోట్లను విడుదల చేసిందన్నారు.కేవలం బీజేపీ రాష్ట్రాలకు మాత్రమే ఇచ్చిందని తెలంగాణ రైతులను ఆదుకోనేందుకు మాత్రం చేతులు రాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.బీజేపీకి ఓట్లు అధికారం తప్పా మరోటి గుర్తుకు రాదని ఎద్దేవజేశారు. రైతులు వ్యవసాయాన్ని వొదిలి పెట్టాలనే బీజేపీ కుట్ర చేస్తుందని దయ్యపట్టారు. అందుకే ఎరువులపై 30 శాతం సబ్సిడీ ఎత్తేసిందని, ఈజీఎస్‌కు 30 శాతం బడ్జెట్ తగ్గించేసిందన్నారు. పంటోత్పత్తులను కొనుగోలు చేయడంలో ఎన్ని కొర్రీలు పెట్టి అడ్డుకుంటుందో చూశామని సీసీఐని నిర్వీర్యం చేసి పెట్టుబడిదారులకు కొమ్ముకాసి రైతుల నోట్లో మట్టికొట్టిందన్నారు.ప్రాజెక్టులు అక్రమమని రాసిచ్చినోడు మనకెట్లా నాయకుడు అయితాడని, ఆ పార్టీని పట్టుకొని తిరగటోడు ఏవిధంగా నాయకుడెలా అవుతాడో ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దెబ్బతిన్న పంటలపై పరిహారం సరిపోదని అనే బీజేపీ నాయకులు దమ్ముంటే కేంద్రం నుంచి పట్టుకొచ్చి మాట్లాడాలని సవాల్ విసిరారు. ఆపదలో ఉన్న రైతును సీఎం కేసీఆర్ ఆదుకొనేందుకు స్వయాన పర్యటించి ధైర్యం చెప్పాడని ఎకరాకు రూ.10 వేల ఇన్‌ఫుడ్ సబ్సిడీ ప్రకటించి ఆ వెంటనే నిధులను విడుదల చేశారని తెలిపారు.రైతు పక్షపాతి ఒక్క కేసీఆర్ మాత్రమేననీ రుజువైందన్నారు. అధికంగా నష్టపోయిన నర్సంపేట ప్రాంత రైతులను ఆదుకొన్నందుకు కేసీఆర్‌కు తాను జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. కేవలం పంట పరిహారమే కాదని 10 వేల మంది రైతులకు పీవీసీ పైప్‌లు సబ్సిడీపై ఇవ్వాలని విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించి మంత్రి నిరంజన్ రెడ్డికి తగు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. త్వరలోనే నష్టపోయిన రైతులకు ప్రాధన్యతనిచ్చి పీవీసీ పైప్‌లు పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిలు నల్లా మనోహర్ రెడ్డి, మునిగాల వెంకట్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, గుంటి కిషన్, బుర్రి తిరుపతి, నాయకులు పట్టపాక కుమారస్వామి, వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, మండల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కంటి వెలుగు నిరుపేదలకు వరం

వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి కంటి చూపుసరిగా ఉండాలనే లక్ష్యంతో రూపొందించిన కంటి వెలుగు కార్యక్రమం నిరుపేదలకు వరమ ని వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని మైలారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం జడ్పీ చైర్ పర్సన్ పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మిగతా రాష్ట్రాలు కూడా అమలు చేసే యోచనలో ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విద్య, వైద్య రంగానికి పెద్ద పీట వేస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. కంటివెలుగుకార్యక్రమాన్ని 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, స్థానిక సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో రూ.7కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న హైలెవల్ బ్రిడ్జి పనులను శుక్రవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. కంఠాత్మకూరు ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్, ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జడ్పిటిసి సుమలత కరుణాకర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, రైతు మండల కోఆర్డినేటర్ సుదాటి వెంకన్న, మాదారం సొసైటీ చైర్మన్ లింగమూర్తి, ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పాడి ప్రతాపరెడ్డి, నందికొండ జయపాల్ రెడ్డి, ప్రజాప్రతి నిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్, రైతుబంధు చైర్మన్లు, కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నేడు హోం మంత్రి రాక



నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర హెూం మంత్రి మహమ్మద్ అలీ నేడు మండలకేంద్రానికి రానున్నట్లు ఎస్సై జాడి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ను సుందరంగా అలంకరించారు. నూతన భవనాన్ని మంజూరు చేయించి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తయ్యేలా చొరవ చూపి, పోలీసు ఉద్యోగులకు మెరుగైన సదుపాయాలు కల్పించిన ఉన్నతాధికారులకు ఎస్సై శ్రీధర్ కతజ్ఞతలు తెలిపారు.







అన్నారంలో ఉచిత పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని అన్నారం గ్రామంలో కాటారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమతా మనోహర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ కాటారం ఆధ్వర్యంలో మండల పశువైద్య అధికారి టీ మల్లేష్, సౌజన్యంతో నిర్వహించారు. కార్యక్రమంలో అన్నారం సర్పంచ్ వేమనూరు రమాదేవిచంద్రశేఖర్, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, మార్కెట్ కమిటీ సెక్రెటరి కనక శేఖం, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పదోన్నతులు బాధ్యతను పెంచుతాయి

• ఎస్పీ జె. సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

పదోన్నతులు బాధ్యతలు పెంచుతాయని, పెరిగిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె. సురేందర్ రెడ్డి అన్నారు. కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందిన 10 మంది పోలీసు సిబ్బందిని జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం పట్టీలు అందించి ఎస్పి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీసులు బాధ్యతగా పనిచేస్తూ ప్రజలతో మమేకమై, వారి మన్ననలు పొందాలన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా పనిచేసినప్పుడే పోలీసు శాఖ గౌరవం పెరుగుతుందని ఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ బండ సతీష్, సీసీ ఫసియొద్దిన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మల్లన్న అరెస్టు అప్రజాస్వామికం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అరెస్ట్ అప్రజాస్వామికమని మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై క్యూ న్యూస్ ద్వారా వెలుగులోకి తెస్తూ.. వాటి పరిష్కారానికి మార్గాలు అన్వేషిస్తూ..ఎప్పటికప్పుడు ప్రజలను సంఘటితం చేస్తున్న తీన్మార్ మల్లన్నపై ముఖ్యమంత్రి కేసీఆర్ తప్పుడు కేసులు నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలను లేవనెత్తితే.. పోలీసులతో అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్యమా..? లేకపోతే నియంత పాలనా..? అని మహేందర్ గౌడ్ నిలదీశారు. తెలంగాణ ఆఫ్ఘనిస్తాన్ కన్నా అధ్వానంగా మారిందని ధ్వజమెత్తారు. ప్రశ్నించడం తెలంగాణ తెగువ అని అన్నారు. తెలంగాణ తెచ్చుకుంది నీళ్ల, నిధులు, నియామకాల కోసం అయితే.. వాటి మీద ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేసి జైల్లో పెడతారా అని ఘాటుగా విమర్శించారు. తీన్మార్ మల్లన్నను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-భూపాలపల్లి

రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును నిరసిస్తూ భూపాలపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి , భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జయశంకర్ జిల్లా కేంద్రంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ 2019లో మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఒక సభలో ప్రసంగిస్తూ మోడీ ఇంటిపేరుతో ఉన్న వాళ్ళందరూ దొంగలే అని అనడం జరిగిందని దీనికి ఇప్పుడు 2023లో అక్రమంగా కేసులు పెట్టి రాహుల్ గాంధీని అరెస్టు చేయడం మోడీ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని అన్నారు. దొంగను దొంగ అని అంటే తప్పేమీ కాదని అని వారు గుర్తు చేశారు. నీరవ్ మోడీ, లలిత్ మోడీ నరేంద్ర మోడీ ముగ్గురు కలిసి దేశ సంపదను విదేశాలకు ధారపోస్తున్నారని వాళ్ల సొంత లాభానికి వాడుకుంటూ పేద ప్రజల రక్తం తాగుతున్న మోడీలను దొంగలు అంటే తప్పేంటని వారు ప్రశ్నించారు. మోడీ కేసీఆర్ ఇద్దరూ ఫ్యూడలిస్ట్ విధానాలను అవలంబిస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ బడితల ప్రసాద్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు టీర్తి పథ్విరాజ్, రజినీకాంత్ చెంచుల మహేష్, పవన్ కుమార్, అప్పాల శ్రీనివాస్, మామిడి శ్రీకాంత్, సిలివెరు మనోజ్ దుర్గం ఆంజనేయులు, తోకల అరవింద్, వెంకీ యాదవ్, కొలిపక రాకేష్ అంబాల సాయి శ్రీనాథ్, దోర్నాల భరత్, మచ్చ ప్రభాకర్ దూడపక సురేష్, తీగల శ్రీకాంత్ పాల్గొన్నారు.

మల్హర్‌రావు : రాహూల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం రద్దు చేయడం, అప్రజాస్వామికమని భూపాలపల్లి జిల్లా కాగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి ఇందారపు శివ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఐక్యత - ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ "భారత్ జోడో యాత్ర" చేపట్టడం ద్వారా అదానీ - మోడీ చీకటి స్నేహం పై నిలదీడం జరిగిందన్నారు.. అదానీ కంపెనీల వ్యవహారాలపై జేపీసీ వేయాలని పార్లమెంట్ వేదికగా పోరాటం చేయడం ప్రధాని మోడీకి కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయన్నారు.



కార్యకర్తలే పార్టీకి బలం

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, వరంగల్ రూరల్ జెడ్పీ చేర్ పర్సన్ గండ్ర జ్యోతి ఆధ్వర్యంలోశుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జెడ్పీ చేర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ , ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గారితో కలిసి పాల్గొన్నమండల బిఆర్పి అధ్యక్షులు కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలం వారిని కంటికి రెప్పల కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క రి పైన ఉన్నది అని అన్నారు. బీజేపీ క్యాడర్ లేదు అని ప్రతి ఒక్క కార్యకర్తను కాపాడుకొని బీజేపీ చేస్తున్న అసత్య ఆరోపణలు తిప్పి కొటాలన్నారు. కార్యకర్తలు ఎంత బలంగా ఉంటే పార్టీ అంత బలంగా ఉంటుంది అని తెలంగాణలో వచ్చేది మన బి ఆర్ ఎస్ ప్రభుత్వం అని దేశం మొత్తం బి ఆర్ ఎస్ వైపే చూస్తుంది అని అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ రమేష్ గౌడ్, జడ్పిటిసి లు తిరుపతిరెడ్డి , విజయ, జోరిక సదయ్య ఎంపీపీ లావణ్య పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

రామాలయానికి విరాళం

నవతెలంగాణ-గణపురం

సుప్రసిద్ధ ఆలయమైన శ్రీ పట్టాభి సీతారామాంజనేయ స్వామి ఆలయానికి మండల కేంద్రానికి చెందిన లత జ్యూవెల్లరీ యజమాని తంగెళ్లపెల్లి చక్రధరచారి. రూ.16, 666 వేలు విరాళంగా అందజేశారు. శ్రీ రామ నవమిని పర్వ దినాన్ని పురస్కరించుకొని ఈ విరాళం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా చక్రధరచారిని రామాలయ ఛైర్మన్ తాళ్లపెల్లి గోవర్ధన్, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు గోవర్ధన దుర్వాసులు, శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

టీబీ నిర్మూలనకు కృషి చేయాలి

• ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి
• జిల్లా వైద్యశాఖ ఆరోగ్య ఆధ్వర్యంలో టీబీ అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-భూపాలపల్లి

టీబి నిర్మలకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని 2025 నాటికి క్షయ వ్యాధి రహిత తెలంగాణ గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా వైద్యశాఖ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీలో ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు .

అనంతరం భూపాలపల్లి అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. భూపాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రమణారెడ్డి మాట్లాడుతూ 2025 సంవత్సరం నాటికి తెలంగాణలో పూర్తి టిబి రహిత తెలంగాణగా తీర్చిదిద్దరమే ధ్యేయంగా ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక దష్టి సారించారని అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కూడా చాలామంది క్షయ భారీనుంచి కోలుకుని సాధరన జీవితం గడుపుతున్నారని గుర్తు చేశారు. టీబీ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని, క్షయ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మండల లావణ్య సాగర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, స్థానిక కౌన్సిలర్ హారిక , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.శ్రీరాం, డాక్టర్ ఉమాదేవి, వైద్యులు, సిహెచ్ఓ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గణపురం : క్షయ వ్యాధిని తరిమికొట్టాలని డాక్టర్ అనుష. తెలిపారు. శుక్రవారం జాతీయ టీబీ నిర్మూలన సందర్భంగా ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష. మాట్లాడుతూ టీవీ వ్యాధిని నిర్లక్ష్యం చేయవద్దన్నారు. టీబి సోకినవారు క్రమం తప్పకుండా మందులు వాడితే తగ్గిపోయే వ్యాధి అని దానిని నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరు టీవీ వ్యాధిపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. టిబి వ్యాధి అంటూ వ్యాధి అని



దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. గ్రామాల్లో టిబి వ్యాధిని నిర్మూలించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు .ఏఎన్ఎం.లు తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం : క్షయ నివారణకు అనేక అవగాహన సదస్సులు, నివారణ కార్యక్రమాలు వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహారం వంటివి అందిస్తూ వైద్య ఆరోగ్య శాఖలు చర్యలు చేపడుతున్న అవగాహన లేమి నిర్లక్ష్యం తదితర కారణాలతో టీబి కేసులు బయటపడుతున్నాయి. టీబి ఓడిపోతుంది.. దేశం గెలుస్తుంది అనే నినాదంతో ఏడాది పాటు అవ గాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినం సందర్భంగా మహా ముత్తారం మండలంలోని స్థానిక పిహెచ్సి డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో టిబి నివారణ కు అవగాహనర్యాలీ నిర్వహించారు. ప్రపంచ టీబీ డే సందర్భంగా అవగాహనా ర్యాలీని .టీబీ కి సంబంధించిన నినాదాలు చేశారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్ ,ఇంచార్జి సూపర్ వైజర్ సూర్యకల , ఏఎన్ఎం సరోజన ,కుమార ,శారద, భారతి ,మంజుల ,ఆశ వర్కర్లు పాల్గోన్నారు .

మహదేవపూర్ : మహదేవపూర్ మండలంలోని అంబటి పెల్లి గ్రామంలో శుక్రవారం ప్రపంచ టిబినోత్సవాన్ని ప్రోత్సహించుకొనిపాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించిఅవగాహన కల్పించారు అనంతరండ్రై డే చేతులు శుభ్రతపైఅవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలోసూపర్వైజర్ మసూక్ అలీఏ ఎన్ఏంలు ఆశ వర్కర్లుఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



సీపీఐ ప్రజా పోరుయాత్రను జయప్రదం చేయండి

• సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు. ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా పోరుయాత్రను విజయవంతం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సొత్కు ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్‌లో సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ ప్రజా పోరు యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివద్ధి సాధనకై తెలంగాణ విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ హామీల అమలుకై సిపిఐ ప్రజా పోరు యాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి విభజన హామీలను నిలబెటుకోవాలని డిమాండ్ చేశారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ , కాజీపేటలో రైల్వే కోచ్ ను ఏర్పాటు చేయాలని, సింగరేణి ని ప్రవేటీకరణ చేయకుండా చూడాలని, ప్రభుత్వ భూముల్లో పేదలు వేసుకున్న ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ములుగు లో గిరిజన విశ్వవిద్యాలయానికి నిధులు కేటాయించాలని ఈనెల 25వ తేదీన ప్రజా పోరుయాత్ర బయ్యారం న ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ పోరు యాత్రకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని.సాంబశివరావు, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శులు , 200 మంది పోరుయాత్ర బందం పాల్గొంటున్నారని తెలిపారు. బయ్యారంలో ప్రారంభమై ఏప్రిల్ 5వ తేదీన హనుమకొండలో ముగింపు భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.సిపిఐ నిర్వహించే ప్రజా పోరు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు క్యాతరాజ్.సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, రాసపల్లి భద్రయ్య, షాబీర్, చిలకని రమేష్, గట్ల శ్రీనివాస్, పుప్పాల.వనిత,గోలి.లావణ్య,పొనగంటి. లావణ్య, సుజాత, గడ్డం స్వరూప, సౌజన్య, పొలం. తేజ, ఇన్నంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు జాతీయ అవార్డులు అందుకున్న గ్రామపంచాయతీలు



మల్హర్‌రావులో..



మహాదేవ్‌పూర్‌లో..



రేగొండలో..



టేకుమట్లలో..

నవతెలంగాణ-మల్హర్‌రావు

పంచాయతీరాజ్, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అభివద్ధి పనులతోపాటు, 9 అంశాలకు సంబంధించిన పనుల్లో వేగంగా, నాణ్యమైన పనులు చేపట్టడమే కాక నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తి చేసి లక్ష్యం సాధించిన ఆయా గ్రామపంచాయితీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతుల షీల్డ్, ప్రశంశ పత్రాలను ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు, ఎంపిడిఓ నరసింహమూర్తి లు ప్రదానం చేశారు. మండలంలో మొత్తం 15 గ్రామపంచాయితీలు ఉండగా ఇందులో 7 మాత్రమే అవార్డులు గెలుపొందాయి. అవార్డులు పొందిన వాటిలో వల్లేంకుంట, మల్లారం, కొండంపేట, అడ్వాలపల్లి, దుబ్బపేట, కొయ్యుర్, తాడిచెర్ల ఉన్నాయి కార్యక్రమంలో ఎంపీటీసీ ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ, కొప్పుల ఆయూబ్ ఖాన్, ఆయా గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం మండల పరిషత్ అధ్యక్షుల రాణీ బాయి రామారావు గారి అధ్యక్షతనశుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి రఘువరన్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఏ .రవీంద్రనాథ్ ఎంపీడీవో మహాదేవపూర్ మాట్లాడుతూ ఈ జాతీయ పంచాయతీ అవార్డులు 2021-22 ఆర్థిక సంవత్సరానికి గానూ మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి (09) అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన గ్రామ పంచాయతీలను కేంద్రం గుర్తించడం జరిగింది అని, ఇట్టి అవార్డులు కూడా అంశాల వారిగా ప్రథమ, ద్వితీయ మరియు తతీయ స్థాయిలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ రోజున జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామపంచాయతీల వారికి బహుమతుల ప్రధానం చేయబడునని తెలియజేయడం జరిగింది.

బొమ్మాపూర్‌కు 2 జాతీయ అవార్డులు

మండలంలోని బొమ్మపూర్ గ్రామ పంచాయతీకి రెండు జాతీయ అవార్డులు రావడానికి సహకరించిన బొమ్మపూర్ గ్రామ ప్రజలకు మరియు బొమ్మపూర్ గ్రామ పంచాయతీసర్పంచి ఓడేటి పద్మా రవీందర్ రెడ్డి పాలకవర్గంకి ఉప సర్పంచ్ ఎంపీటీసీ బండం పుష్ప లక్ష్మారెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బందికి వైద్య సిబ్బందికి అంగన్వాడి టీచర్ కి మరియు గ్రామ ప్రజలకు పేరు పేరు నా ధన్యవాదాలు కతజ్ఞతలు తెలిపిన సర్పంచి

పలిమెల మండలంలోని ముకునూరు దమ్మూరు, పలిమెల, లంకలగడ్డ, నీలంపల్లి, మోదీడు పంచాయతీలకు అవార్డులు రావడంతో శుక్రవారం సర్పంచ్‌లకు, కార్యదర్శులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కురుసం బుచ్చక్క, ఎంపీటీసీ కళ్యాణి, ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి, సర్పంచి పుష్పలతా తిరుపతి పాల్గొన్నారు.

కాటారం : మండలంలోని గంగారం గ్రామపంచాయతీకి 9 ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు వచ్చినట్లు గంగారం సర్పంచ్ తేప్పల దేవేందర్ రెడ్డి తెలిపారు. చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీ, , వాటర్ సఫీషియెంట్ పంచాయతీ, పంచాయతీ ఫర్ గుడ్ గవర్నెన్స్, సోషలిస్ట్ సెక్యూరిటీ పంచాయతీ, ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయితీ, పేదరికం లేని మెరుగైన జీవనోపాధి, స్వయం సమద్ధి మౌలిక, హెల్త్ పంచాయతీ అవార్డులు వచ్చినట్లు తెలిపారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన గ్రామపంచాయతీ పాలకవర్గం, గంగారం గ్రామ ప్రజలకు కతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపీపీ సమ్మయ్య ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీ ఓ ఉపేంద్రయ్య వైస్ ఎంపీపీ సిహెచ్ తిరుమల తిరుపతి, కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రేగొండ : మండలంలోని ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపికైన సర్పంచులకు అధికారులు సన్మానం చేశారు. మండలంలోని వెంకటేశ్వర్లపల్లి, పొనగండ్ల, దమ్మన్నపేట ఉత్తమ పంచాయతీలుగా ఎంపికయ్యాయి. కాగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సర్పంచులు గంపల సుమలత భాస్కర్, చిగురు మామిడి రజిత రాజు, నడిపెల్లి శ్రీనివాసరావులకు మండల ప్రత్యేక అధికారి సామెల్, ఎంపీపీ పున్నం లక్ష్మి, జెడ్పిటిసి సాయిని విజయ లు శాలువాతో సన్మానం చేసి మెమొంటోను అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీన్ దయాల్ ద్వారా మండల స్థాయిలో ఉత్తమ జీపిలుగా ఎంపికైన జీపిల సర్పంచ్ లను అభినందించారు. ఉత్తమ జీపిలుగా ఎంపికైన సర్పంచులు మాట్లాడుతూ ఉత్తమ అవార్డు వచ్చినందుకు ఆనందంగా ఉందని అన్ని శాఖల అధికారులతో కలిసి మరింత అభివద్ధి చేసేందుకు కషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్, సర్పంచులు అంబల చందు, పబ్బ శ్రీనివాస్ గౌడ్, ఏడు నూతుల నిషేధర్ రెడ్డి, లింగంపల్లి ప్రసాదరావు, బండారి కవిత దేవేందర్, దేవనూరి ప్రణతి శ్రీనివాస్, లింగంపల్లి శ్వేత రాజు, దండ బోయిన సంతోష్, అడప స్వర్ణలత సుధాకర్, బానోతు బిక్య నాయక్, దాసరి నారాయణరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, మైస బిక్షపతి, గంజి రజనీకాంత్, పున్నం రవి, కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిట్యాల : జాతీయ పంచాయతీ అవార్డులు 2023 లిదీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్'లి మండలస్థాయి జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవము, ఆత్మీయ సన్మాన కార్యక్రమమును శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీపీ దావు వినోద, జడ్పిటిసి గొర్రె సాగర్ మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ పాల్గొని అవార్డు గ్రహీత లు సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులను అవార్డులు ప్రదానం చేసి శాలువాతో సన్మానించారు.ఈ మేరకు మండలంలోని ఉత్తమ జీపీలుగా నవాబుపేట, అందుగు తండా, తిరుమలాపూర్ ,చైన్పాక, జూకల్, లక్ష్మీపూర్ తండా, బాసింగ్ పల్లి, ఓడితల నైన్ పాక ,చల్లగరిగే, చింతకుంట రామయ్య పల్లి, గ్రామాలు 9 విభాగాల్లో 12 గ్రామపంచాయతీలకుగాను 27 అవార్డులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సమ్మయ్య, ఎంపీడీవో రామయ్య, ఎంపీఓ రామకష్ణ, వివిధ గ్రామాల సర్పంచులను అధికారులను ఘనంగా శాలువాలతో సన్మానించారు పంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.

టేకుమట్ల : మండలంలోని గర్మిళ్లపల్లి, ఎంపేడు, రాఘవాపూర్, అంకుషాపూర్, రాఘవరెడ్డి పేట, రామకిష్టాపూర్ (టీ.), వెంకట్రావుపల్లి, రామకష్ణాపూర్ (వి), అసిరెడ్డిపల్లి, పంగిడిపల్లి, టేకుమట్ల, వెలిశాల, మందలోరిపల్లి, కుందనపల్లి గ్రామాలు ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎన్నిక కావడం జరిగింది. కాగా శుక్రవారం మండలంలోని రామకష్ణాపూర్ గ్రామంలో గల ఎమ్మార్సీ భవనంలో స్థానిక ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఎంపీడీవో అనిత ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు శాలువలతో సన్మానం చేసి అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మిగతా గ్రామాలు కూడా పోటీ పడాలని అందరూ బహుమతులు సాధించే విధంగా పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సురేష్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లు , మీద గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహాముత్తారం : నేషనల్ పంచాయత్ అవార్డ్స్ 2021-22 పోటీలో మహాముత్తారం మండల పరిధిలోని 9 థీమ్ లలో ప్రథమద్వితీయతతీయ స్థానాలను పొందిన గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు. మొదటి థిమ్‌లో ప్రథమ స్థానంలో పెగడపల్లి ద్వితీయ స్థానంలో స్థంభంపల్లి పిపి తతీయ స్థానంలో కనుకునూరు కాగా, రెండవ స్థానంలో మండల ప్రథమ స్థానంలో సింగారం తతీయ స్థానంలో జీలపల్లి, 2వ స్థానంలో ప్రథమ స్థానంలో ములుగుపల్లి ద్వితీయ స్థానంలో నల్లగుంట మీనాజీపేట తతీయ స్థానంలో రెడ్డి పల్లి 4వ, థీమ్ లో ప్రథమ స్థానంలో కనుకునూరు ద్వితీయ స్థానంలో జీలపల్లి తతీయ స్థానంలో సింగంపల్లి, 5 వ, థీంలో ప్రథమ స్థానంలో జీలపల్లి ద్వితీయ స్థానంలో పెగడ పల్లి తతీయ స్థానంలో పోలారం,6వ, థీమ్ లో ప్రథమ స్థానంలో నల్లగుంట మీనాజీపేట ద్వితీయ స్థానంలో బోర్లగూడెం, తతీయ స్థానంలో సింగంపల్లి, 7వ థీమ్ లో ప్రథమ స్థానంలో బోర్లగూడెం, ద్వితీయ స్థానంలో ప్రేంనగర్ తతీయ స్థానంలో కనుకునూరు, 8వ థీమ్ లో ప్రథమ ప్రథమ స్థానంలో బోర్లగూడెం ద్వితీయ స్థానంలో నల్లగుంట మీనాజీపేట ద్వితీయ తతీయ స్థానంలో స్తంభంపల్లి పిపి, 9వ థీమ్ లో ప్రథమ స్థానంలో రెడ్డి పల్లి ద్వితీయ స్థానంలో సింగంపల్లి తతీయ స్థానంలో ములుగుపల్లి గ్రామాలు మండల స్థాయిలో ఎంపిక అయ్యాయి. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గంట్ల ఉమాదేవి, కోర్లకుంట యంపీటీసీ కోడి అర్జయ్య మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు , పి. ఆర్ ఏఈ సురేష్, ఏపియం రామకష్ణ, ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత, కార్యాలయ పర్యవేక్షకుడు రమేష్, సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కాటారం : జాతీయ పంచాయతీ అవార్డుల సర్టిఫికెట్లు అందజేత కార్యక్రమం శుక్రవారం కాటారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ అవార్డులకు ఎంపికైన సర్పంచులకు సర్టిఫికెట్లను అందజేశారు. 9 విభాగాలలో ఈ అవార్డులకు ఎంపిక చేశారు. గంగారం గ్రామపంచాయతీకి 9 అవార్డులు రాగా 6 ప్రథమ అవార్డులు, రెండు ద్వితీయ అవార్డులు మరొకటి తతీయ అవార్డులు వచ్చాయి. ధన్వాడ గ్రామానికి ఆరు అవార్డులు రాగా ప్రథమ అవార్డు ఒకటి , ద్వితీయ అవార్డులు 5 వచ్చాయి.శంకరంపల్లి గ్రామానికి నాలుగు అవార్డులు రాగా ప్రథమ అవార్డు ఒకటి, ద్వితీయ ఒకటి, తతీయ రెండు అవార్డులు వచ్చాయి. గుమ్మళ్లపల్లి రెండు రాగా ఒకటి ద్వితీయ అవార్డు, తతీయ అవార్డు ఒకటి వచ్చాయి. జాదారావుపేట తతీయ అవార్డు ఒకటి, వీరాపూర్ తతీయ అవార్డు ఒకటి, రేగుల గూడెం తతీయ అవార్డు ఒకటి, చింతకాని తతీయ అవార్డు ఒకటి, ఇబ్రహీంపల్లి తతీయ అవార్డు ఒకటి, కాటారం ప్రథమ అవార్డు ఒకటి వచ్చాయి. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామ సర్పంచులు, కార్యదర్శులను గ్రామ ముఖ్య నాయకులను ఘనంగా సన్మానం చేసి అవార్డు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీ ఓ ఉపేంద్రయ్య,వైస్ ఎంపీపీ సిహెచ్ తిరుమల తిరుపతి, సర్పంచులు టి దేవేందర్ రెడ్డి, జంగిలి నరేష్, ఆత్మకూరి రాజయ్య యాదవ్, తోట రాధమ్మ, ఎంపీటీసీలు బండం రాజమణి, విజయ రెడ్డి, మమత, కార్యదర్శులు షకీర్ కాన్, శేఖర్, శివ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మహాముత్తారంలో..



పలిమెలలో..



చిట్యాలలో..



గణపురంలో..

మహాదేవపూర్ గ్రామ పంచాయతీకి ఉత్తమ జాతీయ పురస్కారం

నవతెలంగాణ మహదేవపూర్

దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ వికాస్ పేరిట ప్రధానం ఆజాదీ కా అమత్ మహెూత్సవాలు 2021-22 స్వాతంత్ర్య భారత్ 75వ వజ్రోత్సవాల సందర్భంగా పంచాయతీరాజ్ స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించిన గ్రామ పంచాయతీలకు జాతీయ పురస్కారాలు అందజేయడం జరుగుతుంది.దీనిలో భాగంగా మహాదేవపూర్ గ్రామ పంచాయతీకి దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ జాతీయ పురస్కారం లభించింది.ఉత్తమ సేవలు అందించినందుకు సర్పంచ్ శ్రీపతిబాపు, గ్రామ కార్యదర్శినిశుక్రవారం అభినందించడం జరిగింది. శాలువాతో ఘనంగా సన్మానించి,ప్రశంస పత్రం,మెమెంటో ను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రఘు వరణ్ , ఎంపీపీ బన్సొడ రాణి బాయి రామారావు, ఎంపిడిఓ రవీంద్రనాథ్,



జెడ్పీటీసీ గుడాల అరుణ, వైస్ ఎంపీపీ బండం పుష్పాలత, ఎంపీటీసీ లు రేవెల్లి మమత నాగరాజు, చల్ల పద్మ ఓదెల్, ఎంపీఓ తో పాటు మండల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి


నవతెలంగాణ-భూపాలపల్లి




టీఎస్‌పిఎస్‌పీలో జరిగిన పరీక్షల పేపర్ లీకేజ్‌ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్), అఖిలభారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ ఇక్బాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు నేరెళ్ల జోసఫ్, వేముల శ్రీకాంత్ లు మాట్లాడుతూ ఎంతోమంది నిరుద్యోగులు తమకు ఉద్యోగాలు వస్తాయని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న క్రమంలో ఈ క్వశ్చన్ పేపర్ లీకేజీ కారణంతో వారి ఆశలు అడియాశలు అయ్యాయన్నారు.

ఈ కార్యక్రమంలో జడల రాజేశ్వరి, హంగా మహేందర్, బొల్లపల్లి తిరుపతి,వనిత, లావణ్య, రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.







ఉత్తమ సేవకు ప్రశంసలు



నవతెలంగాణ-వాజేడు

క్షయ వ్యాధి నిర్మూలనలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా ములుగు జిల్లాలో ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలు అందజేశారు.వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న కుప్పిలి కోటిరెడ్డికి ఉత్తమ సూపర్వైజర్‌గా ప్రశంసా పత్రాన్ని ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అలెం అప్పయ్య చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అలెం అప్పయ్య జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ పోరిక రవీందర్ పాల్గొన్నారు.

నష్టపోయిన మొక్కజొన్న పంటల క్షేత్ర సందర్శన



నవతెలంగాణ-బయ్యారం

అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రాంజీ నాయక్ క్షేత్ర సందర్శన చేశారు. మండలంలోని జగత్రావుపేట, చర్లపల్లి, రెడ్యా తండా, కస్తూరి నగరం గ్రామాలలో వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న పంటలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేపూరి మౌనిక పాల్గొని మాట్లాడుతూ నష్టపోయిన రైతులు అధైర్య పడొద్దని, పంట నష్టం పై వ్యవసాయ శాఖ అధికారులు సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భాస్కర్, కృష్ణకుమారి మురళీకృష్ణ, ఏఈఓ ప్రవళిక, తేజస్విని, సెక్రటరీ నరేంద్రబాబు, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రానికి చెందిన నక్కల భిక్షపతి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించిన ఎడ్ల రాజు 50కేజీల బియ్యం,గౌడ యువ జన సంఘం సభ్యులు 50 కేజీల బియ్యం శుక్రవారం ఇవ్వడం జరిగింది. నిన్న వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతుండగా కాలుజారి కింద పడిన బోయిని కుమార్‌ని పరామర్శించి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో లింగాలగణపురం గౌడ సంఘం కార్యదర్శి బెజ్జం చంద్రయ్య, ఎడ్ల రాజు, మెడబోయిన చంద్రశేఖర్, ఎడ్ల వసంత్, బెజ్జం మహేష్, బెజ్జం అశోక్, పులకరం యాకయ్య, ఎడ్ల తిరుపతి, ఎడ్ల కిషన్, ఎడ్ల శీను, బోయిని రాజు,ఆకుల నాగరాజు, బోయిని సంపత్,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంలో గల అంగన్వాడీలతో పాటు మండల పరిధిలోని బొంత గట్టునగరం, అబ్దుల్ నగరం 1,2 అంగన్వాడీల ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వ్యాస రచన పోటీలు హై స్కూల్ విద్యార్థులకు శుక్రవారం నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఆరోగ్యంగా ఉండాలి అంటే శరీరానికి అవసరమయ్యే ప్రోటీన్లు కలిగిన ఆహారాన్ని శరీరానికి సిరి ధాన్యాల వల్ల వస్తుందని తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ టీ. భాగ్య లక్ష్మి,పుష్ప లత,రేణుక, మంజుల,సుజాత, బాలమని, లక్ష్మి, సౌందర్య, ఉమ, గంగా, శారద,అంజమ్మ,సంతోష తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి చిరుధాన్యాలే శ్రేష్ఠం



నవతెలంగాణ-చిన్నగూడూరు

ఆరోగ్యానికి చిరుధాన్యాలే ఎంతో శ్రేష్ఠమని అంగన్వాడి సూపర్వైజర్ కవిత, ప్రధానోపాధ్యాయులు రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని గుండంరాజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ చిరుధాన్యాలమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కిషోర బాల బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాలు ఆహారంలో తీసుకోవడంవల్ల సంపూర్ణఆరోగ్యం పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్లారెడ్డి, రత్నకుమారి, సురేష్, రమేష్, అంగన్వాడి టీచర్లు జ్యోతి, సంధ్యారాణి, సుమతి, శ్రీమతి, కవిత, ఆయాలు లక్ష్మీ, అనిత, సంధ్య, మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లకు వెయిట్ మిషన్ అందజేత



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామ పంచాయతీ నందు ఐసిడిఎస్ బయ్యారం సెక్టార్‌లో మహిళా శిశు మసోత్సవాలు, పోషణ పక్షమ్ కార్యక్రమం రామచంద్రపురం సర్పంచ్ పోలేబోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ నుండి 7 అంగన్వాడీ సెంటర్లుకు వేయింగ్ మిషన్స్ అందజేయడం జరిగింది. అలాగే ఇద్దరి గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం చేసి వారికి చీరె సరే కానుకగా ఇవ్వడం జరిగింది. గ్రామంలో అంగన్వాడీ పిల్లలకు అక్షరాభ్యాసం చేసి పిల్లలకు పలక బాలాపాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా చిరు ధాన్యలు వంటల ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఎంపీటీసీ లక్ష్మి, సెక్రెటరీ, వార్డ్ మెంబెర్స్, ఐసిడిఎస్ సీడీపీఓ డేబోరా, సూపర్వైజర్ జ్యోతి, సర్దార్ బీ, బయ్యారం సెక్టార్ అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వివోఏల డిమాండ్‌లను పరిష్కరించాలి

నవతెలంగాణ-గార్ల

రాష్ట్రంలో గ్రామ స్థాయిలో పొదుపు సంఘాల సభ్యుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని వివోఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభారాణి డిమాండ్ చేశారు. వివోఏల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని ఐకెపి వివోఏల ఉద్యోగుల సంఘం(సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక ఐకెపి కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివోఏలకు 26 వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని, అధిక పని భారాన్ని తగ్గించి, ఉద్యోగ భద్రత కల్పించాలని,10 లక్షల రూపాయల భీమా సౌకర్యం, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రతీ వివో ఎకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఎపియం సత్యనారాయణకు ఇచ్చారు. వివోఏల సమస్యలన్నీ పరిష్కరించే వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పనులు నిలిపి వేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, వివోఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బోల ఉమా, మోడం వినోద, కోశాధికారి అనిత, లక్ష్మి, అరుణ, విజయ, కల్పన, విజయ్ కుమార్, మంగ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.



ఏజెన్సీ ప్రాంత అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సత్యవతి

నవతెలంగాణ-కొత్తగూడ

గిరిజన ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదని రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మూస్మి గ్రామపంచాయతీలో 70 లక్షలతో మంజూరైన బీటీ రోడ్డు పనులకు, రామన్నగూడెం గ్రామంలో 20 లక్షలతో మంజూరైన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు నీటి ఎద్దడి గురించి మంత్రికి వివరించగా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా సమస్యను పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ గిరిజన ప్రజలకు పాకాల చెరువు నీటిపై ఎత్తిపోతల పథకం నిర్మించి ఈ ప్రాంతంలోని గొలుసు కట్టు చెరువులన్నింటిని సాగునీరుతో నింపుతామని తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. అంతేకాకుండా తాగునీటి కొరత ఉండదన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ గిరిజన యువత మంచిగా ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు. పిల్లల చదువే పెద్దలు ఆస్తిగా పరిగణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, ములుగు గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఐటిడిఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హేమలత, తహసిల్దార్ నరేష్, ఎంపీడీఓ భారతి, ఓడిసిఎంఎస్ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ దేసుడు శ్రీనివాస్ రెడ్డి,జెడ్పిటిసి పులుసం పుష్పలత, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, సర్పంచులు కల్తీ రమ వెంకన్న, బానోత్ సుగుణ కిషన్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, మండల అధికార ప్రతినిధి జవహర్ లాల్ నెహ్రూ, అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీపీఎం సీనియర్ నాయకులు ముత్తయ్య మృతి



నవతెలంగాణ-గార్ల

మండలంలోని ముల్కనూరు పంచాయతీ దుబ్బగూడెం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు మీసాల ముత్తయ్య (80) అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. ముత్తయ్య మృతదేహంపై సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు భూక్య హరిలు ఎర్రజెండాను కప్పి, పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. సామాజిక వర్గంలో పుట్టిన ముత్తయ్య రైతు బిడ్డ గాపనిచేస్తూ మొదటితరం నుండే సీపీఎం పార్టీ మార్క్సిస్టుగా ప్రజలవెంట ఉంటూ తుది శ్వాస వరకు సీపీఎంలోనే కొనసాగారని అన్నారు. ముత్తయ్య కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతిని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో మండల నాయకులు అలవాల సత్యవతి, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, రేఖం శ్రీను, జక్కసత్యం, పొన్నం వీరన్న, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు పి.రమాదేవి తదితరులు ఉన్నారు.

అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు

ప్రశ్నించే గొంతులను కేంద్రంలోని బీజేపీ సర్కార్ నొక్కుతుంది - త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం - నేడు నిరసనలు - ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు

అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరని కక్ష సాధింపులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. రాహుల్ గాంధీ పై బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపుకు నిరసనగా శనివారం ఉదయం అన్ని మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు, ధర్నాలు, దీక్షలు, చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ దోపిడీని, వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేశారని అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు అన్నది ఎంత వాస్తవమో, ఈదేశం కోసం, దేశ ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ గొంతు నొక్కి ఆయన్ను ఆపాలనుకోవటం మీతరం, ఎవరితరం కాదన్నారు.రాహుల్ గాంధీ పై అనర్హత వేటుపై న్యాయపోరాటంతో పాటు రాజకీయంగాను కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది అని, దీనిపై తాము భయపడేదిగానీ, మౌనంగా ఉండేది లేదని స్పష్టం చేశారు.ప్రశ్నించే గొంతులను కేంద్రంలోని భాజపా సర్కార్ నొక్కుతోందని ప్రజాసమస్యలపై, ప్రభుత్వ విధానాలపై పార్లమెంటులో గళమెత్తే రాహుల్‌గాంధీని సభ నుంచి వెళ్లగొట్టారని పార్లమెంటులోప్రతిపక్షాలనుప్రభుత్వం అణిచివేస్తే ప్రజల్లోనే తేల్చుకుంటామని స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీ పై బీజేపీ కుట్ర

టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్

పాలకుర్తి : కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షుడు ఎంపీ రాహుల్ గాంధీ పై బిజెపి కుట్ర చేస్తూ అక్రమ కేసులను బనాయిస్తుందని టిపిసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీ నారాయణ నాయక్ ఆరోపించారు.శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బిజెపి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణతో కలిసి లక్ష్మీ నారాయణ నాయక్ మాట్లాడుతూ ప్రజాదరణను చూసి ఓర్వలేక కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ రాహుల్ గాంధీ పై అక్రమ కేసును బనాయించడం సిగ్గుచేటని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ వెంట ఉంటూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం వీర సైనికులుగా పనిచేస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్, దేవరుప్పుల మండల అధ్యక్షులు పెద్ది క్రిష్ణమూర్తి గౌడ్, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు లావుడ్యా భాస్కర్,కామారెడ్డిగూడెం ఎంపీటీసీ మహమ్మద్ జాకిర్, పాలకుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, మండల నాయకులు గాదెపాక ఎల్లయ్య, మాడరాజు యాకయ్య, బైరు భార్గవ్, గడ్డం బాబు, నాయకులు భూక్యా శ్రీను, లకావత్ రవి, సింగిరెడ్డి స్వామి పాల్గొన్నారు.

గాంధీ సెంటర్లో మౌనం దీక్ష

తొర్రూరు : ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వం కుట్రపూరిత చర్యలకు పాల్పడడం పిరికిపంద చర్య అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి సధాకర్ అన్నారు. రాహుల్ గాంధీ పై కేసును నిరసిస్తూ స్థానిక గాంధీ విగ్రహం వద్ద మౌన దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి సధాకర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్లపల్లి బిక్షం గౌడ్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్ భూసాని రాము, రాహుల్ యువసేన డివిజన్ అధ్యక్షులు రాయపల్లి రాజు, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు రాజేష్ యాదవ్, పయ్యావుల ప్రవీణ్ యాదవ్, సతీష్, దేవేందర్, మురళి, గిరి బాబు, నితీష్ గౌడ్, శ్రీకాంత్, నరేష్, షరీఫ్, వంశీ, చింటూ, సలీం, అనిల్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధరణ చూసి ఓర్వలేకనే కేంద్రం కుట్రలు : హమ్య నాయక్

మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య నాయకుల సమావేశం మండల అధ్యక్షులు జక్కుల రామ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ పాల్గొని మాట్లాడారు. ప్రజాదరణను చూసి ఓర్వలేక కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యకు పాల్పడుతూ రాహుల్ గాంధీ పై అక్రమ కేసును బనాయించడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, పెద్ద వంగర మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, దుంపల శ్యామ్, మేకల కుమార్,తొర్రూర్ ఎస్టీ సెల్ అధ్యక్షులు జాటోతు రవి నాయక్, పెద్ద వంగర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారాం నాయక్, రాయపర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ మధు, కన్నెకంటి కష్టారెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి, మంద నరేందర్ రెడ్డి, కర్ర అశోక్ రెడ్డి, ఉప్పలయ్య, అభిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అప్రజాస్వామికం : మండల కాంగ్రెస్ కమిటీ

బయ్యారం : ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీకి సూరత్ కోర్ట్ 2 యేళ్ల జైల్ శిక్ష విధించడం దుర్మార్గం, అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య అన్నారు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాయని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి పరువు నష్టం కేసులో సూరత్ కోర్ట్ వేసిన రెండేళ్ల శిక్షపైన ఉన్నత కోర్టులకు వెళ్లి న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రపురం ఎంపీటీసీ భూక్యా లక్ష్మి, మండల ప్రధానకార్యదర్శి గట్ల గణేష్, గౌరిశెట్టి వెంకన్న, గుగులోత్ రాంకోటి, రామగిరి వెంకటేశ్వర్లు, ఆకునూరి సూర్యనారాయణ, తిరుమల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుర్మార్గపు చర్య : కుమారస్వామి

పెద్దవంగర : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం దుర్మార్గపు చర్య అని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు దుంపల కుమారస్వామి మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రతిపక్ష నాయకులను బీజేపీ అక్రమ కేసులతో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ చర్యలకు భయపడేది లేదని, దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఇలాంటి చర్యలకు పూనుకుందని విమర్శించారు. రాహుల్ గాంధీపై చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది ప్రజాస్వామ్యానికి చీకటి రోజని అభివర్ణించారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో రంగు మురళీ, సర్పంచ్ జగ్గా నాయక్, ముత్యాల పూర్ణచందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సీతారాంనాయక్, బీసీ సెల్ మండల అక్షుడు దాసరి శ్రీనివాస్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు జానీ, పన్నీరు వేణు, బాలాజీ నాయక్, అనపురం శ్రీనివాస్, వినోద్, వెంకన్న, ఆవుల మహేష్, కందుల దేవేందర్, నరబోయిన రాంచరణ్, రాంబాబు తదతరులు పాల్గొన్నారు.

బీజేపీ కక్ష్యసాధింపు చర్య : ఇందిరా

స్టేషన్‌ఘన్‌పూర్ : బీజేపీ కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇందిర విమర్శించారు. శుక్రవారం నియోజక వర్గ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అధికారాన్ని అడ్డు పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై అక్రమంగా కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజాస్వామిక దేశంగా వర్ధిల్లుతున్న, ఈదేశంలో కుల, మతాల మధ్య చిచ్చులు రేపుతూ ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. రాహుల్ నాయకత్వంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు అధ్యక్షురాలు విజయ మేరీ, రఘునాథపల్లి ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగయ్య, మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, మండల ఉపాధ్యక్షులు కోరుకొప్పుల మహేందర్ కిసాన్ సెల్ అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, తదితరులు పాల్గొన్నారు.













విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి : సీపీఐ

సీపీఐ అధ్వర్యంలో నేటి నుండి ప్రజా పోరు యాత్ర

నవతెలంగాణ-గార్ల

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు అవుతున్న రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను అమలు చేయడం లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విఫలం అయిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. స్థానిక గిరిప్రసాద్ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎపిలో పోలవరం ప్రాజెక్టు, తెలంగాణలో బయ్యారం ఉక్కు కర్మాగారం, ఖాజీపేట రైల్వే కోచ్ కర్మాగారం, ములుగు గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో స్పష్టంగా ఉన్న వాటిని అమలు చేయడంలో మోడి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని చెప్పారు. భద్రాచలం పరిసర ప్రాంతంలో ఉన్న 7 మండలాలు యథావిధిగా తెలంగాణలోనే ఉంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన ప్పటికి బిజెపి ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు.ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరణ చేయడమే లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటున్న బిజెపి రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తుందని, తెలంగాణకు పది సంవత్సరాల కాలంలో ఏమి ఇచ్చారని అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు. సిపిఐ అధ్వర్యంలో బయ్యారం నుండి ప్రారంభం అవుతున్న ప్రజాపోరు యాత్రను పది రోజుల పాటు నిర్వహించి బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈపోరు యాత్ర చేపడుతున్నామని చెప్పారు.3 నల్ల చట్టాలను తీసుకవచ్చి రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తున్నారని, వామ పక్షాల కృషితో ఉపాధి హామీచట్టం, పోడు హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టాలను ప్రధాని మోడి నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు.పోడు సాగుదారులందరికి హక్కు పత్రాలు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారందరికీ ఇంటి స్థలం, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ అధ్వర్యంలో బయ్యారం నుండి ప్రారంభమైన యాత్ర ఉమ్మడి వరంగల్ జిల్లా మొత్తం జరగనున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జె.వెంకన్న, నాయకులు పి.కోటి, మాగం లోకేష్,యశ్వంత్ తదితరులు ఉన్నారు.





ప్రజా పోరు బహిరంగ సభను జయప్రదం చేయండి : మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి

జనగామ : ఏప్రిల్ 3 తేదీన జనగామలో నిర్వహించు సీపీఐ ప్రజా పోరు యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ జనగామ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా సమితి సమావేశం పాతూరి ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించారు.ఈసమావేశంలో రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ విభజనసందర్భంగా పార్లమెంటులో ఇచ్చిన హామీల అమలకై ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సీపీఐ ప్రజా పోరు యాత్ర ఈనెల 25వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు.అందులో భాగంగా ఏప్రిల్ 3వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 2014లో తెలంగాణ విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బయ్యారం ఉక్కు పరిశ్రమ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం వంటి హామీలు ఇచ్చి తొమ్మిది సంవత్సరాలు గడిచిన నేటికీ అమలు కాలేదని గుర్తు చేశారు.పేద ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాల వాగ్దానాలను పెన్షన్స్, దళిత బంధు, డబుల్ బెడ్రూమ్స్ వంటి కీలకమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌లను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. జనగామ హైదరాబాద్ పారిశ్రామిక కారిడార్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలనిప్రభుత్వాన్ని కోరారు. బహిరంగసభలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర యువజన నాయకులు పాల్గొంటారని రాజారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సమితి నాయకులుపాతూరి సుగుణమ్మ మంగళంపల్లి జనార్ధన్, చొప్పరి సోమయ్య, కాబట్టి యాదగిరి, పైసా రాములు, జువారి రమేష్, తోట రమేష్, చల్లోజు మల్లేశం, జీడి ఎల్లయ్య, గుంటి కుమారస్వామి, తేజావత్ విజయ,తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తరిగొప్పుల

సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 17 నుండి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలను కవర్ చేస్తూ మూడు బృందాలు జనచైతన్య యాత్ర పేరుతో బస్సుయాత్ర జరుగుతుందని, ఈ యాత్ర సందర్భంగా జనగామ చౌరస్తాలో మార్చ్ 27న బహిరంగ సభను ఏర్పాటు చేయనైనది. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం తరిగొప్పుల మండల నాయకులు చింతల బుచ్చయ్య, యాటేల్లి శ్రీనివాస్‌లు శుక్రవారం పిలుపునిచ్చారు.మండల కమిటీ ఆధ్వ ర్యంలో పార్టీ మండల కమిటీ సీపీఎం జనచైతన్య యాత్రల పోస్టర్‌ను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలను ఎండగట్టడానికి, రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల ప్రభావాన్ని ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకుపోవడానికి ఉపయోగపడుతున్న ఈ యాత్రకు ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ 8 ఏళ్ల పాలనలో దేశానికి, దేశ భవిష్యత్‌పై జరుగుతున్న దుర్మార్గాలను ఎండగట్టడానికి, కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాదం ఎంత ప్రమాదమో తెలియజెప్పాలనే ఉద్దేశ్యంతో ఈ యాత్ర జరుగుగున్నదని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మార్చి 27న జనగామ బస్టాండ్ చౌరస్తా వద్ద సాయంత్రం బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని, జనగామ మండలంలోని గ్రామాల ప్రజలు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయని కోరారు. ఈ కార్యక్రమంలో యోహాన్, ఏదునూరి నర్సయ్య చింతల రాజు, రాజబోయిన శ్రీను, సామంతుల సంపత్, చింతల మహేందర్, మామిడాల రమేష్, కలకుంట్ల పర్శి, కే.రాజు, మేడల సమ్మయ్య, సుంకరి లచ్చి, నారి,బాలరాజు, కోటి, నర్సింహులు, మర్రి రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద విధానాలను ఎండగట్టాలి : సీపీ(ఐ)ఎం

జనచైతన్య యాత్రల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను ఎండగట్టేందుకు సీపీఎం తలపెట్టిన జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు ఇర్రి అహల్య తెలిపారు. శుక్రవారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో కా. ఎంఎన్ రెడ్డి ప్రాంగణంలో మార్చి 27న జిల్లాలో జరిగే జనచైతన్య బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికను ఆవిష్కరించారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 17 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాపితంగా 33 జిల్లాలను కవర్‌చేస్తూ మూడు బృందాలు జనచైతన్య యాత్ర పేరుతో బస్సుయాత్ర నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలను ఎండగట్టడానికి, రాష్ట్ర వ్యాపితంగా వామపక్షాల ప్రభావాన్ని ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకుపోవడానికి ఉపయోగపడుతున్న ఈ యాత్రకు ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ 8 ఏళ్ల పాలనలో దేశానికి, దేశ భవిష్యత్‌పై జరుగుతున్న దుర్మార్గాలను ఎండగట్టడానికి, కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాదం ఎంత ప్రమాదమో తెలియజెప్పాలనే యాత్ర ఉద్దేశ్యమన్నారు.బీజేపీ, దానివెనుకనున్న ఆర్ఎస్ఎస్ ప్రమాదకరమైన సిద్ధాంతాలు, ప్రజల మధ్య పెడుతున్న మతచిచ్చు, ఈ దేశాన్ని మధ్యయుగాల నాటి పురాతన సంస్కృతికి తీసుకుపోవడానికి చేసే దాని ప్రయత్నాలను ప్రజల ముందుంచుతామని అన్నారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రంలో ప్రత్యేకించి ఈ యాత్రను పెద్ద ఎత్తున జరపాలని నిర్ణయించామని తెలిపారు.జిల్లాలో ప్రజా ఉద్యమ అభిలాషులు, అభ్యుదయవాదులు, సామాజిక శక్తుల సమావేశం ఏర్పాటు చేస్తామని, యాత్రను బలపరుస్తున్న వాతావరణంతోపాటు, వారి మద్దతుకూడా లభిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్, నాయకులు గట్ల కొండల్ రెడ్డి, గ్రామ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి, మండల కమిటీ సభ్యులు మంద మహేందర్, కుర్ర ఉప్పలయ్య, దైద రాములమ్మ పోలాసు పరమేష్, శాఖ కార్యదర్శి వంగపండ్ల సోమయ్య, పిట్టల నగేష్, పోగాకు యాదగిరి, పోలాసు కిష్టయ్య, పిట్టల శ్రీను, శాతపురం రవి, నీరటి సంపత్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద విధానాలను ఎండగట్టాలి : సింగారపు రమేష్

పాలకుర్తి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో పాటు ఆర్ఎస్ఎస్ చేపడుతున్న మతోన్మాద వ్యతిరేక విధానాలను ప్రజలు ఐక్యమత్యంతో ఎండగట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ పిలుపు నిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్ర బహిరంగ సభ పోస్టర్‌ను శుక్రవారం పాలకుర్తిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈ యాత్ర సందర్భంగా జనగామ చౌరస్తాలో మార్చ్ 27న నిర్వహించే బహిరంగ సభను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలను ఎండగట్టడానికి, రాష్ట్ర వ్యాపితంగా వామపక్షాల ప్రభావాన్ని ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకుపోవడానికి ఉపయోగపడుతున్న ఈ యాత్రకు ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ 8 ఏళ్ల పాలనలో దేశానికి, దేశ భవిష్యత్‌పై జరుగుతున్న దుర్మార్గాలను ఎండగట్టడానికి, కేంద్ర ప్రభుత్వ విధానాలు,మతోన్మాదం ఎంత ప్రమాదమో తెలియజెప్పాలనే ఉద్దేశ్యంతో ఈ యాత్ర జరుగుగున్నదని పేర్కొన్నారు.సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రంలో ప్రత్యేకించి ఈ యాత్రను పెద్దఎత్తున జరపాలని నిర్ణయించామని తెలిపారు. జిల్లాలో ప్రజాఉద్యమ అభిలాషులు, అభ్యుదయవాదులు, సామాజిక శక్తుల సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. వారందరూ ఈ యాత్రను బలపరుస్తున్న వాతావరణంతోపాటు, వారిమద్దతు కూడా లభిస్తున్నదని అన్నారు. మార్చి 27న జనగామ చౌరస్తాలో జరిగే బహిరంగ సభ ఉంటుందని, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమ సత్యం, నాయకులు ముస్కు ఇంద్రారెడ్డి, మైలారం వెంకటేశ్వర్లు, కే రమేష్, తదితరులు పాల్గొన్నారు.



బిల్డింగ్ కార్మికులకు బైకులు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-చిన్నగూడూరు



బిల్డింగ్ కార్మికులకు బైకులు ఇవ్వాలని తాహసిల్దార్ రామకృష్ణ ప్రసాద్‌కు శుక్రవారం సంఘం సభ్యులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ కార్మికుల సంఘం నాయకులు రాజు మాట్లాడుతూ పని కోసం దూర ప్రయాణం చేస్తున్నామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం బిల్డింగ్ కార్మికులకు బైకులు, ఫోర్ వీలర్ వాహనాలు తొందరగా మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజేందర్, దశరథ, అశోక్, వీరప్పయ్య, వెంకన్న, ఇస్మాయిల్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందించిన ముక్కెర

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలం ఎద్దుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడి దేవాలయనికి 10,116 రూపాయలను సామాజిక సేవకర్త, బిజెపి నాయకులు ముక్కెర తిరుపతి రెడ్డి తన తమ్ముడు ముక్కెర కరుణాకర్ రెడ్డి ద్వారా విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో కోడువటూర్ ఎంపీటీసీ సభ్యులు నీల శైలజ -రమేష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఉమ్మెంతల మల్లారెడ్డి, ఉమ్మెంతల బాల్ రెడ్డి, తెలు అంజయ్య, ఎద్దు ప్రభాకర్,ఎద్దు హరీష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యం : ఫ్లోర్ లీడర్ కళ్యాణి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ప్రజా సంక్షేమం సాధ్యమౌతోందని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాని మల్లారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాత్ సే హాత్ పాద యాత్ర శుక్రవారం పట్టణంలోని 28వ వార్డులో పట్టణ శాఖ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగాల కళ్యాణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మసాన్‌పల్లి లింగజీ, ఉడుత రవి, కాంటెస్టెంట్ అభ్యర్థి సుంకరనేని రఘు, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, ఆ వార్డు ఎన్రోలర్ జానిమియా తదతరులు మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు పడుతున్న అవస్తలను వివరిస్తూ గడప గడపకు కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మల్లారెడ్డి, ఒబిసి సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ రాజశేఖర్, జిల్లా నాయకులు కట్టకృష్ణ, పట్వారి శ్రీనివాస్, రంగు రవి, మాజీద్, మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, వేముల మల్లేశం, జాయ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కొమ్మూరి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ పాద యాత్ర

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాత్ సే హాత్ పాద యాత్ర శుక్రవారం పట్టణంలోఆపార్టీ రాష్ట్ర నాయకులు, పిసిసి సభ్యులు, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ నగర్, సంజయ్ నగర్, ధర్మకంచ, గుండ్లగడ్డ, రైల్వే స్టేషన్ మీదుగా ఆర్టీసి చౌరస్తా వరకు ఈ పాద యాత్ర సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొమ్మూరి మాట్లాడుతూ స్థానికేతరుడైన స్థానిక శాసన సభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కబ్జా కోరని పేర్కొన్నారు. ఎక్కడ భూములు కనిపించినా వెంటనే ఆక్రమించుకుంటాడని ఆరోపించారు. హన్మంతాపూర్‌లోని ఆయన భూములకు నీటిని మళ్ళించుకోవడం వల్లనే అడవికేశ్వాపూర్ గ్రామానికి చెందిన రైతు బొమ్మకూరు రిజర్వాయర్‌లో పడి మృతి చెందారని చెప్పారు. అంతకు ముందే చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలువేసి ఆయన పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో 200 మంది వివిధ పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ కంచె రాములు, మాజీ కౌన్సిలర్ దయాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి ధర్మ గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్‌లు గాదె పాక రాంచంద్రం, చందర్, ఆలేటి సిద్ధిలింగం, కోటా నాయక్, ఆకుల లక్ష్మయ్య, సిద్దారెడ్డి, మాజీ జెడ్పీటిసి కొమ్ము నర్సింగరావు, కాటం మల్లేశం, శ్రీధర్ రెడ్డి, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన సర్పంచ్ నవీన్ రావు

నవతెలంగాణ-నెల్లికుదురు



బొజ్జనపేటలో జరిగే ప్రైవేట్ కార్యక్రమానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మునిగిలవీడు గ్రామం మీదుగా వెళుతున్న సందర్భంగా మునిగలవీడు గ్రామపంచాయతీ ఆవరణ వద్ద మంత్రి గారికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి బొకే అందజేసి నట్లు గ్రామ సర్పంచ్ నల్లాని నవీన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మునిగలవీడు గ్రామం నుండి వయా బొజ్జన్నపెట్ మీదుగా బంజర వరకు బిటి రోడ్ రెన్యువల్ కొరకు మంత్రిగారికి వినతి పత్రం అందించడం జరిగింది. వెంటనే స్పందించిన మంత్రి దయాకర్ రావు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశాడని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంత్రిపట్ల హర్ష వ్యక్తం ప్రకటించినట్లు తెలిపారు. గత పాలకులు వెంటనే స్పందించిన దాఖలులేవని గ్రామఅభివృద్ధి చేసిన రోజులే లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస జిల్లా యువజన నాయకులు ప్రవీణ్‌రావు, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్ గౌడ్, బాలరాజు, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

విశ్వబ్రాహ్మణ న్యాయ వేధిక జిల్లా ఉపాధ్యక్షులుగా గాదె

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని తిమ్మంపేటకు చెందిన గాదె శ్రీనివాసాచారిని విశ్వబ్రాహ్మణ న్యాయ వేధిక జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు గుంటోజు రమేశ్ చారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాసాచారి తెలంగాణ ఉద్యమ సమయం నుండి సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు సంఘం ఇచ్చిన పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటు సంఘాభివద్ధికి పాటుపడినందున ఈ నియామకం చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ జనాభా దామాషా ప్రకారం తమవాటా కొరకు పోరాటం చేసి హక్కులు సాధించు కోవడానికి మరోపోరాటం చేయడానికి విశ్వబ్రాహ్మణుల ముందడుగు వేయాలన్నారు. అప్పుడే అమరుడైన మన శ్రీకాంతాచారి త్యాగం నెరవేరుతుందని దానికి ప్రతి విశ్వ బ్రాహ్మణుడు సామాజిక న్యాయ వేధికలో చేరి ఉద్యమించాలన్నారు.

తాటి చెట్టు మీద నుండి పడి గీత కార్మికునికి గాయాలు

నవతెలంగాణ-లింగాలగణపురం



మండల కేంద్రానికి చెందిన బోయిని కుమార్ గురువారం రోజున కల్లుగీయుటకు ఇంటి నుండి వెళ్లి సాయంత్రం తాటి చెట్టు ఎక్కి కల్లుగీస్తుండగా ప్రమాదావశాత్తు కాలుజారీ కిందపడి తీవ్ర గాయాలయ్యాయి.కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య జనగామ ఏరియా ఆసుపత్రికి వెళ్లి శుక్రవారం పరామర్శించారు. నడుముకు దెబ్బలు తగిలినవి కాలు విరిగింది. బాల్నె వెంకట మల్లయ్య మాట్లాడుతూ తక్షణమే వీరి కుటుంబాన్ని ప్రభుత్వం లక్ష రూపాయలు టాడి కార్పొరేషన్ నుండి వైద్య ఖర్చులు కోసం ఆర్థిక సహాయం ఇవ్వాలని అన్నారు. జాప్యం లేకుండా ఎక్స్‌గ్రేషియా నెలరోజుల లోపే బాధ్యత కుటుంబానికి ఇవ్వాలని కోరారు. వారితో పాటు కేజీకేఎస్ జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ వెంకటేష్, బసవగాని మహేందర్, మండల అధ్యక్షులు బైరు కుమారస్వామి, టిసిఎస్ అధ్యక్షులు బోయిని మల్లేశం, కార్యదర్శి బెజ్జం చంద్రయ్య, పుల్కారం స్వామి, బోయిని కృష్ణ, బోయిని సంపత్, పిట్టల శీను, సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల వసంత్, బోయిని హేమలత మేడబోయిన శ్రావణి, బోయిని శోభ, రాజమణి పాల్గొన్నారు..


గీత కార్మికునికి గాయాలు - బబ్బూరి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-దేవరుప్పుల



ఆపదలో నేనున్నానంటూ భరోసానిస్తూ బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు.పెద్దమడూరు గ్రామానికి చెందిన మాటూరి సోమయ్య గురువారం సాయంత్రం గీత వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాలు కాగా వెంటనే స్థానికులు 108 లో స్థానిక జనగామ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.విషయం తెలుసుకున్న బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితున్ని పరామర్శించి 10వేల రూపాయలతో పాటు క్వింటా బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో కారపోతుల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు, ఉప సర్పంచ్ మానుపాటి వెంకటేష్,చంద్రగిరి సంపత్, మానుపాటి ఉపేందర్,గోరిపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత...



మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బెందనపు మహేందర్ ఇటీవల గుండె సంబంధిత సమస్య వల్ల హార్ట్ స్టాంట్ వేయగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేకశ్రద్ధతో సిఎం సహాయనిధి నుండి 1,35,000 రూపాయలు మంజూరు చేయగా లబ్దిదారునికి శుక్రవారం గ్రామ సర్పంచ్ బిళ్ళ అంజమ్మ యాదవ రెడ్డి,ఉప సర్పంచ్ మరాఠీ క్రిష్ణ అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి,గ్రామ కార్యదర్శి తాళ్లపెళ్లి మహేష్,మాజీ సర్పంచ్ చింత సోమయ్య, వార్డుమెంబర్ ఎల్లబోయిన యాకయ్య,మరాఠీ యాదగిరి,దుద్దుల సత్తయ్య, మొలుగురి సత్తయ్య,బిళ్ళ చెంద్రారెడ్డి, గాదరి శ్రీకాంత్, చింత పరుశరాములు,గుండె రమేష్,పంగ శ్రీనివాస్,ఎల్లబోయిన బిక్షపతి,కంచర్ల రాములు,చిందం కొమురయ్య,మారపెళ్లి సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు



నియోజకవర్గంలోని భారత రాష్ట్ర సమితి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని పార్వతమ్మ గూడెం ఫంక్షన్ హాల్‌లో బి.ఆర్.ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని శుక్రవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు పరిపాటి వెంకటరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తిని పార్టీ కాపాడుతుందని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులను కాపాడాని ఉద్దేశంతో కేసీఆర్ నాలుగు జిల్లాలో ఒకేరోజు పర్యటించి రైతుల ఆదుకుంటానని ఎకరాకు పదివేల రూపాయలు తక్షణమే అందిస్తామని వెంటనే జీవోను విడుదల చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రజల అదష్టమని కెసిఆర్‌కు ఈ సందర్భంగా పాదాభివందనాలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. అంతే కాకుండా మానుకోటను బంగారు కోటకు అభివృద్ధి తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఈ నియోజకవర్గంలో ప్రతీ తండాను గ్రామపంచాయతీ గుర్తించిన ఘనత కూడా కేసీఆర్ గారి అన్నారు ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతీ గడప గడపకు అందించే విధంగా కృషి చేశారని అన్నారు. ప్రతీ ఒక్కరు అన్ని రంగాల అభివృద్ధి చెందినందుకు చేయూతనిచ్చేందుకు ఎన్నో రకాల కార్యక్రమాలను తీసుకొని కృషి చేస్తున్న రాష్ట్రం అది తెలంగాణ రాష్ట్రమని అన్నారు. కాంగ్రెస్ బిజెపిలో మనుషుల మధ్య చిచ్చులు పెడుతూ పార్టీలను గుణపాఠం చెప్పేరోజు దగ్గర పడ్డాయని అన్నారు. రోజు 24 గంటలు నియోజకవర్గంలో ఉంటూ 366 రోజులు ప్రజల సమస్య పరిష్కారంగా ఉంటున్నానని ప్రజలకు ఏ ఆపద వచ్చినా కూడా వెంటనే వచ్చి నా సమస్యగా మీద వేసుకొని పరిశీలిస్తున్నారని అన్నారు. గత పాలకులు పట్టించుకున్న పాపాన లేదని అన్నారు. మండలంలోని బ్రాహ్మణ కొత్త పెల్లి గ్రామంలో పార్టీ సభ్యత్వం తీసుకున్న వ్యక్తి ఇటీవల మరణించడంతో అతని తండ్రి తాళ్ల ఉప్పలయ్యకు రెండు లక్షల రూపాయల చెక్కున అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వేన్నాకుల శ్రీనివాస్, జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్‌రావు, వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్, స్థానిక సర్పంచ్ పారుపాటి రుక్మిణి వెంకటరెడ్డి, ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి జిల్లా మండల కోఆర్డినేటర్లు బాలాజీ నాయక్, వెంకటేశ్వర రెడ్డి, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసర బోయిన విజయ్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు రైతు కోఆర్డినేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోసగించిన కంపెనీ నుంచి నష్ట పరిహారం ఇప్పించాలి

వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఆశ్రయించిన బాధిత రైతులు

నవతెలంగాణ-తొర్రూరు

మా కంపెనీ విత్తనాలు వాడితే అధిక దిగుబడి వస్తుందని చెప్పి తీరా పంట వేసాక దిగుబడిరాక నష్టపోయామని నరసింహుల పేట మండలానికి చెందిన రైతులు అన్నారు. కంకికి గింజ పట్టని ఆడ మగ మొక్కజొన్న విత్తనాలు తమకు అంటగట్టి మోసగించిన కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం డివిజన్ కేంద్రంలో జిల్లా వినియోగదారుల ఫోరం ఇంచార్జ్ వింజమూరి సుధాకర్‌కు బాధిత మొక్కజొన్న రైతులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండలానికి చెందిన చెన్నూరి నరసింహారెడ్డి, భూక్య సంజీవ, లూనావత్ వెంకన్న, గండి శరత్, భూక్య సూక్య, భూక్య జామ్లాలు హైబ్రిడ్ మొక్కజొన్న పండించేందుకై గతేడాది నవంబర్‌లో శేఖర్ కంపెనీకి చెందిన ఆడ మగ మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేశారు. నలుగురు రైతులు 16 ఎకరాలకు గాను 144 కిలోల ఆడ మొక్కజొన్న విత్తనాలు, 40 కిలోల మగమొక్కజొన్న విత్తనాలు మొత్తం కలిపి 184 కిలోల విత్తనాలు కొనుగోలు చేసి సాగుచేశారు. కంపెనీ ప్రతినిధుల సూచన మేరకు విత్తన్నా విత్తగా సమయం దాటినప్పటికీ కంకికి గింజ పట్టలేదు. కంపెనీ ప్రతినిధులు చూపిన మోసపూరిత హైబ్రిడ్ మొక్కజొన్న ఆశకు ఆ విత్తనాలు నాటితే ఎకరాకు 45 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా ఒక క్వింటా దిగుబడి కూడా రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 16ఎకరాల్లో ఈ పంట సాగుపై ఐదుగురు రైతులు రూ. 7,76,000 ఖర్చు చేశారని, మోసపూరిత ఆశ చూపి నకిలీ విత్తనాలు అంటగట్టిన కంపెనీపై చర్యలు తీసుకోవాలని, సాగు ఖర్చులు, పరిహారం కింద రూ.13.50 లక్షలు అం



దించాలని వారు వినియోగదారుల సమాచార కేంద్రం బాధ్యునికి ఫిర్యాదు చేశారు. కావున తమను మోసగించిన శ్రీకర్ కంపెనీపై చట్టరీత్యా చర్యలు తీసుకొని నష్టపరిహారం అందే విధంగా సహకరించాలని బాధిత రైతులు కోరారు. బాధిత రైతుల నుంచి వివరాలు సేకరించిన జిల్లా వినియోగదారుల కేంద్రం ఇంచార్జ్ వింజమూరి సుధాకర్ శ్రీకర్ కంపెనీకి నోటీసులు పంపి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి చిత్రపటాలకు పాలాభిషేకం







నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

సీఎం కేసీఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు మండలంలోని కర్కాల గ్రామ రైతులు పాలాభిషేకం చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు కారణంగా పంట నష్టానికి ఎగరాకు పదివేల రూపాయల నష్టపరిహారం ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం చేశామని వారు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి అని రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పాలకుర్తి నియోజకవర్గంలోని పంట నష్టపోయిన రైతులను ఓదార్చినందుకు కృతజ్ఞతగా రైతులు పాలాభిషేకం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిగ్యం సురేఖ సురేందర్, ఉపసర్పంచ్ పసులాది వెంకన్న, మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ అంకుష్, రైతు బంధు అధ్యక్షుడు రామలింగారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజలింగం పాల్గొన్నారు.

మొన్న నిరసన.. నిన్న పాలాభిషేకం

పెద్దవంగర : అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించడానికి గురువారం ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మండలంలోని పోచారం, రెడ్డికుంట తండా, సర్పంచ్ తండాల్లో పర్యటించారు. కాగా సీఎం పర్యటనలో తమ పంట పొలాలను పరిశీలించాలని రెడ్డికుంట తండాకు చెందిన పలువురు రైతులు నిరసన వ్యక్తం చేసిన విషయం విధితమే. పంట నష్టపోయిన రైతులకు పునరావాసం కింద ఎకరానికి 10 వేల రూపాయలు చెల్లిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించి, వెంటనే జీవో విడుదల చేసిన విషయం తెలిసిందే. కాగా మొన్న నిరసన వ్యక్తం చేసిన రైతులే, నిన్న సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తమ పంటలను పరిశీలించలేదని బాధపడ్డాం. కానీ రైతులకు రూ. 10 వేలు పునరావాసం కింద ఎకరానికి చెల్లిస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అటు కౌలు రైతులను సైతం ఆదుకుంటామని కేసీఆర్ ప్రకటించడంతో వారిలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ రైతుల బాంధవుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. దేశానికే ఆదర్శంగా పలు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో బానోత్ యాకుబ్, బానోత్ బిక్షం, జాటోత్ చంద్రు నాయక్, బానోత్ సోమాని, ఆంగోత్ సీతా తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు రైతాంగం తరపున ధన్యవాదాలు

బయ్యారం : పంట నష్టం జరిగిన రైతులను తక్షణమే ఆదుకున్న సీఎం కేసీఆర్‌కు రైతాంగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాతగణేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అకాల (వడగండ్ల)వర్షాలు కురవడంతో అధికంగా పంట నష్టం జరిగిన జిల్లాలలో రాష్ట్ర ముఖ్య మంత్రి కె.చంద్రశేఖర్ రావు పర్యటించి పంట నష్టాన్ని స్వయంగా పరిశీలించి, నష్టపోయిన రైతులతో మాట్లాడి పంట వివరాలను అడిగి తెలుసుకున్నారని, రైతాంగ కష్ట నష్టాలు దృష్టిలో పెట్టుకొని దేశంలో ఎక్కడ, ఎప్పుడూ లేని విధంగా వెంటనే ఎకరానికి పదివేల రూపాయలు నష్ట పరిహారాన్ని ప్రకటించి, వెంటనే జీవోను జారీ చేసినందుకు సీఎం కేసీఆర్‌కు రైతు బంధు రాష్ట్ర అధ్యక్షులుకు రైతంగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో సోసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ,



రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్లు రాయల రాజేష్, సూరం రవీందర్ రెడ్డి, మండల నాయకులు ధార రఘుపతి, పల్లెపంగు ఉపేందర్, చెరుకుపల్లి రవి కృష్ణ, ఇస్లావత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

గార్ల : పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల పంటలకు ఎకరానికి పదివేల రూపాయల నష్ట పరిహారాన్ని చెల్లించినందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు.వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 10 వేల చొప్పున నష్ట పరిహారాన్ని సియం కేసీఆర్ ప్రకటించడాన్ని హర్షిస్తూ శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ ఎస్ అధ్వర్యంలోసియం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, రైతు బంధు,రైతు భీమా అందిస్తున్న ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యం వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులకు నేనున్నాను అంటూ భరోసా కల్పిస్తూ తక్షణమే నష్టపరిహారం ప్రకటించడం,కౌలు రైతులను సైతం ఆదుకుంటామని చెప్పడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధిని తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బస్సీలాల్, ఎంపిటీసి శీలం శెట్టి రమేష్, నాయ కులు పి.రాధాకృష్ణ, భాస్కరావు, ఉమేష్, రావూజీ, చంద్రశేఖర్, వి.వెంకటేశ్వర్లు, కో-అప్షన్ సభ్యులు ఖదీర్, ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ అమర్ చంద్,కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్య సిరులు : జెడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి

నవతెలంగాణ-తాడ్వాయి



చిరుధాన్యాలు ఎంతో ఆరోగ్యదాయకమని, వీటిని ప్రతిఒక్కరూ వినియోగించాలని ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయంలో పోషణ పక్షం కార్యక్రమం సిడిపిఓ మల్లీశ్వరి అధ్యక్షతన, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం మిల్లెట్ మహోత్సవంలో భాగంగా చిరు ధాన్యాలతో చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలు, వంటల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ చిరుధాన్యాలను సిరిధాన్యాలుగా పేర్కొన్నారు. గతంతో పోలిస్తే మన ఆహార అలవాట్లలో మార్పు రావడం వల్ల చిరుధాన్యాల వాడకం క్రమంగా తగ్గిందన్నారు. దీనివల్ల మధుమేహం, రక్తపోటు లాంటి జీవనశైలి వ్యాధులు పెరిగిపోయాయని చెప్పారు. గతంలో మాదిరిగా చిరుధాన్యాలను అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.పిల్లలకు చిన్నతనం నుంచే చిరుధాన్యాల ఆహారాన్ని అలవాటు చేయాలని సూచించారు. ఎంపీపీ గొంది వాణిశ్రీ మాట్లాడుతూ కోవిడ్ తరువాత ప్రజల దక్పథంలో మార్పు వచ్చిందని, చిరుధాన్యాల వినియోగం కూడా పెరిగిందని చెప్పారు. గర్భిణీ మహిళలు ఎక్కువగా బలహీనంగా రక్తహీనతతో ఉంటారని, చిరు ధాన్యాలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మ ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం చిరుధాన్యాల సాగును, మార్కెటింగ్ ప్రోత్సహించడానికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. జిల్లా సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత మాట్లాడుతూ పౌర సరఫరాల సంస్థ ద్వారా చిరుధాన్యాలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికను రూపొందిస్తోందని చెప్పారు. మధ్యాహ్న భోజనలో భాగంగా రాగి అంబలిని పంపిణీ చేయాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. సిడిపిఓ మల్లీశ్వరి మాట్లాడుతూ కిషోర్ బాలికలకు పోషకాహారలోపాల వల్ల వచ్చే వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సమతుల్య ఆహారంలో ఉండవలసిన పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి పంబపూర్ నార్లాపూర్ 3 సెక్టార్లకు సంబంధించిన అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు విజయ, వి.సుమతి, శారద, ఐసిపిఎస్ సోషల్ వర్కర్ జ్యోతి, సిఐటియు అంగన్వాడీ టీచర్లు సమ్మక్క, సరోజన, జమున పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు 200 కేంద్రాలు ఏర్పాటు : అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు జిల్లా వ్యాప్తంగా 200 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-23 సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు అధికారులు సిద్దంగా ఉండాలని ఆదేశించారు. ఐకెపి ఆధ్వర్యంలో 111, ప్రాథమిక సహకార సోసైటీల ఆధ్వర్యంలో 89 కొనుగోలు కేంద్రానలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 30 లక్షల 25 వేల గన్ని బ్యాగులు అందుబాటులో ఉంటాయని, ఆయా కేంద్రాల్లో కావల్సిన సౌకర్యాలను కల్పించేందుకు సిద్దంగా ఉండాలని ఆదేశించారు.

వ్యవసాయ శాఖ అంచనా మేరకు ఈ యాసంగి సీజన్‌లో 2 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రావచ్చని, జిల్లాలోని 18 బాయిలర్ రైస్ మిల్లర్లు అన్‌లోడింగ్‌కు సిద్దంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి రాంరెడ్డి, డిసిఏ కిరణ్‌కుమా



ర్, డిఎస్ఓ రోజా రాణి, డిఎం సంధ్యారాణి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీహెచ్‌సీ ఆసుపత్రిని తనిఖీ చేసిన కాయకల్ప బృందం

నవతెలంగాణ-గార్ల



స్థానిక సిహెచ్‌సి హాస్పిటల్‌లో పేదలకు అందిస్తున్న ప్రభుత్వ వైద్యంలో ఎటువంటి కొరత లేకుండా నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు వైద్యులు నిరంతరం కృషి చేయాలని కాయకల్ప వైద్యుల ప్రత్యేక బృందం అధికారులు డాక్టర్ రమ్య శ్రీ, డాక్టర్ శైలజలు అన్నారు.జాతీయ ఆరోగ్య మిషన్ నియమావళిని అనుసరించి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని కాయకల్ప వైద్యుల ప్రత్యేక బృందం, ఇన్ఫెక్షన్ కంట్రోల్ అధికారులు శుక్రవారం పరిశీలించారు.గత రెండు నెలల క్రితం రాష్ట్ర స్థాయిలో జరిగిన 300 ప్రభుత్వ ఆసుపత్రుల ఇంటర్నల్ అసెస్మెంట్‌లో గార్ల మండలానికి చెందిన సిహెచ్‌సి ఆసుపత్రి ఎంపిక అయిందని తదుపరి పర్యవేక్షణలో భాగంగా ఈరోజు ఎక్స్‌టర్నల్ అసెస్మెంట్ కొరకు కాయకల్ప ప్రత్యేక వైద్యాధికారుల బృందం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ టి.రాజేష్, వైద్యులు హనుమంతు, రాజ్ కుమార్ జాదవ్‌లతో కలిసి ఆసుపత్రి పూర్తి పర్యవేక్షణలో భాగంగా ఆసుపత్రి బిల్డింగ్ నిర్మాణం, పరిమితులు, వేస్టేజ్ కంట్రోల్, ఇన్ఫెక్షన్ కంట్రోల్, అంటు వ్యాధుల నివారణ, ఆసుపత్రి పరిశుభ్రత, ఆపరేషన్ థియేటర్, ప్రసవ గదులు, క్యాజువాల్టీ నిర్వహణ, ఆసుపత్రి పచ్చదనం-పరిశుభ్రత, సిబ్బంది కొరత, రోజు రోజుకు పెరుగుతున్న రోగుల సంఖ్య, అందుతున్న వైద్య సదుపాయాలు, నాణ్యత ప్రమాణాలపై నేషనల్ హెల్త్ మిషన్ గైడ్ లైన్స్ నియమావళి ప్రకారం గార్ల మండల ప్రభుత్వ ఆసుపత్రిని పర్యవేక్షించారు.ఆస్పత్రి నిర్వహణ పట్ల కాయకల్ప ప్రత్యేక బృందం సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు పి.జ్యోతి, సిబ్బంది రమా, జ్యోతి,ప్రవీణ,సరిత, నాగమణి, స్రవంతి, సతీష్, రవి ,వినోద్, మల్సూర్, ఉషారాణి, విలియం, ఉమా, వీరేందర్, దేవరాజ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

నవతెలంగాణ-లింగాలగణపురం



రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం జనగామ పట్టణంలోని బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్న గోపాలస్వామి ఉపాధ్యాయుడు లింగాలగణపురం మండలంలోని కృష్ణగూడెం గ్రామంలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. రోజువారిగానే ఉదయం పాఠశాలకు వెళుతున్న క్రమంలో జనగామ సూర్యపేట జాతీయ రహదారిపై నెల్లుట్ల ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర కుక్కఅడ్డు రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పల్టీ కొట్టింది. తీవ్రగాయాలైన ఉపాధ్యాయుని స్థానికులు 108 ద్వారా జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితిగా విషమంగా ఉండడంతో హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. వివిధ ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి సంతాపాన్ని సానుభూతిని ప్రకటించారు.

ఎమ్మెల్యే రాజయ్య నివాళులు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని చీటూరు గ్రామానికి చెందిన రైతు కోఆర్డినేటర్ ఎర్ర ఎల్లయ్య మాతమూర్తి ఎర్ర లక్ష్మి మరణించగా శుక్రవారం ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొని పాడెను మోశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మండల సమన్వయకర్తలు నాగేందర్ భాగ్యలక్ష్మి, యూత్ అధ్యక్షుడు శ్రీహరి, సోషల్ మీడియా ఇన్చార్జి విష్ణు,మార్కెట్ డైరెక్ట్ ఆంజనేయులు,గంగాధర్,ఎంపిటిసి సోమలక్ష్మి, మాజీ ఎంపిటిసి మధు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా

నవతెలంగాణ-పాలకుర్తి



దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతుందని సీపిఐ (యమ్.యల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీని విమర్శించిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసులో శిక్ష ప్రకటించబడి, లోక్‌సభ నుండి అనర్హతకు గురైన నేపథ్యంలో రమేష్ రాజా స్పందించారు. ప్రజాస్వామ్యంపై సర్జికల్ స్ట్రైక్ జరుగుతుందని, హద్దుల్లేని ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా బలమైన ప్రతి పక్షాన్ని కూడగట్టాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. మోడీ ప్రభుత్వ ఫాసిస్ట్ చర్యలతో ప్రజాస్వామ్యం అపహాస్యపాలవుతుందని, ప్రశ్నించే గొంతుకలను అణిచి వేస్తున్నారని విమర్శించారు.

ఎండాకాలంలో నీటి సమస్య తలెత్తకుండా చూస్తాం

మండల పరిషత్ అభివద్ధి అధికారి సింగారపు కుమార్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సింగారపు కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మిషన్ భగీరథ,పంచాయతీ సెక్రెటరీ, ఫీల్డ్ అసిస్టెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్, మే, జూన్ నెలలో వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని గ్రామాల పరిధిలో నీటి ఎద్దడి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని, త్రాగునీటి పథకాలకు కరెంట్ సరఫరా తొలగించకుండా చూస్తామన్నారు. ఇటువంటి సమస్యలు ఏమైనా ఉన్నచో మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగలన్నారు. రానున్న మూడునెలల్లో వార్డుల వారీగా ప్రణాళిక రూపొందించుకుని త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లోని పలు వార్డుల్లో లీకేజీ అవుతున్న తాగునీటి పైపులైన్లను గుర్తించడం వాటికి తక్షణమే మరమ్మతులు చేయడంతో పాటు వాల్వ్ ద్వారా నీటి వృథాను అరికట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. దీంతో చాలావరకు తాగునీటి వృథాను అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గౌస్, డిఈ, ఏఈ వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

68 వీధి కుక్కల పట్టివేత : మున్సిపల్ కమిషనర్ కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్కు ఇప్పటికీ 68 కుక్కలను తరలించామని, అందులో 59 మేల్, 9 ఫిమేల్ కుక్కలకి ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించామని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు వార్డుల యందు కుక్కలను పట్టుకోవడం జరుగుతుందన్నారు. వాటికి రోజు అనిమల్ బర్త్ కంట్రోలు సెంటర్‌లోనే ఫుడ్ ప్రిపేర్ చేస్తున్నామని, వాటికి సపరేట్ కిచెన్ కూడా ఏర్పాటు చేశామన్నారు. రోజు ఐదు కుక్కలకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేస్తున్నామన్నారు. యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లో 20 కుక్కలు ఉండేదాకా షెడ్లను ఏర్పాటు చేశామన్నారు. ఆపరేషన్ అయిన తర్వాత వాటిని రెండు రోజులు అబ్జర్వేషన్ లో ఉంచి వదిలేస్తామన్నారు, కుక్కలు కరిచిన కూడా ఏం కాకుండా వాటికి అంటీ రాబిస్ ఇంజెక్షన్లు వేస్తున్నామని పేర్కొన్నారు. కావున ప్రజలు ఆందోళన చెడ్డవొద్దని కోరారు.

కిషోర్ బాలికలకు రక్తహీనత పై వ్యాచన పోటీలు

నవతెలంగాణ-ములుగు



ములుగు ఎస్టీ కాలనీ అంగన్వాడి పరిధిలోని సెయింట్ ఆంథోనీ స్కూల్‌లో కిశోరా బాలికలకు మిల్లేట్స్ గురించి శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారి ఈపీ ప్రేమలత హాజరై పాఠశాలలోని 6వ,9వ తరగతి పిల్లలకు, రక్తహీ నత,చిరుధాన్యాలు గురించి వ్యాస రచన,డ్రాయింగ్ పోటీలు నిర్వహించి వారికి మొదటి,రెండవ,మూడవ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీ స్కూలు డైరెక్టర్స్, సర్కిల్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్ ఏ.లక్ష్మీకాంతమ్మ, ములుగు జిపి అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

శ్రీ మల్లికార్జున స్వామి దర్శనం

నవతెలంగాణ-ఐనవోలు



శ్రీమల్లికార్జున స్వామి వారిని దర్శించు కున్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భా స్కర్ వీరిని దేవాలయ సంప్రదాయం ప్రకారం దేవాలయ అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం శ్రీస్వామి వారి శేష వస్త్రాలతో ఆ శీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరితో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు దర్శించున్నారాని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.

ఇంటి అలంకరణ వస్తువుల తయారీపై శిక్షణ

నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధిలోని 22వ డివిజన్ పోచమ్మమైదాన్ కమిటీ హాల్‌లో ఇంటీరియర్ డెకరేషన్ వస్తువుల తయారీపై శిక్షణ కార్యక్రమాన్ని కో-ఆర్డినేటర్ డాక్టర్ షిరీన్, హేమ బిందు రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ ఎం.మిల్కపాల్ ప్రారంభించారు. సామాజిక విజ్ఞానం కళాశాల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎస్సీ సబ్ ప్లాన్ 2022-23 క్రింద 50మంది మహిళలకు శిక్షణ రెండు రోజులు నిర్వహించనున్నారు. స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమార్ మాట్లాడుతూ ఈశిక్షణ శిబిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఈ కరుణాకర్, పాస్టర్ విక్టరీ యెహెూషువ, డివిజన్ ముఖ్యానాయకులు. జన్ను యోసేపు రాజ్. జన్ను ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పరకాల



నియోజకవర్గ అభివద్ధిలో భాగంగా పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి భవనాన్ని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సంబంధిత కాంట్రాక్టర్,అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సంబంధిత కాంట్రాక్టర్, అధికారులతో మాట్లాడుతూ పనుల పట్ల నిర్లక్ష్యం, ఆలస్యం చేయకుండా అనుకున్న సమయా నికి బిల్డింగు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. ఎలాంటి అవినీతి ,అక్రమాలకు జరగకుండా చూడాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కాంపౌండ్ వాల్ , మున్సిపల్ భవనాన్ని అడుగడుగునా క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో శుక్రవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని ఏఎస్‌డబ్ల్యూఓ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పరీక్షా సమయంలో మానసిక ఒత్తిడి కి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ పలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓ కంజర్ల రవికుమార్,వసతి గృహం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల వేతనాలను సకాలంలో చెల్లించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య కార్మికులకు జీతాలు సకాలంలో చెల్లించాలని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పారిశుధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు అందక వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వీరిలో ఎక్కువ శాతం మంది ఎస్సీ,ఎస్టీ సామాజివర్గానికి చెందినవారు ఉన్నారని, వారికి వెంటనే సకాలంలో జీతాలు చెల్లించాలని బీజేపీ ఎస్సీమోర్చా ఆధ్వర్యంలో ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల ఇన్చార్జి బన్న ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని దేవేందర్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాలోతు శ్రీనివాస్ నాయక్,బిజెపి మండల ఉపాధ్యక్షుడు జాటోతు వినోద్‌కుమార్‌నాయక్,నాయకులు చీమల చంద్రయ్య, నరసయ్య, వెంకన్న, యాకయ్య, భాస్కర్, ఎడెల్లి సుధాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి సీఐగా ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఎల్కతుర్తి సీఐగా ప్రవీణ్‌కుమార్ వరంగల్ కమిషనరేట్ నుండి, బదిలీపై వచ్చి శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ ఎస్ శ్రీనివాస్ కమిషనరేట్‌కి వెళ్లారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం సిఐ మాట్లాడుతూ, శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే ఎలాంటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఫ్రెండ్లీ పోలీసులో భాగంగా ప్రజలతోమమేకమవుతూనే, నేరస్తులపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎల్కతుర్తి ఎస్సై జక్కుల పరమేష్, ములుకనూర్ ఎస్సై మహేందర్, వంగర ఎస్సై వెంకటేశ్వర్లు సిఐకి పుష్పగుచేమిచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది సైతం సీఐని మర్యాదపూర్వకంగా కలిశారు.

మనఊరు-మనబడి పనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని పలు పాఠశాలల్లో జరుగుతున్న మన ఊరు మన బడి అభివద్ధి పనులు ను శుక్రవారం మండల నోడల్ ఆఫీసర్ ఉంద్రాతి సుజన్ తేజ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ నెల చివరి లో మన ఊరు మన బడి అభివద్ధి పనులు ను వేగవంతంగా పూర్తిచేయాలని, ఈ నెల లో ప్రారంభించడానికి సిద్ధం చేయాలని కోరారు. అలాగే పాఠశాలలో జరుగుతున్న అన్ని పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. మన ఊరు మన బడి అభివద్ధి పనులకు సంబంధించిన రికార్డ్ ను,క్యాష్ బుక్ ను,స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని ప్రధానోపాధ్యాయులు కు, కాంట్రాక్టర్ల కు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మల్లయ్య, కిరణ్ కుమార్,కట్టస్వామి,ఇంద్రసేన రెడ్డి,నర్సింహారెడ్డి, వెంకటేశ్వర్లు, సూరయ్య, వెంకన్న మరియు సీఆర్పీ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ఎంతోమంది నీరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న సూర్యపేట తండా, బోడ మాణిక్యం తండా గ్రామాలకు చెందిన ధారావత్ భద్రు రూ.2 లక్షల, శిరీష రూ. 2 లక్షలు విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజల కోసం ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ టీబీ ల్యాబ్ సూపర్వైజర్ గా వంగల రాజేంద్ర ప్రసాద్

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రపంచ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో పరకాల టియులో క్షయ వ్యాధి నిర్మూలనలో తనవంతు సేవలు గుర్తిస్తూ టిబి ల్యాబ్ సూపర్వైజర్ వంగల రాజేం ద్రప్రసాద్‌కు కలెక్టర్ సిక్త పట్నాయక్ మరియు డిఎంఅండ్‌హెచ్‌ఓ సాంబశివరావు డిస్టిక్ టిబి కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ హిమ బిందు, అధికారుల చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు.గత రెండు నెలల క్రితం నీరుకుళ్ల లో జరిగిన టీబీ ఇంటింటి సర్వేలో ఉత్తమ ఫలితాలు పొందినందుకు సంతోషం వ్యక్తపరిచారు.

ప్రముఖ కూచిపూడి నాట్యకారిని పద్మజ మృతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరంలోని కాశిబుగ్గ ఓసిటి ప్రాంతానికి చెందిన ప్రముఖ కూచిపూడి నత్యకారిణి దోనేపూడి (కుప్పు) పద్మజ (56) గురువారం రాత్రి మతి చెందారు. ప్రముఖ నాట్యగురువు వెంపటి నాగేశ్వరి వద్ద కూచిపూడి నృత్యాన్ని అభ్యసించిన పద్మజ డిప్లమా, ఎంఏ పూర్తి చేశారు. ప్రస్తుతం పద్మజ విద్యారణ్య ప్రభుత్వ సంగీత నత్య కళాశాలలో అసిస్టెంట్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. డాక్టర్ ఉమామహేశ్వరరావు రచించిన మహిషాసుర వర్ధిని నృత్యనాటికకు ఆమె డాన్స్‌కంపోజ్ చేసి అనేక ప్రదర్శనలు ఇచ్చి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. ప్రతి సంవత్సరం భద్రకాళి ఆలయంలో పద్మజ తన శిష్యులతో ప్రదర్శనలు చేయించేవారు. వరంగల్ నగరంలోని భోగేశ్వరస్వామి గణపతి ఉత్సవాల కమిటీ నుండి నాట్యరాణి బిరుదుతోపాటు ప్రభుత్వం నుండి ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు పొందారు.

కాగా పద్మజా అకాల మృతి పట్ల విద్యారణ్య సంగీత నత్య కళాశాల మృదంగా అధ్యాపకుడు ఏడిద బీమ శంకర్ మాట్లాడుతూ ఆమె లేనిలోటు కళా రంగానికి తీరనిలోటన్నారు. కాగా పద్మజకు భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నల్లబెల్లి

నర్సంపేట నియోజకవర్గ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల అనుసారం రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఆత్మీయ సమ్మేళనాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని రాంపూర్‌లో 10 గ్రామాల పార్టీ శ్రేణులతో,ముఖ్య కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాన్ని మండల కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, క్లస్టర్ బాధ్యులు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. నేను రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు నా సొంత మండలం నల్లబెల్లి ప్రజలు నన్ను రాజకీయాలకు అతీతంగా ఆశీర్వదించి ఇంత వాడిని చేసినందుకు వారికి నాజీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. మండల ప్రజలు అత్యధిక ఓట్లతో నన్ను ఆశీర్వదించడంతో నేను శాసనసభ్యుడిగా గెలవడం జరిగిందన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. నేను ఎమ్మెల్యే అయినప్పటి నుండి చేసిన అభివద్ధిని, గతంలో ఉన్న ఎమ్మెల్యేలు చేసిన అభివృద్ధిని ప్రజలు గమనించాలని కోరారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడం కోసం ముఖ్యమంత్రి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు.

ముఖ్యంగా నల్లబెల్లి మండలంలోని రంగయ్య చెరువు ప్రాజెక్టు ద్వారా ప్రజలకు సాగునీరు సమృద్ధిగా ఉండే విధంగా కృషి చేస్తున్నాను ప్రతీ ఊరు , గ్రామం తండాల అవసరాలను మౌలిక వసతులను నేను పూర్తిగా అవగతం చేసుకున్నాను వాటికి తగిన అభివద్ధి నిధులను సమకూరుస్తానని పేర్కొన్నారు. మండల కేంద్రాన్ని కలుపుతూ కొత్తగా బీటీ రోడ్లను నిర్మించడం జరుగుతుంది, గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం 100శాతం చేపడుతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగా చారి, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ గోనెల పద్మ నరహరి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, మండల నాయకులు, వార్డు సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కంటితుడుపు సహాయమే : రేవూరి

మూడంచల భద్రతతో రైతులను అవమానించడమే

ఫసల్ బీమాలో చేరకుండా రైతులను నష్టపెట్టారు..

నవతెలంగాణ-నర్సంపేట

వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు సీఎం కేసీఆర్ ప్రకటించిన పరిహారం కంటితుడుపు సహాయమేననీ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేవూరి మాట్లాడుతూ నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు కేసీఆర్ మూడంచల భద్రతతో పర్యటించడం రైతులను అవమానించడమే అవుతుందన్నారు. ఇతర దేశాలకు వెళ్లి పంటలను పరిశీలన చేసినట్లు ఉందని ఎద్దేవజేశారు. ఎంతో మంది ముఖ్యమంత్రులను ప్రజలతో మమేకమైన వారిని చూశామని ఇలా నిర్బంధం నడుమ పర్యటించింది కేసీఆర్ మాత్రమేనన్నారు. అదికొద్ది మంది ప్రిపేడ్ రైతులను ఏర్పాటు చేసి కేసీఆర్‌తో మాట్లాడించడం సిగ్గుచేటన్నారు.కిందటి సారి వడగండ్ల వానలకు నష్టపోయిన రైతులకు నేటికి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. యేడాది తర్వాత ఇటివల కొందరికే ఇచ్చి మాటలతో మభ్యపెట్టారన్నారని విమర్శించారు. రైతుల ప్రాథమిక హక్కు అయిన ఫసల్ బీమా యోజన పథకంలో రాష్ట్రం తన వాటా చెల్లిస్తే రైతులు ఇంతటి స్థాయిలో నష్టపోయి ఉండేవారు కాదన్నారు. మొత్తం పెట్టుబడి, రైతుల కష్టం, జరిగిన నష్టాన్ని పరిగణంలోకి తీసుకొని బీమా చెల్లించడానికి అవకాశం ఉందన్నారు. ఫసల్ బీమాలో రాష్ట్రం చేరితే వందకు వందశాతం పరిహారం వచ్చి ఉండేదని తెలిపారు. ఎన్నికలు వస్తున్నాయని నష్ట పరిహారం పెంపు పేరిట కేసీఆర్ మొసలి కన్నీరు కార్చుతున్నాడని దుయ్యపట్టారు.2014 ఎన్నికల్లో రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు మార్కెట్ ప్రత్యేక నిధిని కేటాయిస్తామని చెప్పారని, ఈ రోజు వరకు గిట్టుబాటు కల్పించింది లేదన్నారు. సమీప రాష్ట్రం చత్తీషఘడ్‌లో బోనస్ ఇస్తున్నారని ఇక్కడ మాత్రం రైతులను ఆదుకున్నది లేదన్నారు. పంటపై ఉచితంగా ఎరువులను అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాటలతో మభ్యపెడుతూ రైతులను మోసగించాడని దుయ్యపట్టారు. మాటతప్పిన కేసీఆర్ రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రేసు శ్రీనివాస్, నాయకులు వడ్డెపెల్లి నర్సింహారావు, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, మాజీ సర్పంచ్ చిలువేరు రజనీ భారతీ తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలి

అడిషనల్ జిల్లా కలెక్టర్ సంధ్యారాణి



నవతెలంగాణ-సుబేదారి

నిత్యావసర వస్తువుల ధరలు హెచ్చు తగ్గులను ఉద్దేశించి ధరలను నియంత్రణ చేయాలని అధికారులను అడిషనల్ జిల్లా కలెక్టర్ సంధ్యా రాణీ ఆదేశించారు. డిస్ట్రిక్ ప్రైస్ మానిటరింగ్ కమిట్టి మీటింగ్ శుక్రవారం కలెక్టరేట్ లోని అడిషనల్ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో అడిషనల్ జిల్లా కలెక్టర్ సంధ్యా రాణీ అధ్యర్యంలో జిల్లా సరఫరాల అధికారి వసంత లక్ష్మీ అధ్యక్ష తన పౌరసరఫరాల శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ, తూనికల కొలతలు శాఖ, వ్యవసాయ శాఖ, రైతు బజార్ ఎస్టేట్, మార్కెటింగ్, డిటీసిఎస్ లు, హోల్‌సేల్ కిరాణంమర్చంట్‌లతో డిస్ట్రిక్ ప్రైస్ మానిటరింగ్ కమిట్టి మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశములో అడిషనల్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర వస్తువుల ధరలు గూర్చి ఆహార ధాన్యాలు, పప్పులు, నూనెలు, కూరగాయలు, పాలు ఇతర వస్తువులపై సరుకుల నిలువలు మరియు ధరల నియంత్రణ గురించి పై అధికారులతో చర్చించి, హెచ్చు తగ్గులను ఉద్దేశించి ధరలను నియంత్రణ చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి పి.వసంత లక్ష్మి , విజిలెన్స్ డిఎస్‌పి సి.రాజు, ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, యు.మహేందర్, జిల్లా మేనేజర్ ఎం.అనిల్‌కుమార్, జిల్లా తునికల కొలతలు శాఖ అధికారి ఎ.మురళీ మోహన్, వ్యవసాయ అధికారి వి.శ్రీనివాస్, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్, యండి. షఫిఉద్దిన్ మార్కెటింగ్ ఆఫీసర్, యం. కష్ణ, జె.రమేష్, కె.సత్యనారాయణ, ముకేష్ కుమార్ అగర్వాల్ హోల్ సెల్ కిరాణం మర్చంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

సీపీఐ ప్రజా పోరుయాత్రను జయప్రదం చేయండి

సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి

నవతెలంగాణ-మట్టెవాడ

సీపీఐ నిర్వహించతలపెట్టిన ప్రజపోరుయాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. శుక్రవారం ప్రజా పోరు యాత్ర వాల్ పోస్టర్ శివనగర్‌పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ ప్రజా పాదయాత్రను జయప్రదం చేయాలని శ్రామిక జనవిముక్తి కొరకు పీడిత ప్రజల పక్షాన నిలబడి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వేలాది మంది అమరుల త్యాగాల వారసులుగా నేటి తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఘన చరిత్ర సిపిఐ పార్టీది అందులో విప్లవాల జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల పోరాట పటిమ చరిత్ర ప్రజలందరికీ పాలకులకు బాగా తెలుసు తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగాఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 సందర్భంగా పార్లమెంటులో చట్టం చేసి అందులో ఉమ్మడిజిల్లాలో బయ్యారంకు పరిశ్రమ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ , ములుగులో గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు కే హామీ ఇచ్చారు కానీ ఆ హామీ నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ కేంద్ర ప్రభుత్వ పక్షపాత వైఖరిని ప్రజా ఉద్యమాల ద్వారా ఎండగట్టాలన్నారు.

నిరంతరం స్వామిగా జనం పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇచ్చిన హామీలు అమలుకై ప్రజలను సమీకరించి ఈనెల 25 నుండి ఏప్రిల్ 5 వరకు బయ్యారం నుండి హనుమకొండ వరకు వందలాదిమంది రెడ్‌షర్ట్ వాలంటరీ దళంతో పాదయాత్ర ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా పోరాటాల ద్వారాపాలకుల మెడలువంచడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివద్ధికై గ్రామ గ్రామాన ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శిలు షేక్ బాష్ మియా, పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ్, గన్నారపు రమేష్, ఏఐఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్, నాయకులు యండి యాకూబ్, కే యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని బుధరావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో 21 రోజులు కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. దష్టిలోపం ఉన్నవారికి మందులు, అద్దాలు ఇవ్వబడతాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ షేక్ శుభాభి మౌలాన, ఉపసర్పంచ్ సుదగాని రామ మురళి, వార్డ్ మెంబర్ షేక్ చాంద్పాషా, సోమారపు మనమ్మ, షేక్ జమాల్, షేక్ నజీనాబీ, కో ఆప్షన్ పగడాల రామ నర్సింహారెడ్డి, మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ నరసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ యాకుబ్ పాషా, మండల వైద్యాధికారి భూపేష్, ఏఎస్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అందరూ వినియోగించుకోవాలని రంగాపురం సర్పంచ్ చీకటి ప్రకాష్ అన్నారు. మండలంలోని రంగాపురం గ్రామంలో శుక్రవారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి అర్హులైన 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరు ఈ కంటి వెలుగును వినియోగించుకొని వారి యొక్క కంటి చూపు స్థితిని తెలుసుకోవాలని, అవసరమైన వారికి కంటి అద్దాలను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్, సూపర్వైజర్ కిషన్, ఎంపీటీసీ పాలెపు రవీందర్రావు, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశాలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన తై బజార్ వేలం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని తై బజార్, గ్రామపంచాయతీ కాంప్లెక్స్ గదులకు శుక్రవారం సర్పంచ్ కందగట్ల రవి ఆధ్వర్యంలో వేలం పాట వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీవో రంజిత్ కుమార్ పాల్గొన్నారు. తై బజార్, షాపింగ్ కాంప్లెక్స్ లోని ఏడు గదులకు కార్యదర్శి మడికొండ రత్నాకర్ వేలంపాట నిర్వహించగా, తై బజార్ ను లక్ష ఇరవై ఐదు వేల రూపాయలకు కోడెపాక సంజీవరావు దక్కించుకున్నారు. షాపింగ్ కాంప్లెక్స్ లోని ఏడు గదులకుగాను మారపెల్లి వినయ్,వినుకొండ శంకరాచారీ, బలిజే వేణు,గాదె రాజేందర్, కొత్తపల్లి రవి, మంత్రి రవిలు వేలం పాట పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దైనంపెల్లి సుమన్, వార్డ్ సభ్యులు ఇంద్రసేన రెడ్డి, కోల కిషన్, కో-ఆప్షన్ సభ్యులు సాదిక్, సిబ్బంది మోహన్, రమేష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలలో గణనీయమైన అభివృద్ధి

ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్

నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎంపీపీ రమేష్ నాయక్ మాట్లాడుతూ.సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలలో సమూల మార్పులు వచ్చాయని ఎంపిపి రమేష్ నాయక్ అన్నారు. నేషనల్ పంచాయతీ పురస్కారాలు ప్రథనోత్సవం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో.దీక్షకుంట వెంకటాపురం బొల్లికొండ గ్రామాల సర్పంచులు కార్యదర్శులకు అవార్డు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీవో, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణ వడ్డెర యువజన సంఘం నాలుగో సంవత్సరం నుండి 5వ సంవత్సరానికి అడుగు పెడుతున్న సందర్భంగా జిల్లా వడ్డెర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లపు మల్లికార్జున ఆధ్వర్యంలో తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఆయిలమల్లు ఆదేశాల మేరకు మడికొండ చౌరస్తానందు శుక్రవారం జెండాఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాదారపు రవికుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్‌సుందర్ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సంఘం అభివద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు పల్లపు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

గండ్ర దంపతులను కలిసిన సెర్ప్ ఉద్యోగులు

నవతెలంగాణ-శాయంపేట

23 ఏళ్లుగా సెర్ప్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం పే స్కేల్ అమలు చేయడంతో ఏపీఎం శ్రీధర్ రెడ్డి తో పాటు ఉద్యోగులు శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతిలను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సత్కరించారు. స్వీట్లు తినిపించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సెర్ప్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా డిఏ, హెచ్‌ఆర్, ఈపీఎఫ్ సదుపాయాలు కల్పించడంతోపాటు, సీసీలను జూనియర్ అసిస్టెంట్లుగా, ఏపీఎంను సీనియర్ అసిస్టెంట్‌గా, డిపిఎంను సూపర్డెంట్ గా, బీపీఎంను ఎంపీడీవోగా విద్యార్హతను బట్టి స్థాయిని కేటాయించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు విజయ్, అనూష, అనురాధ, హేమలత, కేదారి పాల్గొన్నారు.

యువత జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

నవతెలంగాణ-కాజీపేట



నీళ్ల నిధులు నియామకాల కొరకు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని ఆశిస్తున్న తరుణంలో టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకులతో రాష్ట్ర ప్రభుత్వం యువత జీవితాలతో చెలగాటమాడుతుందని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి మాదారపు రవి అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని కాజీపేట మండలం మడికొండ చౌరస్తానందు బీఎస్పీ నాయకులు రాస్తారోకో కేసీఆర్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో మాదారపు రవి హాజరై మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారము మడికొండ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్, జోనల్ మహిళా కన్వీనర్ కొల్లూరు రజిత, జిల్లా మహిళా కన్వీనర్ బోసు రాజేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెపు మల్లికార్జున, వర్ధన్నపేట నియోజకవర్గం అధ్యక్షులు చాతర్ల వేణుగోపాల్, నియోజకవర్గ కార్యదర్శి వసుకుల ప్రవీణ్, బస్కే నాగరాజు, మండల ఉపాధ్యక్షులు వస్కుల కుమారస్వామి, నవీన్, శనిగారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట అంబేద్కర్ నగర్‌కు చెందిన ఓగుల వినతి ఆరోగ్యపరంగా కుటుంబ కష్టాలతో చదువుకోడానికి ఇబ్బంది పడుతుండగా విద్యార్థినికి ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరు నారి శేషు, గద్దె నరసయ్యలు రూ.5వేల ఆర్థికసహాయం శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా కష్టాలలో ఉన్న వారిని ఆదుకోవడానికి ప్ర జావేదిక గద్దె రమాదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రయత్నిస్తామన్నారు. పేద ప్రజ లను ఆదుకోవడానికి ప్రభుత్వ పథకాలు మరింత విస్తతి జరగాలని దాతలు ముందుకు వచ్చి కష్టాలలో ఉన్న విద్యార్థిని ఆదుకోవాలని కోరారు.

నేడు దివ్యాంగులకు, వయోవృద్ధులకు ప్రత్యేక గ్రీవెన్స్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతినెల 4వ శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం 11గంటల నుంచి 12 గంటల వరకు గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని సంబంధిత అధికారి శారద తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బొజ్జన కష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మతి చెందగా శుక్రవారం బెస్ట్ ఫ్రెండ్స్ - సర్వ్ థ సొసైటీ ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. అనంతరం బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు పులి దేవేందర్, వెంగల సదానంధం మాట్లాడుతూ సభ్యులకు ఫౌండేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. బెస్ట్ ఫ్రెండ్స్ - సర్వ్ థ సొసైటీ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సేవలను విద్య, వైద్యం, వద్దులు, అనాథ పిల్లలకు, కళాకారులకు, తమ ఫౌండేషన్ ద్వారా సేవలు అందించేందుకు కషి చేస్తున్నామని వివరించారు. నిస్వార్ధమైన ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ సభ్యులు బోనగిరి కుమార్, శెంకేసి ప్రభాకర్, నాగెల్లి కుమార స్వామి, దైనంపల్లి సదానందం పాల్గొన్నారు.



విద్యార్థులకు హెల్త్ కిట్లు అందించిన ఎంపీపీ



నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ గంధ్రకోట శ్రీదేవి సుధీర్ శుక్రవారం హాజరై విద్యార్థులకు హెల్త్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని,విద్యార్థినుల గురించి గొప్పగా ఆలోచించి హెల్త్ కిట్‌ను అందజేస్తున్న మనసున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రారంభమైన రంజాన్ ఉపవాస దీక్షలు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా శుక్రవారం రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం అయ్యాయి. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రత భక్తి భావంతో ఈద్గాలలో ఉమ్మడిగా నమాజ్ చేశారు.రంజాన్ పండుగ వీరికి ఎంతో పవిత్రమైంది. నియమ, నిష్ఠలతో ఉపవాస దీక్షలను నెలరోజుల పాటు పూర్తి చేస్తారు. ఈ నెల రోజులపాటు ముస్లిం సోదరులకు రాజకీయ నాయకులు సంఘాల పెద్దలు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఇఫ్తార్ విందు ఇస్తారు. రంజాన్ పండుగ సందర్భంగా తయారుచేసే హలీంను బలవర్ధకమైన ఆహారం. ఈ హలీం ముస్లిం సోదరులే కాకుండా హిందువులు కూడా భారీ స్థాయిలో ఖరీదు చేసి తింటారు. నెలరోజుల పాటు హలీమ్ దుకాణాలకు ఎంతో గిరాకి ఉంటుంది.

ఉత్తమ గ్రామ పంచాయతీలకు పురస్కారాలు















నవతెలంగాణ-జఫర్‌గఢ్

పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి జాతీయ పంచాయతీ పురస్కార అవార్డు కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ పంచాయతీ అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పని చేయడం వల్ల గ్రామాలు అభివృద్ధి చెంది అవార్డులు అందుకోవడం జరిగిందన్నారు. అధికారులు, కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేయడం వలన మంచి ఫలితాలు రావడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా సర్పంచులను కార్యదర్శులను, ఎంపీటీసీలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు, వైస్ ఎంపీపీ కనకయ్య, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఎంపీఓ సుమన్, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉత్తమ పురస్కారాలు

తరిగొప్పుల : గ్రామపంచాయతీలో చేపడుతున్న పనులు, సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం వివిధ విభాగాలలో ఉత్తమ పురస్కారాలు అందజేసింది. గ్రామపంచాయతీలో చేపట్టిన పనులు సేవలపై ఆన్లైన్లో వివరాలు పంపించగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచయత్ సతత్ వికాస్ పేరిట అవార్డు లను, ఎత్రాలను పంపించింది. ఈ మేరకు శుక్రవారం సర్పంచులు, కార్యదర్శులు పురస్కారాలు అందుకున్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎంపీడీవో జయరామ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పురస్కారాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ జొన్నగొని హరిత, సుదర్శన్ గౌడ్ పాల్గొని పురస్కారాలు అందజేశారు. అనంతరం మహిళ సర్పంచ్‌లు ఎంపీపీ, వైస్ ఎంపీపీలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరి ప్రసాద్, ఎంపీటీసీ జూమ్ లాల్ నాయక్, పలుగ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శిలు పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతల అభినందన సభ

బయ్యారం : మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం దీన్ దయాళ్ ఉపాధ్యాయ వికాస్ పురస్కార గ్రహీతల అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో మండల స్థాయిలో 9 రకాల థీమ్‌లలో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు సాధించిన 7 గ్రామ పంచాయతీలు బాలాజీపేట, చర్లపల్లి, మిరియాలపెంట, గురిమెళ్ళ, సంతులాల్ పోడ్ తండా, జగ్గుతండా, కొత్తపేట సర్పంచులు, కార్యదర్శిలు, టీమ్ సభ్యులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలను మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిందు మాట్లాడుతూ అవార్డు అందుకున్న 7 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, సిబ్బందికి అభినందనలు తెలుపుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం సీఎం కేసిఆర్ అధికార వికేంద్రీకరణలో భాగంగా అనేక నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల స్థాయిలో బయ్యారంలోని అన్ని గ్రామ పంచాయతీలు అవార్డులకు అర్హత ఉన్నప్పటికీ కొన్ని పారామీటర్‌ల ద్వారా 7 గ్రామ పంచాయితీలు అవార్డులు సాధించాయని, దానికి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, అన్నిడిపార్ట్మెంట్‌ల సిబ్బంది చాలా శ్రమించారని ఆయా గ్రామాల టీమ్ లకు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ తాత గణేష్, సర్పంచ్ దనసరి కోటమ్మ, ఎంపిటిసి శైలజ ప్రభాకర్ రెడ్డి, మిరియాలపెంట ఎంపిటీసి సోమేష్, ఎంపిడివో బి.వి చలపతి రావు, తహసీల్దార్ రమేష్, ఐసిడిఎస్ సిడిపిఓ, పురస్కార గ్రహీత పంచాయితీల సర్పంచ్‌లు, మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, భారత్ రాష్ట్ర సమితి మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాంమూర్తి గౌడ్, అంగన్ వాడి సిబ్బంది, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

పాలకవర్గ సభ్యులకు ధన్యవాదాలు

బయ్యారం : దీన్ దయాళ్ ఉపాధ్యాయ వికాస్ పురస్కార గ్రహీతగా మండలంలోని బాలాజీపేట గ్రామపంచాయతీ ఎన్నిక అయినందుకు, అందుకు సహకరించిన అధికారులకు పాలకవర్గ సభ్యులకు సర్పంచ్ వాంకుడోత్ జగన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి ధారవత్ రాజ్ కుమార్, ఉప సర్పంచ్ తంగెళ్లపల్లి వీరభద్రం, ఏఎన్ఎంలకు, అంగన్వాడీ టీచర్లకు, ఐకేపీ వివోలకు, టీమ్ సభ్యులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలను చైర్ పర్సన్ అంగోత్ బిందు చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలో చేస్తున్న అభివృధి పనులను, సెక్రెటరీ, పాలకవర్గ కష్టాన్ని గుర్తించిన మండల ఎంపిడిఓ చలపతి రావు, ఎంపీఓ వెంకటరమణకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ అవార్డులు రావడానికి సహకరించిన పాలక వర్గానికి, కో -ఆప్షన్ సభ్యులకు, గ్రామ పంచాయతీ ప్రజలకు, పెద్దలకు, అన్ని శాఖల సిబ్బందికి, గ్రామ పంచాయతీ సిబ్బందికి, యూత్ సభ్యులకు పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాత గణేష్, బాలాజీపేట గ్రామ పంచాయతీ కో-ఆప్షన్ సభ్యులు బత్తినిరామ్మూర్తి గౌడ్ పాల్గొన్నారు.

ప్రగతి పథంలో గ్రామాలు : ఇర్రి రమణారెడ్డి

బచ్చన్నపేట : సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతితో గ్రామాలు అభివద్ధి చెందుతున్నాయని జిల్లా రైసా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓ వేడుక మందిరంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ పంచాయతీలకు ప్రతినెల నేరుగా నిధులు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘు రామకృష్ణ, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, ఎంపీటీసీ ఓల మండల అధ్యక్షుడు దూడలకనకయ్య, సర్పంచులు వడ్డేపల్లి మల్లారెడ్డి, న రెడ్ల బాల్రెడ్డి, కోనేటి స్వామి,పర్వతం మధు ప్రసాద్, మాసాపేట రవీందర్ రెడ్డి, మీస అయిలు మల్లు, బాలగోని పరశురాములు, మూసిని సునీత, మల్లవరం దివ్య, కీసర లక్ష్మి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం

గోవిందరావుపేట : మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్ లో శుక్రవారం మండల స్థాయి జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని 18 పంచాయతీలకు గాను 15 పంచాయతీలను మండల స్థాయి ఉత్తమ పంచాయతీలుగా ఎంపిక చేసి ఆయా పంచాయతీల సర్పంచులు మరియు కార్యదర్శులకు శాలువాలతో సన్మానించి మెమెంటో తోపాటు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఓ నాగ పద్మజ మాట్లాడుతూ ప్రభుత్వానికి సంబంధించిన అన్ని కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో వ్యవహరించి మండల ప్రతిష్టను జిల్లా స్థాయిలో గుర్తింపు వచ్చేలా పని చేశారని అన్నారు. మండలం నుండి సోమల గడ్డ కోటగడ్డ గోవిందరావుపేట పసర పంచాయతీలు జిల్లా స్థాయిలో ఎంపిక చేయబడ్డాయని వేదికపై ప్రకటించారు. సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు ఎంపీపీ తహసిల్దార్ అంతా సమన్వయంతో పనిచేయబట్టే విజయం సాధించామన్నారు. ఇది సమిష్టి విజయమని ఇకముందు కూడా ఇలాగే కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అధ్యక్షులు, ఎంపీడీవో జె.ప్రవీణ్ కుమార్, అల్లం రాజకుమార్ తహసిల్దార్,ఎంపీఓ సాజిదా బేగం, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

నేషనల్ పంచాయతీ అవార్డుల పంపిణీ

మంగపేట : మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులకు నేషనల్ పంచాయతీ అవార్డులను శుక్రవారం అందజేశారు. మండల ప్రత్యేక అధికారి తుల రవి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 9 థీమ్స్‌లలో ఆయా గ్రామపంచాయతీలలో ప్రతిభ కనబర్చిన 27 గ్రామపంచాయతీల కార్యదర్శులకు గ్రామ ప్రత్యేక అధికారులకు మొదటి, ద్వితీయ, తృతీయ అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీధర్, ఎంపీఓ పి.శ్రీనివాస్, సొసైటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం : మండలంలోని జాతీయ పంచాయతీ అవార్డులను ఎంపీపీ జనగం సమ్మక్క ఎంపీడీవో పని చంద్ర ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. గ్రామపంచాయతీలో పలు రకాల అంశాలపై గ్రామపంచాయతీలో ఉత్తమంగా సేవలు అందించినందుకు గాను జాతీయ గ్రామపంచాయతీ అవార్డులను ప్రధానం చేశారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, మండల ప్రత్యేక అధికారి వెంకయ్య, తహసీల్దార్ బైరి వీరస్వామి, ఎంపీటీసీ ఆలయం నర్సక్క, ఎంపీఓ రామకృష్ణ, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు

కొడకండ్ల : జాతీయ పంచాయతీ పురస్కారాల అవార్డుల ఎంపికలో భాగంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సురేంద్ర నాయక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పంచాయతీ వివిధ డెవలప్మెంట్ అంశాల్లో ప్రతిభను కనబరిచిన పంచాయితీలు రామవరం కొడకండ్ల నర్సింగాపురం ఏడునూతల, పాకాల రంగాపురం, లక్ష్మక్కపెల్లి, మొండ్రాయి, గుమ్ముల బండతండ గ్రామాల సర్పంచులకు ఉత్తమ అవార్డు పురస్కారాలను ఎంపీపీ ధారవజ్యోతి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని మీదా గ్రామపంచాయతీలు కూడా ప్రభుత్వం చేసే డెవలప్మెంట్ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ అభివృద్ధిలో ముందుండాలన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులను లైన్స్ డిపార్ట్మెంట్ మండల స్థాయి అధికారులను కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య వైస్ ఎంపీపీ వీరస్వామి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మధుసూదన్, ఎస్టీ సర్పంచుల పూర్వం అధ్యక్షుడు రాముల నాయక్, తహసిల్దార్ చంద్ర మోహన్ ఏపీవో కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో పల్లెలు సమగ్రాభివృద్ధి

మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే డా రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్ : కేసీఆర్ పాలనలో పల్లెలు సమగ్రాభివద్ధి చెందుతున్నాయని మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. మండలస్థాయి జాతీయ పంచాయతీ పురస్కారాలు ఎంపిపి బొమ్మిశెట్టి సరితా బాలరాజు అధ్యక్షతన ప్రదానోత్సవంలో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పల్లెల్లో అభివృద్ధి పట్టాలెక్కితేనే దేశం సుసంపన్నత సాధిస్తుందని ఉద్దేశ్యంతో గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సాధించడానికి, పల్లెప్రగతిపేరిట పల్లెల్లో మౌలిక వసతుల కల్పించడం జరిగిందన్నారు. 9అంశాలల్లో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు మండలస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి, ఎంపికైన పంచాయతీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులను అందించారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, కేశిరెడ్డి ప్రత్యూష మనోజ్ రెడ్డి, మారేపల్లి తిరుమల క్రిష్టా మోహన్ రెడ్డి, ఉద్దేమారి రాజ్ కుమార్, లోడెం రజిత రవీందర్, ఏ.రవీందర్, రుష్ణ నాయక్, కొంగరి రవి, రఘుపతి, ఎంపిటిసి మారేపల్లి లలితా శ్యాం రెడ్డి, ఎన్నకూస కుమార్, ఎంపీడీఓ వేణు గోపాల్ రెడ్డి, ఎంపీఓ, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సర్పంచ్‌కు సన్మానం

మహబూబాబాద్ : మహబూబాబాద్ మండల స్థాయిలో వివిధ కేటగిరీలలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైన లిఖ్యావత్ తండాలి (సింగారం) గ్రామ సర్పంచ్ బోడలక్ష్మణ్ నాయక్, గ్రామ కార్యదర్శి ఎస్.వీరన్నలను జడ్పీ సీఈవో రమాదేవి ఆధ్వర్యంలో సన్మానించారు. శుక్రవారం జడ్పీ కార్యాలయంలో సర్పంచ్ కార్యదర్శులను శాలువాతో సన్మానించి అవార్డు అందించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పీ సీఈవో రమాదేవి మాట్లాడారు. జిల్లా పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు కార్యదర్శులు చిత్తశుద్ధి అంకితభావంతో పని గ్రామ ప్రజల సౌకర్యాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భుక్య మౌనిక, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సిడిపిఓ డేబొర, వైస్ ఎంపీపీ హెల్ది మల్లయ్య, ఎంపీఓ హరిప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

గార్ల : గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ఎంపీపీ మూడ్ శివాజీ చౌహాన్ అన్నారు. 2021-22 సంవత్సరానికి గాను పంచాయతీల వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సర్పంచ్‌లు, కార్యదర్శులకుదీన్ దయాల్ ఉపాధ్యాయ్ మండల స్థాయి పురస్కారాలను ఎంపీపీ శివాజీ చౌహన్, ఎంపిడివో రవీందర్‌ల చేతుల మీదుగా స్థానిక ఎంపిడివో కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల వారిగా ముల్కనూరు 8, చిన్న కిష్టాపురం 6, బుద్ధారం 1,గార్ల 1 ,కోట్యా నాయక్ తండా 1, శేరిపురం 1, పెద్ద కిష్టాపురం 2, సీతంపేట 3, సత్యనారాయణపురం 3, రాంపురం 1, మొత్తం 10 గ్రామ పంచాయతీలకుగాను 27 పురస్కారాలను ఆయా గ్రామ పంచాయతీ అధికారులకు అందజేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయికి గార్ల, సీతంపేట గ్రామపంచాయతీలు ఎంపిక అయ్యాయని ఎంపిడివో రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన సర్పంచ్‌లు,కార్యదర్శులను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రజిని, సర్పంచ్‌లు అజ్మీరా బన్సీలాల్, వట్టం జానకిరాణి, గంగావత్ రుక్మిణి, భూక్య కమిలి, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మూడు అవార్డులను కైవసం చేసుకున్న జాకారం

ములుగు : ములుగు మండలంలోని జాకారం గ్రామ పంచాయతీ మూడు ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులను సొంతం చేసుకోగా జిల్లా అధికారులు శుక్రవారం సర్పంచ్ దాసరి రమేష్ పంచాయతీ కార్యదర్శి కొండూరి కిషోర్ కుమార్‌లను శాలువతో సత్కరించారు. ములుగు పట్టనంలోని బంజారాభవన్ లో ఎంపిడివో ఆధ్వర్యంలో ఏర్పాటు చెసిన కర్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ కు ఎంపిడివో ఇక్బాల్, తహసిల్దార్ సత్య నారాయణ స్వామి లు ఉత్తామ గ్రామపంచాయితీ సర్టిఫికెట్ లు అందజేసి శాలువాతో సత్కరించారు. ఉత్తమ ఆవార్డ్‌లుసోషల్ సెక్యూరిటీ గ్రామపంచాయతీ,హెల్త్ పంచాయితీ,వాటర్ సఫిసెంట్ గ్రామపంచాయతీ కింద మూడు ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులను అందించారు. ఈ ఉత్తమ అవార్డులు రావడానికి సహకరించిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు, కో ఆప్షన్ మెంబర్స్, గ్రామ ప్రజలకు సర్పంచ్ దాసరి రమేష్, కార్యదర్శి కిషోర్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

పంచాయతీలకు జాతీయ అవార్డుల పురస్కారం

వాజేడు : దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం, వాజేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. మండలంలోని 18 పంచాయతీలలో మండల స్థాయిలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన పంచాయతీలను ప్రథమ, ద్వితీయ, తృతీయ వారీగా ఎంపిక చేసి పంచాయతీల సర్పంచ్, ఉప సర్పంచ్,కార్యదర్శిలకు సన్మానాలు చేసి ప్రశంసా పత్రాలు అవార్డులను ఎంపీపీ శ్యామల శారద, ఎంపీడీఓ విజయ కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

13 పంచాయితీలకు సన్మానం :

ములుగు జెడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి

తాడ్వాయి : గ్రామపంచాయతీలో మౌలిక వసతుల కల్పన అభివృద్ధి మెరుగైన సేవలు సామాజిక భద్రత తదిత అంశాల్లో ప్రజలకు అందుతున్న సేవలను గుర్తించి పంచాయతీలకు ప్రోత్సహించేందుకు శుక్రవారం దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ పురస్కారం, మండల స్థాయి జాతీయ పంచాయతీ అవార్డుల ప్రభుత్వ కార్యక్రమం శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా స్థానిక ఎంపీపీ గొంది వాణిశ్రీ, అధ్యక్షతన ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి హాజరై 13 గ్రామ పంచాయతీలకు, సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు శాలువాలు కప్పి మెమొంటో సర్టిఫికెట్లు అందజేసి ఘనంగా సత్కరించి పురస్కారాలు ప్రధానం చేశారు. ఈసందర్భంగా జడ్పీ వైస్‌చైర్మన్ నాగజ్యోతి, ఎంపీపీ గొంది వాణిశ్రీలు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆయా పంచాయతీలో నిధుల వినియోగం, సామాజిక భద్రత, మహిళలు చిన్నారుల సేవలు, ఆర్థిక వృద్ధి ఆరోగ్యం తాగునీరు పారిశుధ్య పనులు, రికార్డుల నిర్వహణ పన్నుల వసూలు వంటి పలు అంశాల్లో చూపిన ప్రతిభ ఆధారంగా 13 గ్రామ పంచాయతీల సర్పంచులకు కార్యదర్శులకు పురస్కారాలు అందజేశామని తెలిపారు. గ్రామాల్లో సర్పంచులు కార్యదర్శులు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించి కృషి చేయాలని ఇంకా ఇలాంటి పథకాలు ఎన్నెన్నో పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి అప్పయ్య, సిడిపిఓ మల్లీశ్వరి, మెడికల్ ఆఫీసర్ రణధీర్ సెర్ప్ ఏపీఎం, సర్పంచులు కార్యదర్శులు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం


పాలకుర్తి : జాతీయస్థాయి దీన దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పథకంలో మండల స్థాయిలో ఉత్తమ పని తీరుతో పాటు ప్రతిభను కనబరిచిన 15 గ్రామపంచాయతీలు ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యాయని ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్ తెలిపారు. జాతీయస్థాయి పంచాయతీలుగా ఎంపికై అవార్డులు అందుకున్న గ్రామపంచాయతీ సర్పంచులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలను ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్యలు అవార్డులను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలను ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్ది రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు హద్దులు లేవని, అందమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి అవార్డులు అందుకునేందుకు మండలంలోని పాలకుర్తి, ముత్తారం, పెద్దతండ బి, చెన్నూరు గ్రామాలు ఎంపికయ్యాయని ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్ తెలిపారు. జిల్లాస్థాయిలో ఎంపికైన గ్రామపంచాయతీలకు నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యలు అవార్డులను ప్రధానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఇమ్మడి ప్రకాష్, మల్యాల సరిత పరుశరాములు, పోగు రాజేశ్వరి శ్రీనివాస్, జరుపుల మోజీ బాలు నాయక్, ముస్కు నిర్మల చంద్రబాబు, ముస్కు రజిత కరుణాకర్, మంద కొమురయ్య, పుష్కూరి పార్వతి రాజేశ్వరరావు, పుస్కూరి కళింగరావు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి ద్వార గ్రామాలు అభివృద్ధి : ఎమ్మెల్యే రాజయ్య

లింగాలఘనపురం : తెలంగాణ పల్లెలు అభివృద్ధిలో దేశానికే ఆదర్శం, పల్లె ప్రగతి ద్వారా గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోఎంపీడీఓ కార్యాలయం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల స్థాయి జాతీయ పంచాయతీ పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో తెలంగాణ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలోని మండల స్థాయి నేషనల్ పంచాయతీ పురస్కారాలకు ఎంపికైన గ్రామాలకు ప్రశంసపత్రాలు,మెమొంటోలు బహుకరించారు. ఈ సందర్భంగా మండల స్థాయి జాతీయ పంచాయతీ పురస్కారాలకు ఎంపికైన గ్రామాల సర్పంచులను, ఎంపీటీసీలను, పంచాయతీ కార్యదర్శులను, ఉపసర్పంచ్‌లను శాలువాతో సన్మానించి ప్రశంస పత్రాలను అందించి మెమోంటోస్ బహుకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థిక సంఘం నుంచి ఇచ్చేటటువంటి తలకు 1632 /- రూపాయలకు సమానంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర ఆర్థిక సంఘం నిధుల నుండి అంతే సమానంగా 1632/- రూపాయలను నేరుగా గ్రామపంచాయతీల ఖాతాలకు జమచేస్తూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. 9 అంశాల్లో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన గ్రామాలకు 9 విభాగాల వారిగా ఎంపికైన పంచాయతీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ గ్రామాలలో మొదటి పది గ్రామాలు తెలంగాణ రాష్ట్రం నుంచే ఉన్నాయి. రెండో పది గ్రామాలలో 9 గ్రామాలు సైతం తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలే ఉన్నాయి. అంటే మొత్తంగా మొదటి 20 స్వచ్ఛ గ్రామాలలో 19 గ్రామాలు తెలంగాణ రాష్ట్రంలోనే ఉండడం గ్రామాల అభివృద్ధికి చేస్తున్న కృషికి నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యద ర్శులు, ఉప సర్పంచులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు కలిసికట్టుగా పని చేయాలి : కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య





నవతెలంగాణ-ములుగు

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కలిసి కట్టుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు.శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి నిర్మూలనకు సంబంధించి ప్రదర్శన చిత్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ యస్.కష్ణ ఆదిత్య ప్రపంచ క్షయ వ్యాధిని ఉద్దేశించి మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలనకు వై ద్యశాఖ కృషి ఒక్కటే సరిపోదని స్వచ్ఛంద సంస్థలు ప్రజలు సంయుక్తంగా పోరాడినప్పుడే వ్యాధి నియంత్రణకు కృషి చేసినప్పుడే క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా చూడగలుగుతామన్నారు. ప్రచార కార్యక్రమాలపై ప్రధాన దృష్టి పెట్టాలన్నారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రతి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించాలన్నారు. టిబి నిర్ధారణ పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా లభిస్తాయని, టీబి నిర్ధారణ జరిగితే చికిత్స పూర్తయినంతవరకు 500 రూపాయలు పోషణ లభిస్తుందని తెలిపారు. 2025 నాటికి టీబిని అంతం చేయడానికి భారతదేశం కట్టుబడి ఉందనిఈలక్ష్యాన్ని సాధించడానికి తెలంగాణ రా ష్ట్రం కూడా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం మొదలగు లక్షణాలున్నవారు వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తే మడ పరీక్ష చేయించుకుని మందులు వాడాలని తద్వారా జబ్బు నయమవుతుందని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ టీబి గురించి అపోహలు, వాస్తవాల గురించి తెలిపారు. స్థానిక జిల్లా ఆసుపత్రి నుండి ములుగు బస్ స్టాండ్ వరకు క్షయ వ్యాధి అవగాహన కొరకు ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ద్వారా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జెడ్పి వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీలో క్షయ వ్యాధి అవగాహన స్లోగన్స్ ఇచ్చుకుంటూ ర్యాలీని నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ టిబి వ్యాధి గురించి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. క్షయ వ్యాధి అంతానికి అందరం కలిసి పని చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డెమో తిరుపతయ్య క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం సిబ్బంది డిపిపిఎం సమ్మయ్య, సూపర్వైజర్ సిబ్బంది, సిహెచ్ఓ దుర్గారావు, సంపత్ రావు, హెచ్ఇ సంపత్ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గార్ల : క్షయ వ్యాధి నిర్మూలనకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి తమ వంతు కృషి చేయాలని సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, వైద్య అధికారి అవినాష్ లు అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం నుండి పట్టణ పురవీధులలో వైద్య సిబ్బంది శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి అవినాష్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, కఫం, రాత్రి సమయంలో చెమటలు పట్టడం, జ్వరం,ఆకలి లేకపోవడం తదితర లక్షణాలు ఉంటే వెంటనే స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో పరీక్షలు నిర్వహించుకొని మందులు వాడాలని సూచించారు. టీబీ వ్యాధి వస్తే భయం వద్దని, వాతావరణంలో పెరిగిపోతున్న దుమ్ము, ధూళి, కాలుష్యం వల్ల సంభవించే క్షయ వ్యాధి నిర్మూలించి క్షయ రహిత సమాజంగా తీర్చి దిద్దడం మన అందరి బాధ్యత అంటూ నెహ్రూ సెంటర్‌లో మానవ హారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు హనుమంతరావు ,హెల్త్ సూపర్ వైజర్‌లు శ్రీహరి ,ఇస్మాయిల్, రాధాకష్ణ, బుజ్జమ్మ, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ప్రవీణ్ నాయక్

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జడ్పీపిఎస్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్ శుక్రవారం పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా సంస్థలో అనేక మార్పులు చేసి అందులో మధ్యాహ్న భోజనం సన్న బియ్యంతో అందించిన ఘనత కెసిఆర్ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి విద్యార్థులకు రెండు సార్లు స్నాక్స్ లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వం అని ప్రవీణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నాయకులు తరుణ్, శ్రీనివాస్, విజయ్, ఉపాధ్యాయులు సురేష్, నెహ్రూ, చరీ, నబీ, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సై కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి పోలీసు స్టేషన్ అడ్మిన్ ఎస్సై దేశిని విజయ్ కుమార్‌గౌడ్ కుటుంబాన్ని స్థానిక బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ శుక్రవారం జమ్మికుంటలోని సిరిసేడు గ్రామంలోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ముందుకు ఎస్సై తండ్రి చొక్కయ్య చిత్రపటానికి పూలమాల వేసి ని వాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ వీసం సురెందర్‌రెడ్డి, జాగృతి నియోజకవర్గఉపాధ్యక్షుడు ఆరెపల్లి శ్రావణ్, డివిజన్ యూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీకాంత్ గౌడ్, ఆకుల ప్రభాకర్ తదితరులున్నారు.

ఘనంగా కబడ్డీ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని భీమారం డీవీఆర్ గార్డెన్స్‌లో కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరి గడ్డం రమేష్ అధ్యక్షతన కబడ్డీ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కబడ్డీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల సారంగపాణి, కార్పొరేటర్ జక్కుల రజితవెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా సభ్యులు విక్టరీబాబు, కబడ్డీ జోనల్ చేర్మెన్ అటికం రవీందర్, ఎర్రగట్టు గుట్ట చేర్మెన్ చింతల లక్ష్మిన్, రాయకంటి సుధాకర్, సంగాల చిన్న, రాజయ్య, గోవర్ధన్, వెంకటస్వామి, బూర సురేందర్, యాకయ్య, త్యాగరాజ్, నమ్మిండ వీందర్, భరత్, శ్రీధర్, సురేష్, నాయకపు శ్రీను, నాతి సమ్మయ్య, నమ్మిండ అరుణ్, రామకష్ణ, రవి, ప్రభాకర్, రమేష్, భాస్కర్, రఘు, భగత్ తదితరులు పాల్గొన్నారు.

పఠనం వల్ల మేధాశక్తి పెరుగుతుంది


ప్రముఖ సైకాలజిస్ట్ రమాదేవి

నవతెలంగాణ-కాశిబుగ్గ

శ్లోకాల పఠనం వలన విద్యార్థులలో మేధాశక్తి పెరుగుతుందని ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేటర్ రమాదేవి అన్నారు. శుక్రవారం కాశిబుగ్గలోని స్టాండర్డ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శ్లోకాల పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రమాదేవి మాట్లాడుతూ శ్లోకాలు నేర్చుకోవడం ద్వారా బాల బాలికలలో మంచిభావన, సంస్కారం, మేధాశక్తి, ఉచ్ఛరణ పెరుగుతుందన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు సంస్కారం, భక్తి, పెద్దలయెడల గౌరవం పెంపొందించేందుకు కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర బాలిక కళాశాల బ్రహ్మదేవర శారద, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కష్టాకర్ రాజు, రజిత, మాధవి, భారతి, నవనీత, మంజుల, ప్రియాంక, రమేష్, స్పందన, రాణి, రాజేశ్వరి, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ఎజెండా

నవతెలంగాణ-హనుమకొండ



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ఎజెండగా తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దామెర బిక్షపతి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్రకార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో దామెర బిక్షపతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిరంతరం కషి చేస్తున్న సంఘం అని తెలిపారు ఆలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేశ్ మాట్లాడుతూ 317 జిఓ వలన అన్యాయం జరిగిన 13 జిల్లాల స్పోజ్ ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు జరిపించాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నూతనకంటి బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఈదునూరి మధుసూదన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కుందూరు విజయపాల్ రెడ్డి ,జిల్లా కోశాధికారి పల్లకొండ వీరాస్వామి ,రాష్ట్ర బాధ్యులు వెంకటేశ్వర్లు ,లకుపతి కొయ్యడ గుంశావాలి, ఉమ్మడి మహిళా బాధ్యులు దుగ్యాల సరస్వతి, దేవి బల్ల సతీష్ కీర్తి శ్రీనివాస్ రావు, వివిధ జిల్లా బాధ్యులు మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

పేదింటి కష్టం తెలిసిన సీఎం

నవతెలంగాణ-పరకాల



పేదింటి కష్టం తెలిసిన ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఉన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోని ఆత్మకూర్, గీసుకొండ ,దామెర ,సంగం, నడి కూడా ,పరకాల,, పర కాల మున్సిపాలిటీ లోని షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి 20 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ నిరుపేదల అభివద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నాడని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లతో ఆడపడుచులు ఆర్థికంగా బలపడడానికి అవకాశం ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివద్ధి చెందాలన్నారు .ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ,నాయకులు, కార్యకర్తలు ,లబ్ధిదారులు ,తదితరులు పాల్గొన్నారు.

పశువులకు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నార్లపూర్ గ్రామంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు పశువులన్నిటిని పశు వైద్యులచే పరీక్షలు చేపించి తగు చికిత్సలు చేపించుకోవాల్సిందిగా కోరారు. ఈ శిబిరంలో గర్భకోశ అలాగే ఎదకు రాని పశువులకు చికిత్స దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ ఎద్దులు, పశువులకు అవసరమైన చికిత్సలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 126 పశువులకు వివిధ రకాల చికిత్సలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శనిగరపు నీల సమ్మయ్య, ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు బిక్షపతి, పిఎసిఎస్ చైర్మన్ మాదారం నల్లెల లింగమూర్తి, మార్కెట్ కమిటీ సెక్రటరీ బి వెంకటేశ్వర్లు, పరకాల ఏడి డాక్టర్ రవికుమార్, నడికుడ పశువైద్యాధికారి డాక్టర్ బాలకష్ణ, చర్లపల్లి డాక్టర్ వినయ్, పశువైద్య సిబ్బంది కల్పన, రవీందర్ విమల, లాల్ సింగ్, గోపాలమిత్ర కుమార్ స్వామి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

సిద్దేశ్వర ఆలయంలో రచ్చ రవి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



ప్రముఖ వర్ధమాన హాస్య నటుడు రచ్చ రవి శుక్రవారం హనుమకొండ సిద్దేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రచ్చ రవి మాట్లాడుతూ ఇటీవల కాలంలో విడుదలైన బలగం సినిమా తనకు ఎంతోగుర్తింపు తెచ్చిందన్నారు. ఈ సినిమాలో మంచి పాత్రలో నటించే అవకాశం కల్పించిన నిర్మాత దిల్‌రాజు, దర్శకులు వేణుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బలగం సక్సెస్ తర్వాత మెగా హీరో రామ్ చరణ్, దర్శకులు ఎస్.శంకర్‌ల కాంబినేషన్‌లో త్వరలో రానున్న సినిమాలో అవకాశంతో పాటు బాలకష్ణ హీరోగా అనిల్‌రావిపూడి దర్శకత్వంలో నటించే అవకాశం దక్కిందన్నారు. దర్శకులు బోయపాటి శ్రీను, రామ్ హీరోగా తెర కెక్కనున్న చిత్రంలో తనకు నటించే అవకాశం దక్కిందన్నారు. నగరంతో తనకు అనుబంధం ఎక్కువని, తనఇష్ట దైవం భద్రకాళి అమ్మవారు, సిద్దేశ్వరస్వామి వారి ఆశీస్సులతో ఈ స్థానానికి చేరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లో రచయిత పటేల్, గ్రేటర్ 66వ డివిజన్ ఏఈ దొడ్డపాటి హరికుమార్, రచ్చ రవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణంపై పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ-ఆత్మకూర్

మా సొంత ఇంటి స్థలంను కబ్జా చేస్తు దౌర్జన్యంగా సిసి రోడ్డు పోస్తుంటే అడ్డుకున్న బాధితుల పై నీరుకుల్ల సర్పంచ్, మరికొందరు దాడి చేసారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం బాధితులు సిరిమిళ్ల జగ్గయ్య, స్వరూప తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామంలో రాత్రి 8 గంటల సమయంలో స్థానిక సర్పంచ్ తన కొంత మంది కలిసి వచ్చి సిసి రోడ్డు మా ఇంటి స్థలం నుండి వేస్తున్నారు. వద్దని అడ్డుకోవడంతో సర్పంచ్ బలరాం, అర్షం రాజ్‌కుమార్, అర్షంసునీల్,ఆర్షం కొమురయ్య,ఆర్షం ఆనందం, బొర్ర కరివెందర్‌తో పటు సర్పంచ్ నీళ్ల డ్రాబులను పగులకొట్టి దాడి చేయడంతో సొమ్మసిల్లి పడిపోయామని అన్నారు. పోలీస్ లకు తమ గోడును వెళ్లబోసుకున్నారు.వారి దౌర్జన్యంను కనురాలచూసైనా మాకు న్యాయం చేయాలనీ పోలీస్‌లను బాధితులు సిరిముల్లా జెగ్గయ్య స్వరూప లు వేడుకున్నా రు.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకం

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆరోగ్యవంతమైన సామాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ అన్నారు. మండల కేంద్రం జడ్పీఎస్ఎస్, యూపీఎస్ మసీదుస్కూల్, హరిజనవాడ ప్రభుత్వ పాఠశాలల్లో స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల ద్వారా కిశోర బాలికలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు దోహదపడేవిధంగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ అవుతున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ హెచ ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు అనితారాణి, ఉమ, ఉమామహేశ్వ రి, శీలం కమల, రజనీ, విజయలక్ష్మి, విమల, స్వాతి, స్వర్ణలత, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

పరిహారం రాదాయే... ఇల్లేమో లేదాయే !?

- ఆపన్న హస్తం అందించి ఆదుకోవాలని బాధితుల వేడుకోలు
- డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని వినతి




నవతెలంగాణ-ఖానాపురం

ప్రతి సంవత్సరం అకాల, వడగండ్ల వర్షాల వలన మండలంలో ఎంతోమంది ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులై రోడ్డున పడిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబాలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. వర్షప్రభావం వలన నిరాశ్రయులైన బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే వడగండ్ల వానకి వేల ఎకరాలు నష్ట పోయిన రైతులను ఇటీవల సీఎం కేసీఆర్ దుగ్గొండి మండలం అటవీ రంగాపురం లో పర్యటించి రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందని ధైర్యం చెప్పి నష్టపరిహారం కింద ఎకరాకు పదివేల రూపాయలు ప్రకటించిన విషయం విధితమే. అదే తరహాలో వడగళ్ల వాన ప్రభావంతో మండలంలోని పలు గ్రా మాలలో కూలిపోయిన ఇండ్లకు నష్టపరిహారం చెల్లించి బాధితులను ఆదుకోవాలని బాధితులు కోరుకుంటున్నారు. గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలు, వరదల బీభత్స వానికి మండ లంలో సుమారుగా 500పై చిలుకు ఇల్లునేలమట్టమయ్యా యి. మండల కేంద్రంలోని అశోక్‌నగర్ గ్రామపంచాయతీ పరిధిలో నేలమట్టమైన ఇం డ్లను జిల్లా అధికారుల బృందం పర్యటించి పరిశీలించారు. అకాల వర్షంబారిన పడి నిరాశ్రయులైన బాధితుల వివరాలను గ్రామ పం చాయతీ సిబ్బంది సేకరించి ఉన్నతాధికారులకు చేర వేశారు. అనంతరం బాధితులు ప్రభుత్వం నుండి ఎంతో కొంత సహాయం వస్తుందని, వచ్చిన సహా యంతో తాత్కాలిక నివాస ఏర్పాట్లు చేసుకోవచ్చని ఎదురుచూసి, నేటికీ రాకపోవడంతో నామమాత్రంగా గుడిసెలు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తూ ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రతి సంవత్సరం అకాలవర్షాల కారణంగా ఎన్నో కుటుంబాలు నిరాశ్రయులుగా మారుతున్నా రు.

గత వారంలో కురిసిన వడగళ్ల వానకు మండలంలో ఎందరో బాధితులు నిరాశ్రయులుగా మారారు. అధికారుల, ప్రజా ప్రతినిధుల ఆదేశాలతో మండలంలో రెవెన్యూ శాఖ వారు ప్రాథమిక సర్వే నిర్వహించారు. సర్వేలో మొత్తంగా 226 ఇళ్లు పాక్షికంగా నెలకూలాయని గుర్తించారు. మండలంలోని రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహశీల్దార్ సృజన్‌ని వివరాలు అడగగా కలెక్టర్ ఆదేశానుసారంగా ప్రాథమిక సర్వే చేస్తున్నామని ప్రకృతి విపత్తులకు ఎఫ్ఆర్ నెంబర్ 27 ప్రకారం బిల్లు క్లెయిమ్ చేసుకోవచ్చని తెలిపారు.


బాధిత కుటుంబాలు ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని, అకాల వర్షం వలన నిరాశ్రయులైన కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకంలో నివాసాలు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు.

ఇల్లు మంజూరుచేయాలి : బండోజు బుచ్చమ్మ, అశోక్ నగర్



పోయిన యేట వర్షాలు బాగా పడి నాకున్న పెంకుటిల్లు కూలిపోయింది. అధికారులు అందరూ వచ్చి చూశారు. దిక్కు లేని నాకు నా కొడుకు గుడిసె దిక్కు అయింది. ప్రభుత్వం నా దీన పరిస్థితి అర్థం చేసుకొని గూడు కల్పించాలని వేడుకుంటున్నాను.

వడగళ్లతో నిరాశ్రయుడిగా మారాను : తూనం నాగరాజు ఖానాపురం



నూతనంగా రేకులతో ఇంటి నిర్మాణం చేసుకున్నారు గతవారం వచ్చిన వడగళ్ల వానకు రేకులు మొత్తం రాళ్ల తాకిడితో పగిలిపోయి నిరాశ్రమంగా మారాను. ఉండడానికి నివాసం కల్పించి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరుకుంటున్నాను.

ఆర్ఎస్‌సీలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హన్మకొండ


తెలంగాణ రాష్ట్ర శాస్త్రసాంకేతిక మండలి (టియస్‌కాస్ట్)చే నిర్వహించ పడుతున్న హంటర్ రోడ్‌ని రీజనల్ సైన్స్ సెంటర్ ఆధ్వర్యంలో లో ని ర్వహించబడుతున్న జాతీయ గణితశాస్త్ర వేడుకల్లో భాగంగా శుక్రవారం హనుమ కొండ జిల్లాలోని తరా లపల్లి, కడిపికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల లోని విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమ తులు అందజేయడం జరిగింది. తరాలపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరైన రీజనల్ సైన్స్ అధికారి వి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ తెలం గాణలోనే ఏకైక రీజనల్ సైన్స్ సెంటర్, వరంగల్ పే రు గాంచినదని దాదాపు 69సైన్స్ ప్రయోగాలు ప్రద ర్శించ బడుతున్నాయని తెలియ చేస్తూ నిత్య జీవితంలో గణిత శాస్త్రానికి చాలా ప్రాధాన్యత ఉందని ప్రతి ఒక్కరూ గణితంలో ప్రావీణ్యత సంపాదించాలని కోరారు.కడిపికొండ ఉన్నత పాటశాల ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా సైన్స్ అధికారి శ్రీ ఎస్. శ్రీనివాస స్వామి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నిత్య జీవితం లో గణితం యొక్క ప్రాధాన్యత ను వివరించారు. ప్రతి ఒక్కరూ శకుంతలా దేవి జీవితాన్ని ఆదర్శం గా తీసుకొని గణితం పై మక్కువ పెంచుకోవాలని సూచించారు. తదుపరి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.



ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.అరుణ శ్రీ. చి మనోజ్ కుమార్, ఫీల్డ్ కోఆర్డినేటర్ కుంబల రాజయ్య,ప్రాజెక్ట్ అసోసియేట్ అభినవ్ కాంబ్లీ ఉపాధ్యాయులు బి వి రాజగోపాల్, వి.హేమ. బి సుమలత, టి ప్రభాకర్.ఎ సురేందర్, పి.అన్నపూర్ణ, ఎస్.కవిత, ఎస్.విజయ సునీత, కె. నర్సింహ రెడ్డి, కె. సదానందం, ఎ. రాజశ్రీ, అఫ్జల్ తరన్నం, బి. ఆది లక్ష్మి, రుద్రమదేవి, శ్వేత, శారద మొదలగు వారు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే పరిపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-శాయంపేట





చిరుధాన్యాలతో పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, మంజుల అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశా ల, పత్తిపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చిరుధాన్యాల ఉపయోగం పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిరుధాన్యాలు వినియోగించడం వల్ల కలిగే ఉపయోగాలు, ఆరోగ్య లాభాల గురించి వివరించారు.అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వరరావు, రవీందర్, అంగన్వాడీ టీచర్లు జ్యోత్స్న, రత్నమాల, శ్వేత అరుణ, పుష్ప, పద్మ, విజయ పాల్గొన్నారు. సాధోనిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ టీచర్‌రాణి పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ పోడమేకల మమత సంపత్ పాల్గొని చిరుధాన్యాల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి సాంబశివ పాల్గొన్నారు.

మట్టెవాడ : అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని జిల్లా అంగన్వాడి సూపర్వైజర్ వెంకటేశ్వరి అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారుల సూచన మేరకు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తూర్పు నియోజకవర్గం దేశయి పేటలో అంగన్వాడి సెంటర్లో నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ 2023 ను ఐక్యరాజ్యసమితి చిరుధాన్యాల ఏడాదిగా ప్రకటించిన నేపథ్యంలో పోషక ఆహార విలువలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్యం కోసం పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మణ్ నాయక్, అంగన్వాడీ టీచర్లు, భాగ్యలక్ష్మి,పర్వీన్, ఆశవర్కర్లు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాజీపేట : పోషణ పక్షంలో చిరుధాన్యాలు కీలకమని ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత అన్నారు. ఐసిడిఎస్ హనుమకొండ ప్రాజెక్టు పరిధిలోని వడ్డేపల్లి సెక్టర్ 61వ డివిజన్ ఆర్ఇసి నాణ్య తండా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈజీ రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కవిత మాటాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే చిరుధాన్యాలను ఆహారంలో తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమాలో పాఠశాల ఉపాధ్యాయులు జయసుధ, పరమేశ్వర్,పద్మప్రియ,సుమలత,విజయక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ సరస్వతీ, సునీత,కవిత,అన్నపూర్ణ, వనజ,హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : ఉడుత గూడెం అంగన్ వాడి కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈనెల 20వ తేదీ నుండి ఏప్రిల్ మూడవ తేదీ వరకు నిర్వహించే పోషణ పక్షోత్సవాలలో భాగంగా కొండ్రెడ్డి ప్రణీత అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో ఉడుత గూడెం ప్రాథమిక పాఠశాలలో చిరుధాన్యాలు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చుంచు కాల లింగారావు, సీనియర్ ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవి, అంగన్వాడి బరిగల రాధిక, వార్డు మెంబర్ సిహెచ్ మమత, జ్యోత ,యాకాంత ,ప్రియాంక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే అరూరి



ఉత్తమ గ్రామ పంచాయితీలకు జాతీయ అవార్డులు

సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలను సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-వర్ధన్నపేట

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నా యని బీ ఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట, పర్వతగిరి, హాసన్ పర్తి, ఐనవోలు మండలాల గ్రామ పంచాయతీలకు గురువారం వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ రోడ్డులోని కళ్యాణ లక్ష్మి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన జాతీయ గ్రామ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ గ్రామపంచాయితీల సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో 3జాతీయ స్థాయి అవార్డులు, 108 రాష్ట్ర స్థాయి అవార్డులు రావడం చాలాసంతోషంగా, గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రతిపల్లె మౌలిక వసతులు సమకూర్చుకొని, ఆదర్శంగా నిలవడమే కాదు జాతీయస్థాయి అవార్డులకు ఎంపికయ్యే స్థాయికి చేరుకోవడం సీఎం కేసీఆర్ పరిపాలనా దక్షతకు నిదర్శనమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పారావు, జెడ్పీటిసి మార్గం బిక్షపతి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

నవతెలంగాణ-వర్ధన్నపేట



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాజ్యాంగబద్ధమైన సంస్థలను తమఆధీనంలోఉంచుకొని రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. గురువారం సూరత్ కోర్టు రాహుల్ గాంధీ పై ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రపూరిత తీర్పుకు వ్యతిరేకంగా ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడయాత్ర తో దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీకి వస్తున్న అభిమానాన్ని చూసి ఓర్వలేక కేసుల పేరుతో వంచించాలని చూస్తుందని అన్నారు. గతంలో సోనియాగాంధీపై ఈడి కేసు ఇప్పుడు రాహుల్ గాంధీ పై అనార్హత వెయిట్ వేయడం కోసం మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వానికి భవిష్యత్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

లిక్కర్ దందాలు , లీకేజీలతో పాలన సాగిస్తున్నాయి : జక్కి శ్రీకాంత్

వర్ధన్నపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గుంతలపై కేసులు పెడుతూ సిబిఐ ఈడి ఐటి పాలనను దుర్వినియోగం చేస్తూ పాలన సాగిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లిక్కర్ దందాలతో, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలతో పాలన సాగించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని దుర్వినియోగం చేసి అసమార్థ పాలన సాగిస్తున్నాయని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మహమ్మద్ అప్సర్, కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, మండల నాయకులు దుబ్బ యాకయ్య, గుంటి కుమారస్వామి, సట్ల సదానందం గౌడ్, మైదం బుచ్చిమల్లు, వర్ధన్నపేట టౌన్ నాయకులు కొండేటిబాలకృష్ణ, నానునాయక్, కీమ నాయక్ , లచ్చిరామ్ నాయక్, బెజ్జం పాపారావు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సింగపురం ఏలియాస్, గుగులోత్ కిషన్, దాడి రమేష్, మల్లెపాక ఇదయ్య, మహమ్మద్ అబిబ్, రమేష్ , సురేష్ ,అఖిల్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఆత్మకూర్

నూతనముగా నిర్మించిన దేవాలయంలో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవ వేడుకలు వేదపండితుల వేద మంత్రోత్సవంతో కనుల పండుగగా నిర్వహించారు. శుక్రవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయం పక్కనే నూతనంగా నిర్మించిన దేవాలయంలో వేద పండితులు ఆరుట్ల కేశవా మూర్తి పర్యవేక్షణలో హైదరాబాద్ కు చెందిన వేద పండితుల బందం ఉదయం సుదర్శన యాగం,సీతారాములకు పంచ అమతలతో అభిషేకాలునిర్వహించిన అనంతరం వేద పండితులు వేద మంత్రాలతో ప్రతిష్టపాన చేసారు. ధ్వజస్తంభాన్ని విశేష పూజలు నిర్వహించి ప్రతిష్టాపన చేశారు. ఈ వేడుకల్లో బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ పెసారు విజయ్ చందర్ రెడ్డి, సర్పంచ్ బీరం శ్రీలత, బీరం సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ బీరం రాజినికర్ రెడ్డి,ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం,మాజీ సర్పంచ్ జనగాం సాంబయ్య,మాజీ వైస్ ఎంపీపీ జనగాం శ్రీలత రాజు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రైతులకు అండగా ప్రభుత్వం : డీపీఎం

నవతెలంగాణ-చెన్నారావుపేట



వడగండ్ల వర్షం కారణంగా పంటలు నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కందగట్ల సరిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ చిర్రసజన ఆధ్వర్యంలో నిర్వహించిన అక్షయ రైతు ఉత్పత్తిదారుల సమావేశానికి సరిత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం పర్యటనలో బాధిత రైతులకు నష్టపరిహారం వెంటనే అమలు అయ్యే విధంగా చూస్తామని, ఎకరాకు 10,000 చొప్పున ప్రకటించారన్నారు.రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులందరికీ తెలియజేస్తూ వ్యవసాయ శాఖ అధికారులకు పూర్తి సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా కోరారు.అక్షయ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కోసం ప్రణాళికలు చేపట్టాలని, తెలియజేశారు. రైతు ఉత్పత్తులను నేరుగా మార్కెట్ చేయకుండా ప్రాసెస్ చేస్తూ, ప్యాకింగ్ ద్వారా చేసే కార్యక్రమాలకు 35 శాతం సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని, దీనికి సంబంధించి పూర్తి సహాయ సహకారాలు సిబ్బంది చేస్తారని, రైతులు, సభ్యులు లబ్ది పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ఎపీఎం ముక్కెర ఈశ్వర్,నెక్కొండ ఏపిఎం శ్రీనివాస్ మహిళా రైతులు, డైరెక్టర్లు, తిరుమల, అనిత, చిన్ని, స్వర్ణ,రెండు మండలాల సిబ్బంది సీసీ లు కట్టయ్య మాణిక్యం మంజుల సుజాత వెంకటేశ్వర్లు రవి, రజిత, ఉమా, మొదలగువారు పాల్గొన్నారు.

పర్వతగిరి తైబజార్ వేలం ఖరారు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోనిగ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీఓ పాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం పర్వతగిరి తైబజార్ వేలం పాట రూ.7,03,116 లకు ఖరారు అయింది. మొదటగా వేలం పాటలో 4 గురు వేలం పాట దారులు పాల్గొన్నారు. ఇందుకుగాను బహిరంగ వేలం ద్వారా 6 లక్షలకు వర్థినేని దేవందర్ రావు పాడగా ఇతర వేలం పాట దారులు ఎవరు ముందుకురాక పోవడం తో సీల్డ్ కవర్‌లో 7 లక్షల 3 వేల నూట పదహారు రూపాయలకు స్తానికుడైన ఆదొండ బిక్షపతి దక్కించుకున్నారు.ఈ క్రమంలో వేలం పాటను బిక్షపతి ఖరారు చేసినట్లు ఎంపీఓ శ్రీనివాస్ తెలిపారు. గత సంవత్సరం రూ.6.01,116లకు ఖరారు కాగా ఈ సంవత్సరం వేలం పాట తక్కువగా ఉండటం వల్ల సీల్డ్ కవర్ వేలంపాటను ఖరారు చేసినట్లుగా చెప్పారు.గ్రామపంచాయతీ నిబంధనల మేరకు అంగడి ద్వారా వసూలు చేసుకోవాలని ఎంపీఓ తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ చింతపట్ల మాలతి, ఎంపిటిసిలు మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర, పంచాయతీ కార్యదర్శి రఘు,వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.


పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు

నవతెలంగాణ-వేలేరు

మండలములోని జెడ్పిహెచెస్ వేలేరు, పీచర, మల్లికుదుర్ల, కేజీబీవీ పాఠశాలల్లో ఆయా గ్రామాల అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చిరుధాన్యాల ప్రాముఖ్యతపై క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగ కుమారి,దుర్గా భవాని, శ్రవంతి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి,ఏఎస్ఐ భీం రెడ్డి, గ్రామాల అంగన్వాడి టీచర్లు రమాదేవి, కవిత, రాధ, సాంబలక్ష్మి, పద్మ, జ్యోతిలక్ష్మి, రేణుక, జ్యోతి, వనిత, అరుణ, సదాలక్ష్మి, రమాదేవి ఆశాలు, పోలీస్ సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి : కేవీపిఎస్

నవతెలంగాణ-పర్వతగిరి



వికారాబాద్ జిల్లా కేరెల్లి లో దళితులను గుడిలోకి రాకుండా అడ్డుకొని,కులం పేరుతో దూషించిన కేరెల్లి గ్రామ సర్పంచ్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని కేవీపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పోడేటి దయాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో శుక్రవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలోనిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేరెల్లి గ్రామంలో దళితులను గుడిలోకి రాకుండా అవమానపరిచిన సర్పంచ్ నీ వెంటనే భర్త ఆఫ్ చేసి చట్టపరంగా చర్య తీసుకోవాలని, అతని పైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దళితులకు క్షమాపణ చెప్పాలని కోరారు. అంతేకాకుండా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్ర భుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం ఏకాం బరం, పసునూరి మహేందర్, ఆబర్ల రాజు, కొండేటి వెంకటేష్, ఒగ్గు శివ తదితరులు పాల్గొన్నారు.

ఈ కుబేర్‌లోని పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘం యూ ఎస్ పి సి భాద్యులు కోరారు. యూఎస్‌పిసి బాధ్యులు శుక్రవారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో వారు మాట్లాడుతూ ఎయిడెడ్ ఉపాధ్యాయుల వేతనాలు ,జిపిఎఫ్ బకాయిలు, పిఆర్సి ఏరియర్స్ ,ఇంకా అనేక పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని యూ ఎస్ పి సి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయ ఉపాధ్యాయుని మిత్రులందరికీ ధన్యవాదాలని మును ముందు కూడా ఇదే ఉద్యమ స్ఫూర్తిని కనపరచాలని టి పి టి ఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ కోరుకుంటూ వున్నదని అన్నారు.

బాధితురాలికి చెక్కు అందజేత

నవతెలంగాణ-హసన్‌పర్తి

బైరాన్‌పల్లి గ్రామంలో అనారోగ్య సమస్యతో బాధపడుతున్న తాళ్ల రజితకి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసిని స్థానిక సర్పంచ్ కుందూరు సాంబరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రేణికుంట్ల సునీతరాజు, ఎంపీటీసీ జట్టి మంజులకుమారస్వామి, ఉప సర్పంచ్ లోకలబోయిన సురేందర్, వార్డు సభ్యులు జట్టి ప్రశాంత్. పీఏసీఎస్ వైస్ చైర్మన్ జయశంకర్, కేయూ టీఆర్ఎస్వీ ఇంచార్జి జట్టి రాజేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మధుకర్, శివకుమార్, నర్రా కొమురయ్య, జట్టి కుమార్, కోళ్ల నాగరాజులు పాల్గొన్నారు.





మడిపల్లికి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని మడిపల్లి గ్రామ పంచాయతీ ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. ఈ సందర్భంగా సర్పంచ్ చిర్ర సుమలత విజయ్‌కుమార్ శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామక్రిష్ణ, ఎంపీవో రవిబాబు, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా దామెర పాఠశాల వార్షికోత్సవం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

దామెర ప్రాథమికపాఠశాలలో శుక్రవారం వార్షికోత్సవం హెచ్‌ఎం బొల్లం సాల్మన్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఈసరి రవిందర్ హాజరై జ్యోతిప్రజ్వలం చేశారు. అనంత రం ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తారని, ప్రతి యొక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని సూచించారు. విద్యార్థులు చేసిన నత్యాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్, వి.రామాంజనేయులు, ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ సాతూరి కష్ణయ్య, గడ్డం కుమారస్వామి, మాజీ చైర్మన్ పైన్ల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు నష్ట పరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్



టిఎస్పిఎస్సి ప్రశ్న పత్రల లీకేజి కారకులను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగిస్తూ పరీక్ష రాసిన ప్రతి నిరుద్యోగికి లక్ష రూపాయల పరిహారం చెల్లించాలని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పెసరు విజయ్‌చందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ పెసారు విజయ్ చందర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులు ఉద్యోగాలు లేక తొమ్మిది సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతూ అప్పులు చేసి కోచింగ్ సెంటర్లో డబ్బులు కట్టి ఎంతో కష్టపడి చదివి పరీక్షలు రాస్తే బిఆర్‌ఎస్ ప్రభుత్వం స్వార్థం కోసం పేపర్ లీకేజీ చేసారని అన్నారు. సహకరించిన ఉద్యోగులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేసారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేవరకు ప్రభుత్వాన్ని ఒదిలి పెట్టమని అన్నారు.ఆర్థికంగా నష్ట పోయిన నిరుద్యోగులందరికి వెంటనే లక్ష రూపాయలు పరిహారం అందించి ఉచితంగా ప్రభుత్వమే కోచింగ్ ఇప్పించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకుంటే నిధులు,నియామకాలు మనకు వస్తాయని సకలజనుల సమ్మెతో వందలాది మంది యువకుల ప్రాణ త్యాగ ఫలితమే ప్రత్యేక రాష్ట్రము వచ్చిందని అన్నారు. కెసిఆర్ కుటుంబం రాజభోగాలు అనుభవిస్తున్నారని అన్నారు.

ఖబర్దార్ మంత్రి కెటిఆర్ : కన్నెబోయిన రాజయ్య యాదవ్

నోరు ఉంది కదా అని స్థాయిని మరిచి రాష్ట్ర ప్రధాన మంత్రిని నరేంద్ర మోదీని విమర్శిస్తే గుణపాఠం చెప్తామని బీజేపీ రాష్ట్ర నాయకులు కన్నెబోయిన రాజయ్య యాదవ్,కేటీఆర్‌ను ఘాటుగా హెచ్చరించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో నీవు ఎక్కడున్నావ్ .. నీకుటుంబ పాత్ర ఎంత అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలందరూ ఉద్యమం చేస్తే వచ్చిన తెలంగాణాలో దోచుకుంటూ రాజభోగాలు అనుభవిస్తూన్నా కేటీఆర్ కుటుంబానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఉద్యమకారులకు అన్యాయం చేస్తూన్నా మీ కుటుంబానికి వారి ఉసురు తాకి పోతుందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్కు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్,రాష్ట్ర నాయకులు కన్నెబోయిన రాజయ్య యాదవ్, దేవునూరి మేఘనాద్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్,దామెరా సర్పంచ్ గురిజాల శ్రీ రాం రెడ్డి,రాదారపు శివకుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు కొండి జితెందర్ రెడ్డి ,ఆర్ పి జయంత్ లాల్ , జిల్లా కార్యదర్శులు, మొలుగూరి శ్రీనివాస్, పగడాల రాజు కుమార్, పరకాల నియోజక వర్గ కో- కన్వీనర్ మాదరపు రతన్ , ఆత్మకూరు మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం,దామెర మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, పుట్ట రవిందర్,గీసుకొండ మండల అధ్యక్షులు జాన్ విక్రమ్,15 వ డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేష్, ఎదులాపురం శ్రావణ్ కుమార్,ఓబిసి జిల్లా కార్యదర్శి సముద్రాల రవి,బుచ్చిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి,వెల్దే అయోధ్య,బయ్య పైడి, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై అనర్హత వేటు మోడీ దురహంకారం

భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలో నేడు చీకటిరోజు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నర్సంపేట



రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం ప్రధాని నరేంద్రమోదీ దురంహంకారానికి, నియంతత్వానికి పరాకాష్ట అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వ రద్దు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వినీయోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంట్ ను సైతం తమ హేయమైన చర్యల కోసం మోదీ ప్రభుత్వం వినియోగించుకోవడం గర్హనీయమన్నారు. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ విలు వలకు చేటుకాలం దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ పాలన ఎమ ర్జెన్సీని మించిపోతున్నదనీ ప్రతిపక్ష నాయకులను వేధించడమే పరిపాటిగా మారి పోయిందన్నారు. నేరస్థులు, దగాకోరుల కోసం ప్రతిపక్ష నాయకులపై అనర్హత వేటు వేసి మోదీ పతనాన్ని కొని తెచ్చుకుంటున్నాడని విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం కోసం బీజేపీ ప్రభుత్వ దుశ్చర్యను ప్రజాస్వామ్య వాదులందరూ ముక్తకంఠంతో ఖండించి బీజేపీ దుర్మార్గ విధానాలను ప్రతిఘటించాలని కోరారు.

ముస్లింలకు ఎమ్మెల్యే రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-పరకాల



నియోజకవర్గంలోని ముస్లింసోదరులకు రంజాన్ నెల ప్రారంభం కావడంతో శుక్రవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి నియోజకవర్గ అభివద్ధికి, రాష్ట్ర అభివద్ధి ముందడుగు ల ఉండాలని ప్రార్థన చేయాలని మతపెద్దలను తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ముస్లిం సంప్రదాయబద్ధంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పై షీ టీమ్ అవగాహనాసదస్సు



నవతెలంగాణ-చెన్నారావుపేట

మహిళల పై జరిగే నేరాలు, అఘాయిత్యాలు నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ ఇన్స్పెక్టర్ సంజీవరావు అన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం జయముఖి ఇంజనీరింగ్ కాలేజీలో ప్రిన్సిపాల్ జానకి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై షి టీం అవగాహన సదస్సుకు ఆయన పాల్గొని మాట్లాడుతూ దాదాపు500మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు విద్యార్థులు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

విద్యార్థులు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని, మా షీటీమ్ మొబైల్ నంబర్స్ సిపి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్. ఐ. వాట్సాప్ నెంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి మరియు చట్టరీత్యా చర్య తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడుతల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులతో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు.

ప్రిన్సిపాల్ జానకి మాట్లాడుతూ, నేటి కాలంలో అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రయాణాలు చేసేటప్పుడు అపరిచిత వ్యక్తులతో ఎలాంటి విషయాలను, ఫోన్ నంబర్లను, ఫోటోలను షేర్ చేసుకోవద్దని, సోషల్ మీడియాలో పరిచయమైన వారితో ఎలాంటి వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకోవద్దని, ప్రేమ పేరుతో వాళ్ళు చెప్పే మాటలను నమ్మి తల్లిదండ్రులకు తెలుపకుండా తెలియని ప్రదేశాలకు వెళ్లకూడదని అన్నారు.

ఈ కార్యక్రమంలో షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ స్వాతి, విద్యాసాగర్ మరియు వేణుగోపాల్ రెడ్డి ర్రాంరెడ్డి, కానిస్టేబుల్ వంశీకష్ణ , పూర్ణ కాలేజీ మేనేజ్మెంట్ శంకర్ రెడ్డి, తదితరులు హాజరైనారు.

ప్రణాళికబద్ధంగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



నవతెలంగాణ-సుబేదారి

ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందు కు ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76,118 ప్రభుత్వ జీ.ఓ. ల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, పోడుభూములు, తెలంగాణకు హరితహారం, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ఇంటర్, పదవతరగతి పరీక్షలు, ఐడిఓసిపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమా వేశం నిర్వహించి సమీక్షించారు. కంటి వెలుగు అంశం పై రాష్ట్ర సీఎస్ శాంతి కు మారి సమీక్షిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 86.5 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి 14.23 లక్షల రీడింగ్ కళ్ళద్దాలను పంపిణీ చేశామని, 10.37 ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను ఆర్డర్ చేయగా, జిల్లాలకు 5 లక్షలకు పైగా ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు చేరాయని సీఎస్ తెలిపారు. జిల్లాలకు చేరిన ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాలను త్వరితగతిన లబ్ధిదారులకు వారి ఇంటి వద్ద అందించే విధంగా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎస్ సూచించారు.

మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళ కేంద్రాలపై ప్రజలలో మరింత విస్తత ప్రచారం కల్పించాలని, రిఫరల్ ఆసుపత్రిలో అవసరమైన వసతులు కల్పిస్తున్నామని, మహిళలకు పూర్తి చికిత్స ప్రాధాన్యతతో ఉచితంగా అందిస్తామని అన్నారు.

భూముల క్రమబద్ధీకరణ అంశానికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల సంఖ్య 58, 59, 76, 118 లకు సంబంధించి పురోగతి పై సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వు 58 సంబంధించి పెండింగ్ పట్టాలను మార్చి చివరి నాటికి పంపిణీ పూర్తి చేయాలని, ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 కు సంబంధించి క్రమబద్ధికరణ రుసుము వసూలు చేసి పట్టాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు 76 కు సంబంధించి పెండింగ్ లో ఉన్న రుసుంను వసూలు చేసి పట్టాల పంపిణీ మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని సీఎస్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఇంటి పట్టాల పంపిణీ కోసం సేకరించిన 1039 ఎకరాల భూమి ఖాళీగా ఉన్నాయని, వీటి ల్యాండ్ స్కెచ్ ఇంటి పట్టాల వారిగా సరిహద్దులతో వివరాలు, ఇంటి నిర్మాణానికి అనుకూలత వంటి అంశాల పై నివేదిక అందించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల కేటాయింపులో పురోగతి ఉందని సీఎస్ అభినందించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 22322 ఇండ్ల లబ్దిదారుల ఎంపిక చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేశామని, మరో 9411 డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ఏప్రిల్ మొదటి వారం నాటికి పూర్తి చేయాలని అన్నారు. పోడు భూముల పట్టాల పంపిణీ త్వరలో ప్రారంభం అవుతుందని పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సీఎస్ సూచించారు. అగ్ని ప్రమాధాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సీఎస్ తెలిపారు. రానున్న వేసవి దృష్ట్యా జిల్లాలో సైతం అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రారంభించుకున్న సమీకత కలెక్టరేట్ లలో జిల్లాలలో మార్చి చివరినాటికి ప్రైవేట్ బిల్డింగ్ లో ప్రభుత్వ కార్యాలయాలు ఖాళీ చేసి షిఫ్ట్ కావాలని, తదుపరి రెంటల్ బడ్జెట్ ఉండదని సీఎస్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వైకుంఠ దామం నిర్మాణం పూర్తి చేసామని వాటిని వినియోగంలోకి తీసుకోని రావాలని, వైకుంఠదామాలో విద్యుత్ సౌకర్యం, నీటి సరఫరా సౌకర్యం కల్పన పనులు నెల రోజుల్లో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. జిల్లాలకు నిర్దేశించిన బృహత్ పల్లె ప్రకృతివనాల, పల్లె ప్రకతి వనాల లక్ష్యాలు పూర్తి చేయాలని, రానున్న వేసవి దష్ట్యా మొక్కల సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సీఎస్ అన్నారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల్లో వచ్చిన ఆడిట్ అభ్యంతరాల పరిష్కారం జరిగేలా కషి చేయాలని అన్నారు. జిల్లాలకు నిర్దేశించిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు త్వరితగతిన ఏర్పాటు చేయాలని అన్నారు. ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 13 వరకు నిర్వహించు 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రశ్న పత్రాల రవాణా, వాటి స్టోరెజ్, పరీక్షా కేంద్రాల్లో వసతుల కల్పన మొదలగు ఏర్పాట్లు కలెక్టర్ పర్యవేక్షించాలని తెలిపారు.

తెలంగాణకు హరితహారం క్రింద వచ్చే వేసవి కాలంలో మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే వర్షాకాలంలో మొక్కలు నాటే స్థలాలను గుర్తించాలని తెలిపారు. వచ్చే సీజన్ లో నాటే మొక్కలు స్థానికంగా నర్సరీ నుంచి సిద్ధం చేసుకోవాలని, రాబోయే 3 నెలలు మొక్కల సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సీఎస్ అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ కంటి వెలుగు క్యాంపులను ప్రతీ రోజు సందర్శిస్తున్నానని తెలిపారు .ప్రిస్క్రిప్షన్ అద్దాలు రాగానే త్వరగా సంభందిత వ్యక్తులకు చేరేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఆరోగ్య మహిళ క్లినిక్ లను మూడింటిని సందర్శించడం జరిగిందిఅని అన్నారు. ప్రతి మంగళవారం ఎక్కువ మంది మహిళలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఐ కే పి,మెప్మా వారి సమన్వయంతో ఆరోగ్య మహిళ క్లినిక్ సేవలను అందరికీ తెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు , ఆరోగ్య మహిళ కింద అందించే సేవల పై విస్తత ప్రచారం కల్పింస్తున్నామని అన్నారు . రెండు పడక గధుల ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా పూర్తి చేశామని, సదరు లబ్ధిదారుల జాబితా ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నాం అని అన్నారు.జిల్లాలో పెండింగ్ లో ఉన్న వైకుంఠ దామం లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ వాసు చంద్ర, పరకాల ఆర్డిఓ రాములు, డిఎంహెచ్వో సాంబశివరావు, డీఎఫ్ఓ వసంత, డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్, డిటిడిఓ ప్రేమకళా రెడ్డి, ఫారెస్ట్, మునిసిపల్, రెవెన్యూ ఫైర్,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పనిచేసిన వారికే గుర్తింపు : జెడ్పీ ఛైర్‌పర్సన్



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట సెంట్రల్ లైటింగ్‌కు రూ.25 లక్షల జెడ్పీ నిధులు

గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన వారికే తగిన గుర్తింపు లభిస్తుందని వరంగల్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని సురేఖ మండల సమాఖ్య కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం దీన దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ వికాస్ పురస్కార్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్ పర్సన్ జ్యోతి పాల్గొని మాట్లాడారు. గ్రామాల అభివద్ధికి సీఎం కేసీఆర్ కోట్లాది నిధులు విడుదల చేస్తున్నారన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న పనులలో 9 అంశాలపై ఆన్లైన్ ద్వారా గ్రామాల అభివద్ధి చేసిన గ్రామపంచాయతీలను ఎంపిక చేసి మండల స్థాయిలో జాతీయ పంచాయతీ పురస్కారాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపిక కావడానికి కషిచేసిన సర్పంచ్లను, పంచాయతీ కార్యదర్శులను అభినందించారు. వారిని శాలువాతో, మెమెంటో తో సత్కరించారు. పురస్కారం అందుకోవడంతో మరింత బాధ్యత పెరుగుతుందని అన్నారు. మిగిలిన గ్రామపంచాయతీలు కూడా పురస్కారాలు పొందిన గ్రామ పంచాయతీలకు దీటుగా పనిచేసే మరల పురస్కారానికి ఎంపిక కావాలని సూచించారు. గ్రామ అభివద్ధిలో సమన్వయంతో పనిచేసి ముందుకు పోవాలని అన్నారు.

శాయంపేట నుండి మాందారి పేట వరకు నిర్మించిన డబల్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్కు జెడ్పీ నిధుల నుండి 25 లక్షల నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే తో మాట్లాడి సిడిఎఫ్ నిధులు కూడా కేటాయిస్తానని తెలిపారు. శాయంపేట నుండి ఆత్మకూరు వరకు చేపడుతున్న రోడ్డు పనులలో విద్యుత్ స్తంభాలు షిఫ్టింగ్ చేయడానికి సిఎండి ప్రభాకర్ రావు తో మాట్లాడానని, అతి త్వరలో పనులు ప్రారంభమవుతాయని, విద్యుత్ స్తంభాలు షిఫ్టింగ్ కాగానే రోడ్డు పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చెరువులను దోచుకున్న ఎమ్మెల్యే చల్లా : మొలుగూరి

మొరాన్ని అమ్ముకుంటూ కోట్లాది రూపాయల దోపిడీ

పరకాల నియోజకవర్గానికి పట్టినశని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్



కాకతీయుల కాలంలో రైతులకు ఉపయోగపడేవిదంగా నిర్మించిన చెరువులను అధికార అహకారంతో నియోజక వర్గంలోని చెరువులను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దోచుకుంటూ కోట్లాది రూపాయలకు పడగలెత్తారని బీజేపీ మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆరోపించారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతు పరకాల నియోజకవర్గంలో గత సంవత్సరంలో పంటలు దెబ్బతిన్న వాటిని పరిశీలించి నష్టపోయిన రైతులను ఆర్థిక సహాయం అందిస్తామని హామీలిచ్చి సంవత్సరం గడిచిన కూడా పంట నష్ట పరిహారం ఇప్పించలేదు..ఈ సంవత్సరం కూడా ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. నష్ట పోయిన రైతులకు ఎకరానికి 50వేల నుండి లక్ష రూపాయల వరకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి ప్రభుత్వ భూములు, చెరువులు దోచుకోవడంతో పటు బినామీ పేర్లతో నాసిరకం పనులు చేస్తూ భారీగా బిల్లులు తీసుకోవడం తప్ప రైతులను ఆదుకోవడం తెలువదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి తీరని అన్యాయం చేసిందని ఫసల్ భీమాపథకం ను అమలు చేసిఉంటే నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40 వేలనుండి రూ.1లక్ష పరిహారం అందేదనిఅన్నారు. ఎకరానికి రూ.10వేలు ప్రకటించి అందులో రూ.7500లు కేంద్ర ప్రభుత్వ నిధుల నుండే ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుండి కేవలం 2,500 వందలు రైతులకు ఇచ్చి మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని కెసిఆర్ కుటుంబం అయితే పరకాల నియోజకవర్గానికి పట్టిన శని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అని త్వరలోనే రాష్ట్రానికి నియోజకవర్గానికి పట్టిన శని నుండి విముక్తి కలిగిస్తామని అన్నారు. నియోజికవర్గ అభివద్ది అంటే తహసీల్దార్లు ఇవ్వాల్సిన కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫౌండ్,చెక్కులు కాదని ప్రజల అవసరాలకు ఉపయోగపడే పనులు చేయాలనీ సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో రోడ్లు నిర్మాణ పనుల్లో కూడా నాసిరకం పనులు చేస్తూ భారీగా బిల్లులు స్వాహా చేస్తున్న ఘనత ఎమ్మెల్యే చల్లా కె దక్కుతుందని అన్నారు. ఈ సమావేశంలో పరకాల నియోజక వర్గ కన్వీనర్ ముల్కు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్,రాష్ట్ర నాయకులు కన్నెబోయిన రాజయ్య యాదవ్, దేవునూరి మేఘనాద్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్,దామెర సర్పంచ్ గురిజాల శ్రీ రాం రెడ్డి ,ఆర్ పి జయంత్ లాల్ , జిల్లా కార్యదర్శులు, మొలుగూరి శ్రీనివాస్, పగడాల రాజు కుమార్, ఆత్మకూరు మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ఎదులాపురం శ్రావణ్ కుమార్,ఓబిసి జిల్లా కార్యదర్శి సముద్రాల రవి,బుచ్చిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి,వెల్దే అయోధ్య,బయ్య పైడి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

కాంగ్రెస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి : జంగా రాఘవరెడ్డి



నవతెలంగాణ-కాజీపేట

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తున్నారని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభివద్ధికి ఆమడకు దూరంలో ఉందని, మాజీ డిసిసిబి చైర్మన్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు 62వ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రమరవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సోమిడి శ్రీరాధాకష్ణ దేవాలయం నుండి 62వ డివిజన్లో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరై డివిజన్లో పాద యాత్ర చేసి డివిజన్ ప్రజలకు రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాన్ని తెలుపుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక పాలన గురించి వివరించి కర పత్రాలను ఇంటి ఇంటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని, పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కారిస్తామని, కరోనా కష్టకాలంలో పేద ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వకపోతే ధర్నా చేయడమే కాకుండా, ఫాతిమా బ్రిడ్జి సమాంతర బ్రిడ్జి కొరకు ధర్నా చేయడంతో కాంగ్రెస్ నాయకుల పై అక్రమ కేసులు పెట్టడంతో నేటికీ కోర్టులో చోటు తిరుగుతున్నామని అక్రమ కేసులకు భయపడేది లేదని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు.

స్థానిక శాసనసభ్యులు ఎన్నికల వాగ్దానాల లో అధికారంలోకి రాగానే పేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చి కనీసం కట్టిన ఇండ్లను, దళితులకు దళిత బంధు ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి పేద ప్రజలకు ఇండ్లు, తొమ్మిది రకాల సరుకులతో రేషన్ అందించడం జరిగిందని, పశ్చిమ నియోజకవర్గ ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాజీపేట ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని, బస్టాండ్, పార్క్, జూనియర్ కాలేజ్ ఏర్పాటు నేటికి జరగలేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ జక్కుల రమారవీందర్ యాదవ్, కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి, సీనియర్ నాయకులు చంద్రయ్య, గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గణేష్, కాంటెస్ట్ కార్పోరేటర్లు విజయ్,మండల సమ్మయ్య వస్కుల శంకర్, బైరి వరలక్ష్మి లింగమూర్తి, డివిజన్ ప్రెసిడెంట్ ఎండి మహమూద్, మహేందర్ రెడ్డి, ఆకారపు శివాజీ, బస్కే రవి, ప్రదీప్, బస్కే ప్రణయ్, అనిత రెడ్డి, మద్యల శోభ తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద భూమిలో ఎవరి జోక్యం అవసరం లేదు

అసైన్డ్ భూమి సర్వే తర్వాతే హక్కుదారులకు న్యాయం : ఆదేశాలు జారీ చేసిన ఆర్‌డీవో వాసుచంద్ర



నవతెలంగాణ-హసన్‌పర్తి

వివాదాస్పద భూమిలో ఇరుపక్షాలు ఎవరి జోక్యం అవసరం లేదని అసైన్డ్ భూమిలో సర్వే చేసి హద్దులు నిర్ణయించిన తరువాతే హక్కుదారులకు న్యాయం చేస్తానమని ఆర్‌డీవో వాసుచంద్ర అన్నారు. మండలంలోని దేవన్నపేట రెవెన్యూ శివారు సుబ్బయ్యపల్లి సర్వే నెంబర్ 190లో గల 13-26 ఎకరాల అసైన్డ్ భూమిని ఆయన ఆర్‌ఐ ప్రణయ్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 190 సర్వే నెంబర్‌లో గల భూమిని మొత్తం సర్వేచేసి హద్దులు నిర్ణహించేవరకు అసైన్డ్ భూమిలో ఎలాంటి నిర్మాణం చేయరాదని, ఎవరి దగ్గరైనా ఆధారాలున్నట్లైతే కలెక్టర్ కార్యాలయంలో దవపత్రాలతో హాజరుకావాలని ఆదేశించారు. అర్హులైన అసైన్డ్‌దారులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డీబీఆర్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ మాట్లాడుతూ అసైన్డ్ భూమికి హద్దులు నిర్ణహించి, భూ బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. హసన్‌పర్తి మండలంలోని దేవన్నపేట (సుబ్బాయపల్లి) గ్రామంలో సర్వే నెంబర్ 190లో గత కాంగ్రెస్ ప్రభుత్వం దళిత నిరుపేద కుటుంబాలకు 13-26 ఎకరాల భూమిని ప్రభుత్వం అసైన్డ్ చేసిందన్నారు. అమాయక దళిత కుటుంబాలకు మాయమాటలు చెప్పి ఆ భూమిని కాజేయాలని, భూములను అమ్మినట్టు నకిలీ పత్రాలను సష్టించుకోని,వ్యవసాయ సాగుభూమిని ప్లాట్లుగా మార్చి కోట్ల రూపాయలను గడిస్తున్న రియల్ మాఫియాపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ దారుల భూములను కాపాడాలని 190 సర్వే నెంబర్లో ఉన్న అసైన్డ్ భూమిని అర్హులైన లబ్ధిదారులకు చెందేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డీవోను కోరారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో వెంట అసైన్డ్ భూ బాధితులు సందేల రత్నం, నందిపాక భాస్కర్, మేకల భాగ్య, జన్ను పరంజ్యోతి, పాలేపాక ఆశోక్, నందిపాక ఇస్తారి, సందెల మార్త, తిక్క రాధ, సందెల పౌలు, శ్రీనివాస్, తిక్క ప్రవీణ్, సురేష్, సందెల అయిలమ్మ, సందెల కొమురమ్మ, నందిపాక రాధ, మరియమ్మ, నిర్మల, కట్టయ్య, బిక్షపతి, రత్నాకర్, ఎంకవ్వ, అనిల్, కష్ణ, హరీష్, బాబు, దేవిక, శ్యామల, రజిత, బాగ్య, సారంగపాణి, స్వామి, రేణ, తదితరులున్నారు.

ముక్తీశ్వరస్వామి హుండీ లెక్కింపు

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మహాజీవపూర్ మండలంలోనికాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం హుండీ ఆదాయం శుక్రవారం లెక్కింపుగా 23,20,217లు వచ్చినట్లు ఈవో మహేష్ తెలిపారు. ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, దేవాదాయ శాఖ పర్యవేక్షకురాలు కవిత ఆధ్వర్యంలో హుండీలను లెక్కించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేన్నపురెడ్డివసంత ధర్మకర్తలు, అడవ సమ్మయ్య కామీడీ రాంరెడ్డి, కుంభం పద్మ శ్యాంసుందర్ దేవుడా, కలికోట దేవేందర్, ఎస్.రాజయ్య, స్వచ్ఛంద సేవా సమితి ప్రతినిధులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

రాజీనామాను ఆమోదించ లేదు

నవతెలంగాణ-గణపురం

ఆర్‌ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ తన పదవికి రాజీనామా చేసిన దాన్ని ఆమోదించలేదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నేతి రాజేశ్వరరావు తెలిపారు. శుక్రవారం హనుమకొండ లో జరిగిన ఆర్‌ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షిక మహోత్సవ మహాసభకు హాజరైన రాజేశ్వరరావు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు సిహెచ్ లక్ష్మీనారాయణ తన జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన చేశాడన్నారు. ఆ రాజీనామాను రాష్ట్ర కమిటీ ఆమోదించలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంతోష్, కర్రు సంపత్, హనుమంతరావు, రవీంద్రాచారి, వెంకటేశ్వరరావు, దొంతుమనోహర్, రాజమౌళి. మల్లేశం. వెంకటనారాయణ, వంగ కుమారస్వామి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట

నవతెలంగాణ-గూడూరు

ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సంతోషంగా ఉంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆ ఆంజనేయస్వామిని వేడుకున్నట్లు మహబూబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని భూపతిపేట గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ముక్క లక్ష్మణరావు, వెంకటకృష్ణారెడ్డి, సురేందర్, అశోక్, కటార్ సింగ్, కుమారస్వామి, మన్మోహన్ రెడ్డి, రహీం, సంపత్ రావు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

రంజాన్ మాసం ప్రారంభం అయిన సందర్భంగా శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని 22వ వార్డులో గల ముస్లిం కబరస్తాన్, ఈద్గాలను సందర్శించి వాటిలో పరిశుభ్రత పనులు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామారెడ్డి కమీషనర్ లక్ష్మీప్రసన్న అధికారులను ఆదేశించారు. రంజాన్‌పండుగ సందర్భంగా ముస్లింల ప్రార్థనలు నిర్వహించుటకు తగు ఏర్పాట్లను చేయాలన్నారు. అనంతరం హిందూ స్మశాన వాటికలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సీపీఐ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి, కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, ఏఈ సురేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, మైనార్టీ నాయకులు ఇబ్రహీం, పెరుగు కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అంధత్వ నివారణకు కంటి వెలుగు

నవతెలంగాణ-పెద్దవంగర

అంధత్వ నివారణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'కంటి వెలుగు' పథకం దోహదపడుతుందని జడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పడమటి తండాలో ఏర్పాటుచేసిన 'కంటి వెలుగు' శిబిరాన్ని సర్పంచ్ ధరావత్ రాజేందర్ నాయక్, ఎంపీటీసీ సభ్యురాలు బానోత్ విజయ సోమన్నతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ శిబిరానికి వచ్చిన ప్రతీ ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించాలని, అవసరం ఉన్నవారికి కంటి అద్దాలు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినోద గణేష్, వైద్యులు హరికృష్ణ, నరేష్, ఆనంద్, ఏఎన్ఎంలు మేరీ, గీత, పంచాయతీ కార్యదర్శి పావని, ఆశా వర్కర్లు సుజాత, జ్యోతి, నాయకులు రామకోటి, బుజ్జమ్మ, అంజయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రవీందర్ పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధిలోని రంగీ తండాకు చెందిన శతాధిక వద్ధురాలు జాటోత రంగమ్మ (102) ఇటీవల వయోభారంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ ఫోరం జిల్లా కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్ బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.ఆయన వెంట జాటోత్ బిచ్య, కిష్టు, రాజు, బోజ్య, దామెదర్, సుధాకర్, సురేందర్, రవి తదితరులు ఉన్నారు.

3న మండల సర్వసాధారణ సమావేశం

నవతెలంగాణ-గార్ల

ఏప్రిల్ 3వ తేదీన స్ధానిక ఎంపిడివో కార్యాలయంలో మండల సర్వస్వభ్య సమావేశాన్ని ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపిడివో రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అధికారులు తమ ప్రగతి నివేదికలను కంప్యూటరికరించి నాలుగు రోజులు ముందుగానే ఎంపిడివో కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమయపాలన పాటించి సర్వ సభ్య సమావేశానికి హాజరు కావాలని కోరారు.

పిల్లల,గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో అడిషనల్ సిడిపిఓ ఇందిర అధ్యక్షతన పోషణ పట్వాడా, గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య సర్పంచ్ అంజలి ఐలయ్యతో కలిసి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చిన్న పిల్లల, గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పోషణ పట్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని దీనిని పేద మధ్యతరగతి ప్రజలు అందరూ తప్పకుండా వినియోగించుకుని ఆరోగ్య సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త పడాలని కోరారు. మడిపల్లి గ్రామంలో అంగన్వాడీ సెంటర్లను ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని ఉప సర్పంచ్ నలుగూరి సోమలింగం కోరగా ఎంపీపీ స్పందించి మరో అంగన్వాడి సెంటర్ కూడా మడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని, అంగన్వాడీలో భోజనం చేసే అప్పుడు గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వారు కూర్చోవడానికి 40 కుర్చీలు తన స్వంత ఖర్చులతో ఇప్పిస్తానని తెలిపారు. అడిషనల్ సిడిపిఓ ఇందిరా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మార్చి 1వ తారీకు నుండి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళ, శిశు మాసోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, చిన్నపిల్లల తల్లిదండ్రులకు, గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యకరంగా ఉండటానికి ఆహార నియమాలు కచ్చితంగా పాటించాలన్నారు.అనంతరం పిల్లల తల్లిదండ్రులకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార ప్యాకెట్లను పంపిణీ చేసి గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మడిపల్లిలోని అంగన్వాడి సెంటరుకు కేతిరెడ్డి నరసింహారెడ్డి వేయింగ్ మిషన్ బహూకరించారు. అనంతరం ఎంపీపీ చిన్న అంజయ్య, సర్పంచ్ అంజలి ఉపసర్పంచ్ నలుగురి సోమలింగం మరియు అడిషనల్ సిడిపిఓ ఇందిరలను అంగన్వాడీలు, ఏఎన్ఎంలు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గౌసియా, బిఆర్ఎస్ నాయకులు ఐలయ్య, అంగన్వాడీలు సుజాత, అరుణ, ఉదయశ్రీ, చంద్రకళ, సీత, ఏఎన్ఎంలు శారద సుభాషిని ఆశలు, అంగన్వాడీ హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తుల అభ్యున్నతికి ప్రభుత్వం చేయూత





నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలోని కులవత్తుల అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం చేయూత నందిస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. శుక్రవారం పెద్దవంగర, చిన్నవంగర ఎక్స్‌రోడ్డు సమీపంలో నిర్వహించిన తెలంగాణ వడ్డెర సంఘం జెండా ఆవిష్కరణకు వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా కులవృత్తులను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా కులవృత్తుల వారికి కమ్యూనిటీ హాల్ నిర్మాణాలతో పాటుగా, కుల ఆరాధ్య దేవతల ఆలయాలకు నిధులుమంజూరు చేస్తున్నారనిపేర్కొన్నారు. కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి యాదగిరిరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ ముజీబ్, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, నాయకులు జలగం శేఖర్, కొరిపల్లి రైతు కోఆర్డినేటర్ బొమ్మిడి కృష్ణా రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బండారి వెంకన్న, పోచంపల్లి ఉప సర్పంచ్ బానోత్ శేఖర్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దంతలపెల్లి ఉపేందర్, పాలకేంద్రం చైర్మన్ రసాల సమ్మయ్య, వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివరాత్రి బిక్షం, పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు పల్లపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శివరాత్రి ఉప్పలయ్య, మండల అధ్యక్షుడు దండుగుల ఎల్లయ్య,ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, ఓర్సు విష్ణు, శివరాత్రి యాకయ్య, ఆలకుంట్ల ఐలమల్లు, ఓర్సు ఎల్లయ్య, ఓర్సు సందీప్, శివరాత్రి సంపత్, దండుగుల శ్రీకాంత్, శివరాత్రి విష్ణు, దండుగుల బిక్షపతి, యాదగిరి, సమ్మయ్య, మైసయ్య పాల్గొన్నారు.

వడ్డెర సంఘం జెండా ఆవిష్కరణ

నర్మెట్ట : వడ్డెర సంఘం కులస్థులు కష్ట జీవులు అని ఎంపీపీ గోవర్ధన్ అన్నారు. శుక్రవారం నర్మెటలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షుడు అధ్యక్షులు శివరాత్రి ఐలు మల్లయ్య సారథ్యంలో వడ్డెర కులస్తులందరినీ బీసీ ఏ నుండి ఎస్సీ జాబితాలోకి ఎస్టీ జాబితాలోకి చేర్చాలని వడ్డెర సంఘం మండల అధ్యక్షులు శివరాత్రి మహేష్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి శ్రీనివాస్ నాయక్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్, సర్పంచ్ కమలాకర్ రెడ్డి, పొన్నం బాలకృష్ణలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

పెన్షన్ సౌకర్యం కల్పించాలి : భారతి

నవతెలంగాణ-కొత్తగూడ



అంగన్వాడీ టీచర్స్, సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని బిఆర్‌టియు అనుబంధం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి అన్నారు. శుక్రవారం కొత్తగూడ మండలంలో పర్యటించిన మంత్రి సత్యవతి రాథోడ్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ అంగన్వాడి టీచర్లకు, సిబ్బందికి ఒక ప్రత్యేక పద్దు ఏర్పాటు చేసి ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలు వచ్చేటట్లు కషి చేయాలని, పెండింగ్‌లో ఉన్న మూడు నెలల ఏరియర్స్‌తో పాటు పెండింగ్ బిల్స్ అన్ని చెల్లించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారం కోసం సంబంధిత కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గొర్రె రాధ, బత్తిని శిరీష, మండల అధ్యక్షులు రాజ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సోమలక్ష్మి, శోభ, పద్మలక్ష్మి, లలిత, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



అడవుల ఆవశ్యకత దర్శిని

నవతెలంగాణ-నర్మెట్ట

అటవీశాఖ జనగామ రేంజ్ ఆధ్వర్యంలో వనదర్శిని కార్యక్రమంలో భాగంగా నర్మెట్ట మండలం మచ్చుపహాడ్ గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ విద్యార్థులను మచ్చుపాడు రిజర్వ్ ఫారెస్ట్‌లో అడవుల ఆవశ్యకత, మొక్కల పెంపకం, పర్యావరణం గురించి అటవీశాఖ అధికారులు విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించి విజేతలకి బహుమతులు అందజేశారు. అనంతరం భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో అడవి రేంజ్ అధికారి ఆర్. కొండల్ రెడ్డి డిప్యూటీ రేంజ్ అధికారి సయ్యద్ ఇజాజ్ అహ్మద్, సెక్షన్ ఆఫీసర్లు జి. శోభారాణి ఏ. రమేష్, బీట్ ఆఫీసర్లు డి. రమేష్ నాయక్ శాలిని ధర్మరాజు, హెడ్మాస్టర్ చంద్ర భాను ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రపంచ జలదినోత్సవ ర్యాలీ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని హరిపిరాల గ్రామంలో శుక్రవారం కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ జలదినోత్సవం సందర్భంగా ర్యాలీతో పాటు గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ ప్రజలు నీటిని వృథా చేయకుండా కాపాడుకొని భవిష్యత్ తరాలకు ఆదర్శం నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాజు, కార్యదర్శి దేవయ్య, ఇన్చార్జి హెచ్ఎం సుధాకరచారి, కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ఆర్ఎం శ్రీనివాస్, నాగరాజు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అంధత్వానికి దూరంగా ఉండాలని జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు శుక్రవారం మండలంలోని వెల్లికట్టే గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ పోసాని పుష్పలీలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంకుష్, కార్యదర్శి రమేష్, ఉపసర్పంచ్ దీకొండ యాకన్న, వార్డు సభ్యులు బందు శంకర్, నాయకులు పోసాని రాములు, వడ్లకొండ వెంకట సాయిలు, దీకొండ బాలకృష్ణ, కొమ్ము రాములు, ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-వెంకటాపూర్

ఆయుర్వేద న్యూట్రిషన్ కిట్స్‌తో కిశోర బాలికలకు జ్ఞాపక శక్తితో పాటు రోగ నిరోధక శక్తి అమితంగా పెరుగుతుందని మండల స్పెషల్ ఆఫీసర్ పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని జవహర్‌నగర్ కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో 10వతరగతి విద్యార్థినులకు ఆయుర్వేద న్యూట్రిషన్ కిట్లను సర్పంచ్ శనిగరపు రమ, ఎంపీపీ బుర్ర రజిత శుక్ర వారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మహబూబ్ పాషా, ఫార్మసిస్టు ఉష పాల్గొన్నారు.

సారస అధ్యక్షులుగా రాంబాబు

నవతెలంగాణ-తొర్రూరు



రచయితలు సమాజ వికాసానికి కృషి చేయాలని సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సతీష్ రెడ్డి తెలిపారు. తెలంగాణ సామాజిక రచయితల సంఘ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా తొర్రూరు మండల కేంద్రానికి చెందిన రచయిత, కవి ఇమ్మడి రాంబాబును ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడీ సతీష్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు నోముల శ్రీనివాస్ రెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డికి,శ్రీనివాస్‌రెడ్డికి తనను రెండోసారి అధ్యక్షులుగా నియమిం చినందుకు రాంబాబు ధన్యవాదాలు తెలిపారు.

మంత్రిని సన్మానించిన సెర్ప్ ఉద్యోగులు



నవతెలంగాణ-తొర్రూరు

సెర్ప్‌ఉద్యోగులకు పేస్కేల్ వర్తింపజేస్తూ జీవో నెంబర్ 11 విడుదల చేసిన సందర్భంగా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో స్థానిక సిబ్బంది మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును శుక్రవారం ఘనంగా సన్మానించారు. ప్రభుత్వానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అల్లి సుధాకర్, ఏపిఎం ఈ.వరదయ్య, సీసీలు వెంకటయ్య, సాయమల్లు, పద్మావతి, ఉషారాణి, రేణుక, ఉమారాణి, బేతమల్ల సుధాకర్, లలిత, అండమ్మ పాల్గొన్నారు.

పెండింగ్ ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

నవతెలంగాణ-దంతాలపల్లి

భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ సిఐటియు అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో తహసిల్దార్ శివానికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు వెంకన్న, సిపిఎం నాయకులు గునిగంటి మోహన్ మాట్లాడుతూ ప్రతి భవన నిర్మాణ కార్మికునికి బైకు, పెండింగ్ ఎక్స్‌గ్రేషియా కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, గుగ్గిళ్ళ వీరభద్ర చారి, వెంకన్న, వీరభద్రయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, యాకన్న, సోమన్న పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి : రజాక్

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో ఉన్న హీమోఫిలియా బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ములుగు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్‌ను హీమోఫిలియా హైదరాబాదు సొసైటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రజాక్ శుక్రవారం కలిసి కోరారు. హీమోఫిలియా వైద్యం అతి ఖరీదైనతో కూడుకున్నదని,బాధితులు ఆర్థికంగా మానసికంగా కుంగిపోతున్నారని సూపరింటెండెంట్‌కు సమర్పించిన వినతిపత్రంలో తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ ప్రత్రేక నిధులు కేటాయించి జిల్లా అసుపత్రులకు కావాల్సిన ఫ్యాక్టర్ ఇంజెక్షన్‌లను ఉచితంగా పంపిణీ చేస్తుందని, ములుగులో 33 మందికి పైగా హీమోఫిలియాతో బాధపడుతున్నట్లు సూపరింటెండెంట్‌కు వివరించారు.

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి









నవతెలంగాణ-పరకాల

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక భారత రాష్ట్ర సమితి హయాంలోనే అభివద్ధి పరుగులు తీస్తుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉత్తమ గ్రామ పంచాయతీల అవార్డుల సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పంచాయతీ పురస్కారాల 2023 అవార్డుల ప్రధానంలో నియోజకవర్గంలో 74 గ్రామపంచాయతీలకు వివిధ తీమ్స్‌లలో వచ్చిన 164 బహుమతులను సర్పంచు లకు, గ్రామ అధికారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అహర్నిశలు గ్రామ పంచాయతీల అభివద్ధి కోసం కషి చేస్తున్న ప్రజాప్రతినిధులు ,అధికారులను అభినందించారు. గ్రామాల్లో పేదరిక నిర్మూలన, జీవన ప్రమాణాల పెంపు పల్లె ప్రజల ఆరోగ్యం పిల్లలు, మహిళలకు స్వేచ్ఛ పూర్వక వాతావరణం, సమద్ధిగా నీరు ,స్వయం సమద్ధి ,మౌలక వసతులు, సామాజిక బాధ్యత సపరిపాలన లాంటి 9 అంశాలను ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకుంటూ అభివద్ధి పనులను చేస్తుందన్నారు.

ఈరోజు దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. దళిత బంధు ,ట్రై కార్ ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, పల్లె ప్రజల ఆరోగ్యం కోసం కేసీఆర్ కిట్లు, 108 అంబులెన్స్, 104 అంబులెన్స్ సైతం అందిస్తుందన్నారు .పంచాయతీరాజ్ చట్ట ం 2018 తీసుకురావడంతో కఠినమైన నిబంధనలను చట్టంలో పొందుపరుస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని అన్నారు. 2014 ముందు రాష్ట్ర పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో అధికారులు ఓడిపి ,ఓడి, ఎల్ెసిఓఓ పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాలు సంఘం , గీసుకొండ, ఆత్మకూర్, దామెర ,నడి కూడా మండలాల గ్రామ పంచాయతీల సర్పంచులు ,ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామ పంచాయతీలు అన్ని రంగాల్లో అభివద్ధి చెందాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జాతీయస్థాయి పంచాయతీ పురస్కారాలు -2023 కార్యక్రమంలో భాగంగా నడికూడ మండలంలోని 14 గ్రామపంచాయతీలకు వివిధ థీమ్స్‌లో వచ్చిన 27 బహుమతులను ఎమ్మెల్యే ప్రధానం చేసి ఎమ్మెల్యే నడికూడ మండలంలోని సర్పంచులు, కార్యదర్శులకు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివద్ధికి అహర్నిశలో కృషిచేస్తున్న ప్రజాప్రతినిధులను, అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. ఇదే స్ఫూర్తితో గ్రామాల అభివద్ధికి మరింత కషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ , డి.పి.ఓ జగదీశ్వర్, నడికుడ మండల ఎంపిపి మచ్చ అనసూర్య రవీందర్, జడ్పీటిసి సుమలత కరుణాకర్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, ఎంపీఓ అఫ్జల్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలోని గ్రామాలు అన్నింటిని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికైన గ్రామ సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు ఆపరేటర్లకు ఏఎన్ఎం అంగన్వాడి కార్యకర్తలకు ఆశా వర్కర్లకు మల్టీపర్పస్ సిబ్బందికి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కషి చేసిన అందుకు గాను బహుమతిని ప్రధానం చేసి, ప్రశంస పత్రాన్ని అందించి, శాలువా కప్పి సన్మానించారు.

అనంతరం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో పల్లెలన్నీ పట్టణాలతో పోటీ పడుతున్నాయని పల్లెలకోసం పల్లెల అభివద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నివేళలా నిధులను మంజూరు చేస్తున్నారని ప్రతిగ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీలత శ్రీనివాస్ గుప్తా, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ సూచన ప్రకాష్, స్థానిక సర్పంచ్ చింతపట్ల సురేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నాన్నబోయిన రాజారాం, కార్యదర్శి శ్రీ దేవక్క ఇతర గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామ పంచాయతీల భాగస్వామ్యంతో అభివద్ధి పథంలో నడుస్తున్నందున, ఉత్తమ గ్రామపంచాయతీలు ఎంపిక చేసి వారికి హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ జాతీయఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులను అందజేశారు. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు, ఎంపీపీ మేకల స్వప్నా ఆధ్వర్యంలో, మండలంలోని సర్పంచ్ లందరికీ ఉత్తమ గ్రామపంచాయతీ జాతీయ అవార్డులను అందజేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామపంచాయతీల భాగస్వామ్యంతో, హరితహారం, పల్లె పకతి వనం, క్రీడా ప్రాంగణం, వైకుంఠధామంలతోపాటు వారానికి రెండుసార్లు గ్రామాలను పరిశుభ్రం చేయడం, తదితర అంశాలతో కూడిన పనులని శ్రద్ధగా నిర్వహించినసర్పంచులకు, అవార్డులను అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగడ నాగేష్ ,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, మండలంలోని సర్పంచులు, కోమ్మిడి నిరంజన్ రెడ్డి, కుడితాడి అనిత రాజు, కడారి రమా ప్రసాద్, మాసిపెద్ది భాస్కరరావు, సామల జమున సురేష్ రెడ్డి, కుర్ర సాంబమూర్తి, ఎంపీటీసీలు, బొంకూరి రజిత రవీందర్, పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కుల మతాల పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ

కాజీపేట చౌరస్తాలో కాంగ్రెస్ నిరసన



నవతెలంగాణ-కాజీపేట

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంటు సభ్యులు రాహు ల్ గాంధీ పై కేంద్రంలో అధికా రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టడం సరికాదని కుల మతాల పేరు తో కేంద్ర ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చులు పెడుతుందని మాజీ డిసిసిబి చైర్మన్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ పై అక్రమంగా కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ కాజీపేట చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించగా జంగా రాఘవరెడ్డి నిరసనలో పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో గొప్ప ప్రజాస్వా మిక దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో బీజేపీ ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో చిచ్చు పెడుతోందని, మైనార్టీ వర్గాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ఇష్టారాజ్యంగా పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెంచిందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తోతు ,రైతు సమస్యలను పట్టించుకోవడం లేదని, బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎం డగడుతున్న కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్య క్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీపై అనేక తప్పుడు కేసులతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఎలాంటి కేసులకైనా కాంగ్రెస్ పార్టీ బెదరదని, రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో మళ్లీ ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగల్‌జిల్లా మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్‌విజయశ్రీ రజాలి, నాయకులు చంద్రయ్య, గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, రేపల్లె రంగనాథ్, గణేష్, సందెల విజయ్, మండల సమ్మయ్య, వస్కుల శంకర్, బైరి వరలక్ష్మి లింగమూర్తి,ఎండి మహమూద్, మహేందర్‌రెడ్డి, ఆకారపు శివాజీ, బస్కే రవి, ప్రదీప్, బస్కే ప్రణయ్, అనిత రెడ్డి, మధ్యల శోభ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సారయ్యకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కాటారం

రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ కాటారం మనం రిపోర్టర్ నారుమళ్ళ సారయ్యను ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలనిడాక్టర్లను కోరారు. సారయ్య త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

అంధత్వము నివారణయేలక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రజలు స ద్వినియోగం చేసుకోవాలని ఇప్పులపల్లి గ్రామ సర్పంచ్ అక్కల రాజేశ్వరి కోరారు.గురువారం పంచాయతీ కార్యదర్శి వేల్పుల సరితతో కలిసి జీపీలో కంటివెలుగు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రావణ్, వార్డు సభ్యులు, ఐకెపి, ఐసిడీఎస్, రేషన్ డీలర్లు, కంటి వైద్య నిపుణులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గణపురం : కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం బుర్రకాయలగూడెం సర్పంచ్ కాలియా రజిత బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరంలో ఉచితంగా కంటి అద్దాలు ఇస్తారని అవసరమైతే ఆపరేషన్లు కూడా చేపిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాలియా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : పలమల మండల కేంద్రంలోశుక్రవారం ఎంపీపీ కురుసం బుచ్చక్క పలిమెల గ్రామపంచాయతీ కార్యాలయంలోకంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జవాజి పుష్ప తిరుపతి, ఎంపీటీసీ కళ్యాణి ఇన్చార్జి ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

జామ మజీద్ కమిటీ అధ్యక్షునిగా రజాక్ పాషా

గణపురం : మండల కేంద్రంలోని జమా మజీద్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మజీద్ కమిటీ అధ్యక్షులుగా-మహమ్మద్ రజాక్ పాషా. ఉపాధ్యక్షులుగా హఫీజ్. కార్యదర్శిగా మహమ్మద్ దస్తగీర్ పాషా. సహాయ కార్యదర్శిగా మహమ్మద్ గౌస్ పాషా, కోశాధికారిగా మహమ్మద్ బియాబాని. లను ఎన్నుకోన్నారు.

ఏప్రిల్ 4న హైదరాబాద్ ముట్టడి

నవతెలంగాణ-చిట్యాల

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టాలి లేదంటే బీజేపీ తో యుద్ధమేనని ఎస్సీ వర్గీకరణ వై బిజెపి మోసాన్ని నిరసిస్తూ ఈ నెల 4న హైదరాబాదు ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ బట్టు విజయ్ కుమార్‌మాదిగ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంఎస్‌పీ మండల కన్వీనర్ నేరళ్ల ఓదలు మాదిగ ఆధ్వర్యంలో కరపత్రంఆవిష్కరణ చేశారు .ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జీ బట్టువిజయ్‌కుమార్ మాదిగ హాజరై మాట్లాడారు.

మహాధర్నాకు తరలిన ఉద్యోగులు

నవతెలంగాణ-గణపురం

విద్యుత్తు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం చలో హైదరాబాద్ మహా ధర్నాకు శుక్రవారం కే టి పి పి ఉ ద్యోగులు తరలి వెళ్లారు. కేటీపీపీ జాక్ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగుల పిఆర్‌సి, ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ ఇతర సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ తరలి వెళ్లారు

ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కొండాపూర్ గ్రామ సీనియర్ నాయకులు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చాడ కిష్టస్వామి తల్లి చాడ లక్ష్మీ గురువారం మతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీ నరసింగరావు,మోతె కరుణాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ లు మామిడి రవి, భద్రయ్య. ఉపేందర్ రావు, ఎంపీటీసీ అశోక్ రెడ్డి, గుర్రం తిరుపతి, గంధం ఓదాకర్,బోయిని సాంబయ్య, రమణాకార్, సారయ్య పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీని విజయవంతం చేయాలి

రేగొండ : ఈనెల 31 న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాని విజయవంతం చే యాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బోడ రాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సంఘం జిల్లా అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు.

పౌష్టికాహారాన్ని అందించాలి

నవతెలంగాణ-చిట్యాల

బాలింతలకు పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని మండల్ స్పెషల్ ఆఫీసర్ జిల్లా సంక్షేమ అధికారి శైలజ అన్నారు. శుక్రవారం మండలంలోని చల్లగరిగే గ్రామంలోని ఐదవ అంగన్వాడి కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించారు.

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో అంగన్ వాడి టీచర్లు జయప్రద, అరుణ, విజయ, వెంకటమ్మా, వెంకట నర్సమ్మ,వెంకట నారమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా పోషన్ వారోత్సవాలు నిర్వహించారు.

చైర్‌పర్సన్‌కు సన్మానం

మాహదేపూర్ : మండలం అన్నారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లారెడ్డి గారి ఆధ్వర్యంలోశుక్రవారం ఇటీవల నూతనంగా కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించి మొదటి సారిగా అన్నారం గ్రామానికి వచ్చిన సందర్భంగా పెండ్యాల మమత మనోహర్‌ను బిఆర్ఎస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు మంచినీళ్ల శ్రీనివాస్ నాయకులు పర్ష చిన్నన్న రత్న మొండయ్య వెన్నపురెడ్డి తిరుపతి పర్స సమ్మయ్య పాలిక గణపతి అరిగెల శ్రీనివాస్ బండం రాజిరెడ్డి తదితరులు ఉన్నారు .

రుద్ర చండీయాగంలో పిఎసిఎస్ చైర్మన్

మహాదేవపూర్ : మండలం అన్నారం లో ధనలక్ష్మి నందీశ్వర గోశాల చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రుద్ర చండీయాగంలి కార్యక్రమంలో మహాదేవ పూర్ పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి పాల్గొని గోమాతల రక్షణార్థం వేదమూర్తులైన బ్రాహ్మణోత్వంలో చేత రుద్ర చండీయాగం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి నిర్వాహకులకు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాదరి శేఖర్, ప్రశాంత రావు భక్తులు పాల్గొన్నారు